సంపుటము–XVI
సమావేశము–IX
నంబరు. 2

వెల : రూ. 13-00
22 మార్చి, 2017
బుధవారము
(శక సంవత్సరము, 1938
ఫాల్గుణ- 25)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | పేజీ సం. |
|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00లకు) | 01-01 |
| 2. | సభా కార్యక్రమం | 01-07 |
| 3. | వాగ్రూప ప్రశ్నలు–సమాధానాలు | 08-45 |
| 4. | ఆర్థిక పద్దుల ప్రతిపాదనలు (Demands for Grants)<br>a) TRANSPORT ROADS AND BUILDINGS DEPARTMENT<br>b) LABOUR & EMPLOYMENT DEPARTMENT<br>c) AGRICULTURE DEPARTMENT<br>d) CONSUMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLIES DEPARTMENT | 45-46 |
| 5. | ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గౌ. ముఖ్యమంత్రి గారిచే ప్రకటన మరియు సభా కార్యక్రమం | 47-92 |
| 6. | సభ వాయిదా (మధ్యాహ్నం గం. 1.21 ని.లకు) | 92-92 |

**<u>అనుబంధం</u>**

| | |
|---|---|
| కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ (1 to 31) | 93-98 |


J. No. 15/17

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## అమరావతి

## బుధవారం, మార్చి 22, 2017.

(సభ ఉ. 9.00 గం.లకు సమావేశం అయినది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

**మిస్టర్ స్పీకర్ :** క్వశ్చన్ అవర్..

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు లేచి సార్ అగ్రిగోల్డ్ మీద Adjournment Motion ఇచ్చాము సార్, 105 మంది suicide చేసుకున్నారు సార్, allow చేయండి సార్ అంటూ పోడియం ముందుకు వచ్చారు. )

**మిస్టర్ స్పీకర్ :** క్వశ్చన్ అవర్ తరువాత

(పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు అగ్రిగోల్డ్ బాధితులపై చర్చించాలి సార్.. పోయిన సంవత్సరం నెల రోజుల్లో చేస్తామన్నారు సార్, సంవత్సరం అవుతుంది సార్. చాలామంది రోడ్డు కెక్కారు సార్, వేలాది కుటుంబాల అగ్రిగోల్డ్ బాధితులు అల్లాడిపోతున్నారు సార్. చాలామంది మధ్యతరగతి కుటుంబాల వారు ఉన్నారు సార్. పేదవాళ్లు కూడా ఉన్నారు సార్. అగ్రిగోల్డ్ బాధితుల మరణాలకు ప్రభుత్వమే కారణం అధ్యక్షా అన్నారు)

**మిస్టర్ స్పీకర్ :** క్వశ్చన్ అవర్ కానివ్వండి.. దయచేసి కూర్చోండి. Let question hour be completed .... please, not now. బీ.ఏ.సీలో మీరు ఒప్పుకున్న దానికే కట్టుబడకపోతే ఎట్లా..

("చర్చించాలి, చర్చించాలి" "అగ్రిగోల్డ్ సమస్యలపై చర్చించాలి" అంటూ ప్రతిపక్షపార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి.

("చర్చించాలి, చర్చించాలి" "అగ్రిగోల్డ్ సమస్యలపై చర్చించాలి" అంటూ ప్రతిపక్షపార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

**మిస్టర్ స్పీకర్ :** మీరు ప్రాపర్ ఫాంలో రండి చర్చిద్దాం.. ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్ బి సీటెడ్... దయచేసి కూర్చోండి.. ప్రాపర్ ఫాంలో రండి చర్చించుదురు కాని... ప్లీజ్....

(నినాదాలు కొనసాగింపు)

**శ్రీ కాలువ శ్రీనివాసులు (రాయదుర్గం) :** సార్.. రోజా ఇది బాగా లేదు. శాసనసభా వ్యవహారాలకమిటి సమావేశంలో ఏదైతే నిర్ణయం తీసుకున్నామో దానికి కట్టుబడి ఉండండి. ఉదయాన్నే రావడం, రచ్చ చేయడం సమంజసం కాదు. ప్రశ్నోత్తరాల సమయం చాలా విలువైనది. ఎక్కువమంది సభ్యులకు అవకాశం వచ్చే ఈ ఒక్క గంట సమయాన్ని వాళ్లను సహకరించమని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ప్రతిరోజు ఇది భావ్యం కాదు. ఒక నిర్ణయం తీసుకున్నాక, బిఏసీ అనేది సభా వ్యవహారాల కమిటి. ఆ కమిటీలో ఒక నిర్ణయం తీసుకున్నాక ఆ నిర్ణయానికే మీరు కట్టుబడి ఉండకపోతే ఎట్లా? దయచేసి మీరు ఈ అంశాన్ని ఏదో ఒక రూపంలో ఉమ్మడి జాబితాలో ఉంది...

(పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మేము ఈ సభలో ఈ అంశాన్ని చర్చించాలని టీడీఎల్పి తరపున ఇచ్చాం. మీరు ఇచ్చారు, తప్పకుండా చర్చిద్దాం ఏదో ఒక రూపంలో.. అసలు సభలో మీరు నోటీసే ఇవ్వకుండా వాయిదా తీర్మానాలు చర్చకువచ్చిన సందర్భాలు ఎప్పుడైనా ఉన్నాయా? రూల్ 344 కింద రండి షార్ట్ డిస్కషన్ పెడుదాం, ఇంకా మీకు వేరే రూపంలో చర్చ కావాలంటే చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అలా కాకుండా విలువైన ప్రశ్నోత్తరాల సమయాన్ని ఇలా వృథా చేయడం అనేది మీకు సమంజసం కాదు. చాలా మంది మీ సభ్యులకు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులకు అవకాశం వచ్చే విలువైన సమయాన్ని దుర్వినియోగం చేయవద్దని తమరి ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు తెలియజేస్తున్నాను.

(పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

**మిస్టర్ స్పీకర్ :** కూన రవికుమార్..

**శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస) :** అధ్యక్షా ఈరోజు శాసనసభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రకంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. ఎందుకంటే ఈరోజు చాలా స్పష్టంగా వాళ్లపై వాళ్లకే నమ్మకం లేనట్లు అనిపిస్తుంది. ఈరోజు కరవుపై చర్చించేందుకు ప్రశ్న రూపంలో ఇచ్చారు. అలాగే ఇన్‌పుట్ సబ్సిడీపై చర్చించేందుకు ప్రశ్నలు ఉన్నాయి. అలాగే ఈరోజు అతి ముఖ్యమైనటువంటివి అని చెప్పి నిన్న సభలో బడ్జెట్‌పై మాట్లాడేటప్పుడు కరవు నివారణ చర్యలు మీరేమి తీసుకోలేదు అని మాట్లాడినటువంటి వ్యక్తులు ఈరోజు వాళ్లే కరవుమీద ప్రశ్న వేసి కూడా చర్చకు వస్తే ఈ ప్రభుత్వం సమర్థవంతంగా చేసేటువంటివి ఈసభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి చెబుతారేమోననే భయంతోనే వీళ్లకు కనీసం అటువంటి రాష్ట్ర ప్రజానీకానికి పనికి వచ్చే సమస్యలను సభలో చర్చకు రాకుండా చేయడం కోసమే ఈ రకమైన గలాటా గొడవ సృష్టించటం అధ్యక్షా ఇది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు మీరు అర్థం చేసుకోవాలి. ప్రతిరోజు ఈరకంగా సభలోకి రావడం ఏదోఒక రకంగా లేని అంశాన్ని తీసుకురావడం, సభా నియమనిబంధనలను, సంప్రదాయాలను పాటించకపోవడం, ఇది చాలా బాధాకరం అధ్యక్షా.. వాళ్ల తీరు మారాలి. మీరు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కరవుపై చర్చించేందుకు సభకు ఈరోజు మీరు ప్రశ్న ఇచ్చారు. కరవుపై చర్చ మీకు ఇష్టం లేదా?

(పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

రాష్ట్రంలోని కరవు సమస్యపై మాట్లాడటానికి మీ దగ్గర సమాచారం లేక మీదగ్గర కరవుపై ప్రశ్నించేఇటువంటి ఆలోచన లేకపోవడం వలనే ఈనాటి ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసే విధంగా మీరు ప్రవర్తిస్తున్నారు. వైఎస్ఆర్ పార్టీ సభ్యులను వేడుకుంటున్నాను. రిక్వస్ట్ చేస్తున్నాను ఇన్‌పుట్ సబ్సిడీపై మీరు ప్రశ్న ఇచ్చారు, ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంది, మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుందో ప్రజలకు నేరుగా చెప్పడానికి ప్రభుత్వం ఈరోజు సిద్ధంగా ఉంది. మీకు దమ్ముంటే చర్చకు సిద్ధంగా రండి. అగ్రిగోల్డ్‌పై చర్చిద్దాం. 344వ నిబంధన కింద షార్ట్ నోటీసు ఇవ్వండి మేము కూడా ఇచ్చాం తప్పనిసరిగా అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు ఈ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది. ఈ సభలో చర్చించేందుకు సిద్ధంగా ఉంది. మీకు దమ్ముంటే ఆ రకమైన విధానంలో రండి అంతేకాని ప్రశ్నోత్తరాల సమయంలో సభలో అరచి సభా సంప్రదాయాన్ని నిర్వీర్యం చేయవద్దని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులను తమరి ద్వారా వేడుకుంటున్నాను.

(పోడియం ముందున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

**9.10AM.**

(అప్పటికే పోడియాన్ని చుట్టిముట్టిన ప్రతిపక్ష సభ్యులు నినాదాలను కొనసాగించారు.)

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ బోండా ఉమా మహేశ్వరరావుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

**మిస్టర్ స్పీకర్‌:** బోండా ఉమా మహేశ్వరరావుగారు.

**శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్) :** అధ్యక్షా, ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ "అగ్రి గోల్డ్" అనే అంశం మీద ఈ విధంగా గొడవ చేయటం గాని, ఈవిధంగా మాట్లాడటం గాని, ప్రజలు దొంగే దొంగా దొంగా అని అరిచేట్లు ఉంది. ఎందుకంటే అధ్యక్షా, గత 10 సంవత్సరాలుగా ఈ పాపానికి వీళ్లు కాదా కారణం అధ్యక్షా? ఆరోజున రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి స్థాయిలో 10 సంవత్సరాలపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వీళ్లు వెళ్లి వారికి అండగా నిలబడ్డారు. వాళ్ల ఓపెనింగ్‌లకు, వాళ్ల ఆఫీసులకు, వాళ్ల ఇంట్లో శుభకార్యాలకు వీళ్లు అండగా ఉండబట్టి, ప్రజలందరూ కూడా అగ్రిగోల్డ్‌ను నమ్మి ఇవాళ వేల కోట్లు డిపాజిట్లు చేశారు. ఇవాళ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత...

**మిస్టర్ స్పీకర్:** సబ్జెక్టులోకి పోవద్దండి. సబ్జెక్టులోకి పోవద్దు. No subject please.

(నినాదాలు కొనసాగింపు)

**శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు:** అధ్యక్షా, మేము ఏమంటున్నామంటే, అగ్రిగోల్డ్ బాధితుల పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, సరైన ఫార్మేట్‌లో రండి. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఎన్ని విషయాలు, ఎంతసేపైనా సరే చర్చించండి, కానీ రాజకీయంగా మాత్రం ఈవిధంగా వాడుకోవడం తప్పు. ఇప్పటికే చాలామంది బాధితులు ఇబ్బందిపడుతున్నారు. (మైకు కట్ చేయబడింది).

(అప్పటికే పోడియాన్ని చుట్టిముట్టిన ప్రతిపక్ష సభ్యులు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్‌రెడ్డిగారూ., మీరు మీ సభ్యులను వెనక్కి పిలవండి. సబ్జెక్టులో మాట్లాడటానికి లేదండి. The agenda is very clear, first hour is Question Hour. తర్వాతే మిగతా అంశాలు, దయచేసి సబ్జెక్టులోకి పోవద్దండి. Call back your Members and cooperate to continue with the Question Hour, please. No subject.

(ఈ సందర్భంలో పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లో కూర్చున్నారు.)

ఏంటి చెప్పండి జగన్మోహన్‌రెడ్డిగారూ.

**శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి:** అధ్యక్షా, దాదాపుగా 105మంది అగ్రిగోల్డ్ బాధితులు చనిపోయారు.

**MR SPEAKER:** No, please.

The House is adjourned for 10 Minutes..

(The House then adjourned at 9.12 a.m.)

**09.30 am**

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి 9.30 ని.లకు సమావేశమైనది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(సభ ప్రారంభం కాగానే, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు వెల్ మరియు పోడియంలోకి వస్తూ, అగ్రిగోల్డ్ అంశంపై చర్చకు అనుమతించాలని గౌరవ సభాపతిని కోరసాగారు.)

**MR.SPEAKER :** Q.No.2921, Minister for Agriculture.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రతిపక్ష సభ్యులు, 'రాష్ట్రవ్యాప్తంగా 105 మంది చనిపోయారు సార్', 'పేద, మధ్యతరగతి వాళ్ళు చనిపోతున్నారు సార్', 'చర్చకు అనుమతించండి సార్' అంటూ గౌరవ సభాపతిని అందరూ కలిసి కోరసాగారు.)

మీరు ఇక్కడికి రావడం కరెక్టుకాదు. దయచేసి అక్కడికి వెళ్ళండి.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రతిపక్ష సభ్యులు, 'రాష్ట్రవ్యాప్తంగా 105 మంది చనిపోయారు సార్', "ఇంకా ఎంతమంది చనిపోతే చర్చకు అనుమతిస్తారు సర్', 'అగ్రిగోల్డ్‌పై చర్చంటే ప్రభుత్వానికి భయమెందుకు', 'దోచుకుంటున్నారు సార్' "చర్చకు అనుమతించండి సార్' అంటూ గౌరవ సభాపతిని అందరూ కలిసి కోరసాగారు.)

ఎప్పుడు question hour, ఎప్పుడు Adjournment Motion అనేదానిమీద మీరు ఒప్పుకున్న దానికి కూడా మీరు కట్టుబడి ఉండకపోతే ఎలాగండీ.

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః** అధ్యక్షా, బిఏసి సమావేశంలో question hour disturb చేయకుండా, every day question hour జరుపుకుందామని ఒక నిర్ణయం తీసుకున్నాం. దయఉంచి సభ్యులందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను, చాలా ముఖ్యమైన questions ఉన్నాయి. దయఉంచి question hour కి సహకరించమని అడుగుతున్నాను. అగ్రిగోల్డ్ విషయమై... ఇది కోర్టులో ఉంది. ఇది మనం చర్చించడానికి అవకాశం లేదు. అయినా సరే, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు అగ్రీ గోల్డ్ విషయం ప్రతీ కేబినెట్‌లో కూడా ఒక గంట సేపు చర్చించి, ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని చాలా interest గా ఉన్నారు.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రతిపక్ష సభ్యులు, 'రాష్ట్రవ్యాప్తంగా 105 మంది చనిపోయారు సార్', 'ఇంకా ఎంతమంది చనిపోవాలి సార్', 'ఇంకా ఎంతమంది చనిపోతే చర్చకు అనుమతిస్తారు సర్', అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు.)

**MR.SPEAKER :** Please listen, I am talking about the agenda items. దీంట్లో adjournment motion గురించి discussion లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు:** అధ్యక్షా, question hour జరుపుదామని మనం ఒక డెసిషన్ తీసుకున్నాం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ :** ఓ.కె. అగ్రిగోల్డ్ పైన మీరు 344 ఇచ్చారు. 344 కింద తీసుకుందాం. దయచేసి కూర్చోండి.

(తమస్థానంలోనుండి గౌరవ సభాపతితో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ, 344 కింద అనుమతించమని కోరారు)

Yes. We will permit in 344. Now Question No 2921, Minister for Agriculture.

**[ప్రశ్న నెం.2921** (71)

సర్వశ్రీ ... జి.శ్రీకాంత్ రెడ్డి, కె. శ్రీనివాసులు,వై.విశ్వేశ్వర రెడ్డి,పి. రవీంద్రనాథ్ రెడ్డి, కె. నారాయణ స్వామి –ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో 2016, నవంబరు వరకు రైతులకు ఏదేని ఉత్పాదక సబ్సిడీని చెల్లించడమయిందా,

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి

ఇ) 2014, మార్చి నుండి ఇప్పటి వరకు రైతులకు చెల్లించాల్సి ఉన్న ఉత్పాదక సబ్సిడీ మొత్తం ఎంత, ఇప్పటి వరకు ఎంత మొత్తాన్ని చెల్లించడమయింది, అందుకు సంబంధించిన వివరాలేమిటి,

ఈ) రైతులకు ఎప్పటిలోగా ఉత్పాదక సబ్సిడీ చెల్లించడమవుతుంది ?

**<u>గౌరవ వ్యవసాయ, అగ్రి ప్రాసెసింగ్, మార్కెటింగ్ - గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి - మత్స్య పరిశ్రమలు శాఖామాత్యులు (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) గారి సమాధానం</u>**

అ) అవునండీ.

ఆ) 2014–15 నుండి 2016–17లో ఇప్పటి వరకు మొత్తం రూ.1546.62 కోట్ల ఉత్పాదక సబ్సిడీని చెల్లించడమయింది.

ఇ) హుద్ హుద్ తుఫాను, 2014 లో కరవు ఖరీఫ్, 2014 డిసెంబరులో కర్నూలులో భారీ వర్షాలు, 2015 ఏప్రిల్‌లో అకాల వర్షాలు, 2015లో కరవు, 2016 మేలో అకాల వర్షాలు మరియు 2014 కర్నూలులో కరవు ఖరీఫ్ మొదలైనవాటితో కలుపుకొని రూ.3635.49కోట్లకు గాను రూ.1546.62కోట్ల ఉత్పాదక సబ్సిడీ మొత్తాన్ని చెల్లించడమయింది.

ఈ) పెండింగులో ఉన్న రూ.2088.87కోట్ల ఉత్పాదక సబ్సిడీకి సంబంధించి, రూ.1762.72కోట్లకు 2016 కరవుకు సంబంధించిన వివరణ, రూ.51.99కోట్ల కోసం 2016లో కురిసిన భారీ వర్షాలకు సంబంధించిన వివరణలను నిధుల విడుదల కోసం భారత ప్రభుత్వానికి సమర్పించడమైనది. భారత ప్రభుత్వం నుండి నిధులు అందిన వెంటనే చెల్లించడమవుతుంది. మిగిలిన రూ.274.18కోట్ల ఉత్పాదక సబ్సిడీని త్వరలో చెల్లించడమవుతుంది.

**మిస్టర్ స్పీకర్ :** శ్రీకాంత్ రెడ్డి గారు..,

(సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు అందుబాటులో లేరు)

విశ్వేశ్వర రెడ్డి గారూ...

**శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి (ఉరవకొండ) :** అధ్యక్షా, మినిస్టర్ గారు input subsidy బకాయిలు దాదాపు 2014 నుంచి 2016 వరకు ఉన్నాయని, అంతేకాకుండా 2013కు సంబంధించి కూడా దాదాపు 1251 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం input subsidy కింద బకాయి పడింది. ఇవన్నీ కలుపుకుంటే, దాదాపు 3340 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం బకాయి పడింది. ప్రభుత్వానికి ఈ సంవత్సరానిది ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉంది. కొన్ని జిల్లాల్లో మూడు సంవత్సరాలు వరుసగా కరవులున్నాయి. రాష్ట్రమంతా కూడా, రాయలసీమ జిల్లాల్లో దాదాపు 99 శాతం, 97 శాతం ఒక్కొక్క సారి కరవు మండలాలుగా ప్రకటిస్తున్నారు. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. కాబట్టి, input subsidy అంటేనే, వెంటనే ఇవ్వాలి సర్. కనీసం రబీకి అయినా తోడ్పడేటట్లుగా ఇవ్వాల్సిన అవసరముంది. ఈరోజుకి కూడా మినిస్టర్‌గారి రిప్లైలో ఎప్పటికి వస్తుందో, కేంద్రం ఎప్పుడు ఇస్తుందో, ఇప్పటివరకు హోం మినిస్టర్ గారి ఆధ్వర్యంలో సమావేశం కూడా జరగలేదని చెప్తున్నారు. ఈ ప్రభుత్వం కరవు మండలాలను ప్రకటన చేయడంలో, enumeration చేయడంలో తీవ్రమైన జాప్యం చేస్తోంది. జూలైలోనే తీవ్ర వర్షాభావం (–)54% ఉన్నప్పటికీ కూడా, మధ్యంతర నివేదిక పంపడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీనికి సంబంధించి, సకాలంలో Input subsidy ఇవ్వాలనేది ప్రభుత్వం గుర్తించాలి. దీంతోబాటు Scale of relief, ఒకరోజు చంద్రబాబునాయుడుగారు ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు, భూపేంద్రసింగ్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి, హెక్టారుకు 25 వేల రూపాయలు, ఎకరాకు 10 వేల రూపాయలు కనీసం రిలీఫ్ ఇవ్వాలనే దానిపైన నిరాహార దీక్ష కూడా చేశారు. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత కూడా, మేము పెంచబోతున్నామని మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రకటించడం జరిగింది. మళ్ళీ దాన్ని సవరించి పాతరేట్లే ఇవ్వడం జరిగింది.

దాంతోపాటు, ఈరోజు Scale of Finance 18,000 రూపాయల పైన ఇస్తున్నాం. కనీసం, Scale of Financని అన్నింటికీ ఆధారంగా తీసుకుంటోంది. అప్పుల రద్దుకు గానీ, ప్రతీ దానికీ కూడా Scale of Finance సమానంగా Scale of relief అనేది ఏర్పాటు చేయాలనేది చెప్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని మేమడిగేదేమంటే, 2013 సంవత్సరానికి సంబంధించి.. పార్టీ మారుండొచ్చు సర్, కానీ, ప్రభుత్వం అనేది శాశ్వతమైనది కదా. అధికారంలోకి ఎవరైనా రావచ్చు, కానీ, ప్రభుత్వం అదే ఉంటుంది. పాత బకాయిలు ఇవ్వము అంటే ఎలా సర్. ఈరోజు అన్నింటిలో పాత బకాయిలు ఇస్తున్నారు. ప్రాజెక్టులు కట్టిన వాళ్ళకి ఇస్తున్నారు, రేట్లు సవరించి ఇస్తున్నారు, అన్నీ ఇస్తున్నారు. కానీ, ఎందుకో రైతుల దగ్గరికి వచ్చేసరికి మాత్రం ఈ ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తోంది.

Sir, Scale of Relief పెంచడానికి మూడేళ్ళ సమయం ఎందుకు పడుతోంది? మూడేళ్ళ నుంచి బకాయిలు ఉండాల్సిన అవసరమేముంది? Input subsidy ని immediate గా ఇస్తే, రైతుకి relief వస్తుంది. 2013కి సంబంధించి కేంద్రం ఇచ్చిన వాటాను కూడా జమ చేసుకున్నారు. కానీ, రైతులకి ఇవ్వలేదు. రైతుల దగ్గర ఎందుకు ఈ పిసినారితనం చేస్తున్నారు. Square Feet rates పెంచమంటే ఎంతైనా పెంచుతారు. ప్రాజెక్టుల రేట్లు పెంచమంటే ఎంతైనా పెంచుతారు. వంద శాతం, రెండు వందల శాతం పెంచేటప్పుడు, ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పుడు Scale of Relief పెంచాలని అగ్రికల్చర్ మినిస్టరు గారిని మీద్వారా కోరుతున్నాను. ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి.

ముఖ్యమంత్రిగారు అనంతపూరంకి వచ్చినప్పుడు Insurance, Input subsidy లలో ఏదో ఒకటి మాత్రమే ఇస్తామని చెప్పారు. ఇది చరిత్రలోనే లేదు సార్. Insurance వేరే, Input subsidy వేరే. Insurance అనేది మేము ప్రీమియం కట్టినందుకు వస్తుంది సర్. Insurance ని, Input subsidy ని కలగాపులగం చేసి, ఏదో ఒక్కటే ఇస్తామని చెప్పారు. ఎందుకు సర్, ఇంత సంక్షోభంలో రైతాంగం పట్ల ఇలాంటి వైఖరి ఎందుకని నేను మిమ్మల్ని అడుగుతూ, ప్రభుత్వం ఉదారంగా ఉండాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

**9.40 am**

**MR.SPEAKER:** Sri Koramutla Sreenivasulu garu.

(ఈ సందర్భంలో గౌరవసభ్యులు శ్రీ కొరముట్ల శ్రీనివాసులు గారు అందుబాటులో లేనందున తదుపరి సభ్యులను పిలిచారు)

Ravindranath Reddy garu.

**శ్రీ పోచింరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (కమలాపురం):** ఈ ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి సార్, ఇది వెంటనే ఇవ్వాల్సిన రిలీఫ్ సార్. అదేకాకుండా పంటలకు సంబంధించి నష్టపోయిన రైతులకు వెంటనే ఇవ్వాల్సిన అవసరం ఉంది. దానికంటే ముందు ఎందుకు ఈ పంటలను నష్టపోతున్నారో గమనించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. దానికి సంబంధించి ధరల స్థిరీకరణ అయితేనేమి.. ఉదాహరణకు మా జిల్లాలో తీసుకుంటే హార్టీకల్చర్‌కు సంబంధించి, పూలకు సంబంధించి మొన్న నవంబర్, డిసెంబర్ నెలల్లో పంట బాగానే వచ్చింది వర్షాలు అకాలంగా పడినా కూడా, వాటికి ధరలు లేక చాలా ఇబ్బంది పడి ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితులున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ధరల స్థిరీకరణను మేనిఫేస్టోలో పెట్టడం జరిగింది. దానిని అమలుచేయలేనందువల్ల ఈరోజు ఇటువంటి పరిస్థితి ఏర్పడింది.

ఇదే కాకుండా, ఇన్సూరెన్స్ కూడా దాదాపు మా జిల్లాలకు సంబంధించి బుడ్డ సెనగ 2012–13 సంవత్సరానికి సంబంధించిన ఇన్సూరెన్స్ ఇంతవరకు దాదాపు 42,000 మంది రైతులకు మాత్రమే ఇచ్చారు. ఇంకా 28,000 మంది రైతులకు దాదాపు రూ.100 కోట్లు నుంచి రూ.120 కోట్లు ఇన్సూరెన్స్ రావాలి.(బెల్) ఇవన్నీ కూడా ప్రభుత్వం పరిశీలించాలి. వీరందరికి తప్పకుండా ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేయాల్సిన అవసరం ఉంది. (మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో మైక్ కట్ చేసినా శ్రీ పోచింరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూనే ఉన్నారు)

**MR.SPEAKER :** Minister garu.

(ఈ సందర్భంలో ప్రభుత్వ ప్రధాన సచేతక్ శ్రీ కాలవ శ్రీనివాసులు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

Yes, Kalava Srinivasulu garu.

**శ్రీ కాలవ శ్రీనివాసులు :** అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీ అనేది రైతును ఆదుకుంటున్న ఒక అద్భుతమైన కార్యక్రమం. నేను అనంతపురం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. అనంతపురం జిల్లా అంటేనే కరవుకు పర్యాయరూపం. అలాంటి జిల్లాలో గడిచిన వంద సంవత్సరాల చరిత్ర తీసుకుంటే మా జిల్లాలో 67 సంవత్సరాలు కరవు వచ్చింది. రైతు తన పొలంలో పంట పెట్టుకొని, ఆ పంటకు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగితే ప్రభుత్వం డబ్బులు ఇవ్వచ్చునని మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి ఇన్‌పుట్ సబ్సిడీ అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. 1997 ఖరీఫ్‌లో అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. అప్పట్లో హెక్టారుకు రూ.1,500 మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. 2003లో కూడా అనంతపురం జిల్లాలో భయంకరమైన కరవు వచ్చింది. ఎన్నికలు వచ్చాయి, ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆరోజు అనంతపురం

జిల్లాకు కేవలం రూ.57 కోట్లు రావాలి. 2003 ఖరీఫ్‌లో పంట నష్టపోతే రూ.57 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సి ఉంటే మా జిల్లాకు సంబంధించిన ఒక నాయకుడు అప్పట్లో వ్యవసాయ శాఖా మంత్రి అయ్యారు రఘువీరా రెడ్డి గారు. రాజశేఖర్ రెడ్డి గారు, రఘువీరా రెడ్డి గారు మడకశిరలో ఒక బ్రహ్మాండమైన మీటింగ్ పెట్టి ఈ రాష్ట్రంలో మమ్ములను రైతులు గెలిపించారు. అనంతపురం జిల్లా రైతులకు ఉగాది కానుకగా మేము రూ.57 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అనౌన్స్ చేసి అధికారంలోకి వచ్చిన మొట్టమొదటిసారే అనంతపురం జిల్లాలో లక్షలాది మంది రైతులకు హక్కుగా రావల్సిన ఇన్‌పుట్ సబ్సిడీని ఎగ్గొట్టిన ప్రభుత్వం రాజశేఖర్ గారి ప్రభుత్వమని ఈ సందర్భంగా మీకందరికి మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేయడం లేదు. ఆరోజు హెక్టారుకు రూ.1,500 తో ప్రారంభమైన ఈ ఇన్‌పుట్ సబ్సిడీ ఈ సంవత్సరమే రికార్డు స్థాయిలో హెక్టారుకు రూ.15,000లకు పెంచడం జరిగింది. మొన్ననే గొల్లపల్లి రిజర్వాయర్‌కు వచ్చి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రకటించారు.

**MR.SPEAER :** Srinivasulu garu, put your question.

**శ్రీ కాలవ శ్రీనివాసులు :** ఈ సంవత్సరం రాష్ట్రంలో ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ ఎంతంటే రూ1,762 కోట్లు. దాదాపు రూ.1,100 కోట్లు ఒక్క అనంతపురం జిల్లాకే రాబోతుంది.(బెల్) దయచేసి.. (మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

**శ్రీ కాలవ శ్రీనివాసులు (మైక్ లేకుండా) :** మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరవుతో విలవిల్లాడుతున్న అనంతపురం జిల్లా రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీని అందించి ఆదుకోవాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** అధ్యక్షా, సాక్షాత్తు మంత్రి గారు ఇచ్చిన డేటాపై పోతున్నాను. మంత్రి గారు చెప్పిన ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి పరిస్థితి ఏమంటే 2013-14 సంవత్సరానికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, గతంలో లైలా తుపాన్లు వచ్చిన పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారు అక్కడికి వెళ్లి ఎన్నికల్లో ఇచ్చిన మాటను మర్చిపోయి, ఎన్నికలు అయిపోయిన తరువాత రూ.2,300 ఇన్‌పుట్ సబ్సిడీ పూర్తిగా ఎగరగొట్టేశారు. రూపాయి కూడా రాలేదు.

2014-15 సంవత్సరం నుంచి మీరు (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) ఇచ్చిన లెక్కలను ఒకసారి గమనిస్తే రూ.3,635 కోట్లకు గాను, 2014కు సంబంధించి హుద్‌హుద్ తుపాను అయితేనేమి, కరవు అయితేనేమి, 2014

డిసెంబర్‌లో కురిసిన భారీ వర్షాలైతేనేమి, 2015 ఏప్రిల్‌లో కురిసిన **unseasonal rains** అయితేనేమి, 2015 సంవత్సరానికి సంబంధించిన కరవు అయితేనేమి, మే 2016లో కురిసిన వర్షాలైతేనేమి, వీటన్నింటికి కలుపుకొని రూ.3,635 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీకి మీరిచ్చింది కేవలం రూ.1,546 కోట్లు. మీరు ఇచ్చిన డేటా ప్రకారం దాదాపు రూ.2,088 కోట్లు పెండింగ్. ఇదికాక 2016లో కరవుకు సంబంధించి మరో రూ.1,762 కోట్లు, ఇదికాక 2016 కు సంబంధించి భారీ వర్షాలు కురవడంతో మరో రూ.52 కోట్లు. ఈ రెండూ కూడా కలుపుకుంటే 2013-14కు సంబంధించి రూ.203 కోట్లు, ఇప్పుడు పెండింగ్‌లో ఉన్న రూ.288 కోట్లు, 2016-17కు సంబంధించిన కరవు నిమిత్తం రూ.1,762 కోట్లు, 2016-17లో కురిసిన భారీ వర్షాలు రూ.52 కోట్లు. ఇవన్నీ కలుపుకుంటే రూ.8,000 కోట్లకు గాను మీరు (అధికారపక్షంను ఉద్దేశించి) కేవలం రూ.1,500 కోట్లు మాత్రమే ఇచ్చారు. దాదాపు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.6,400 కోట్లు పూర్తిగా ఎగరగొట్టారు.

(ఈ సందర్భంలో 'షేం.. షేం..' అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మీరిచ్చిన డేటా ఆధారంగానే నేను చదివి చెప్పాను.

('గతంలో మీ నాయకుడు రూ.57 కోట్లు మాత్రమే ఇచ్చాడు' అని అధికారపక్ష సభ్యులు శ్రీ బొండా ఉమామహేశ్వర రావు అన్నారు)

**MR.SPEAKER :** Yes, Minister garu.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట) :** చంద్రబాబు నాయుడు గారు వచ్చిన రెండు సంవత్సరాల్లో రూ.1,546 కోట్లు రిలీజ్ చేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

చరిత్రలో ఎప్పుడు కూడా రెండు సంవత్సరాల్లో రూ.1,546 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చిన ప్రభుత్వాలు ఇంతవరకు లేవు. రాజశేఖర్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రి కాలంలో మొత్తం చూసుకుంటే రూ.563.98 కోట్లు మాత్రమే ఇచ్చారు.

(ఈ సందర్భంలో 'షేం.. షేం..' అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

('అప్పుడు కరవు లేదు, బాబు వచ్చారు కరవు వచ్చింది' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు)

గౌరవ ప్రతిపక్ష సభ్యులు.. ఐదు సంవత్సరాలలో నేను చూపిస్తున్నాను. 2004-05 లో కేవలం ఒక కోటి నలభై ఏడు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారు. 2005-06 లో కేవలం రూ.98,47,000 మాత్రమే ఇచ్చారు. 2006-07 లో రూ.158.47 కోట్లు, 2007-08 లో రూ.193.7 కోటు, 2008-09 లో రూ.112.12 కోట్లు ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గారు వచ్చిన రెండు సంవత్సర కాలంలో రూ1,546 కోట్లు ఇవ్వడంతోపాటు.. కేంద్రం వేరుశెనగ పంటకు హెక్టార్‌కు.. గౌరవ సభ్యులు విశ్వేశ్వర రెడ్డి గారు అడిగారు. కేంద్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ రూ.6,800 నిర్ణయించింది. అనంతపురంలో పాదయాత్ర చేసినపుడు రైతుల కష్టాలు చూసి హెక్టారుకు రూ.15,000 ప్రభుత్వం వచ్చిన తరువాత ఇస్తామని మాట ఇచ్చారు.

**ఉ.9.50**

మాట ప్రకారమే ఇన్‌పుట్ సబ్సిడీ రూ.15,000 ఇస్తున్నారు. ఆ విధంగా ఇన్‌పుట్ సబ్సిడీని చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం మాత్రమే హెక్టారుకి రూ.15,000లు చెయ్యడం జరిగింది. అదేవిధంగా 2013-14సంవత్సరానిది, గత సమావేశాల్లోనే 2012-13, 2013-14సంవత్సరాలకి సంబంధించి పెండింగ్ ఏదైతే ఉందో రుణమాఫీ చేస్తున్నాం కాబట్టి అది ఇక ఇచ్చేటటువంటి పరిస్థితి లేదు అని కూడా గత సమావేశాల్లో దీనిమీద డిస్కషన్ జరిగింది. దానిమీద మరలా తిరిగి ఈ యొక్క సభ దృష్టికి తీసుకువస్తున్నారు. గౌరవ సభ్యులు కాలవ శ్రీనివాసులు గారు చెప్పినట్లు అదే రాజశేఖర్‌రెడ్డిగారు 2003సంవత్సరంలో రూ.57కోట్లు ఉంటే, రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చిన తరువాత రూ.57కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని వెనుకబడ్డటువంటి అనంతపురం జిల్లాకు కూడా ఇవ్వలేమని చేతులు ఎత్తేసిన ప్రభుత్వం ఆయొక్క 5ఏళ్ల కాంగ్రెస్ రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం. అటువంటి రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం మొత్తం ఇచ్చింది రూ.563 కోట్ల 98 లక్షలు అయితే చంద్రబాబుగారి ప్రభుత్వం రూ.1546కోట్లు ఇచ్చింది. ఈ ఒక్క సంవత్సరమే రూ.1762కోట్లు కేంద్రప్రభుత్వం రిలీజ్ చెయ్యగానే వెంటనే కూడా అందించడం జరుగుతుంది. ఆ విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ పెద్దయెత్తున ఇచ్చి ఈ యొక్క రైతాంగాన్ని ఆదుకున్నటువంటి ప్రభుత్వం కూడా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం.

గౌరవసభ్యులు ఇన్స్యూరెన్స్ కూడా సభ దృష్టికి తీసుకువచ్చారు. గౌరవసభ్యులు అడిగినటువంటి దానికి ఇన్స్యూరెన్స్ రూ.434కోట్లు మాత్రమే వచ్చింది. ఇన్‌పుట్‌సబ్సిడీ కలుపుకుంటే తప్ప రైతులకు నష్టాలు భర్తీలు చేసేటటువంటి అవకాశం లేదని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇన్‌పుట్‌సబ్సిడీతోనే ఇన్స్యూరెన్స్ కలిపి ఈ హెక్టారుకి రూ.15000లు వేరుశనగకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. రెండూ కలిపే ఇవ్వడం జరుగుతుంది.

**MR.SPEAKER:** Question No.3103, Minister for Health.

(ప్రతిపక్షనాయకుడు ప్రొటెస్ట్ తెలపడానికి మైకు ఇవ్వాల్సిందిగా కోరారు)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి:** అధ్యక్షా, మీరు ఈరోజు ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత ఇవ్వాలా అన్నది క్వశ్చన్. గతంలో పదిసంవత్సరాలు కిందకి పోయి, రాజశేఖర్‌రెడ్డిగారు చనిపోయి దాదాపుగా ఎనిమిది సంవత్సరాలు అయిపోయింది. పదిసంవత్సరాల కిందట ఏమి జరిగింది అన్నది, ఈరోజు గతాన్ని అంతా గుర్తు చేసుకుంటూ, ఈరోజు ఏమి జరుగుతోంది? ఎన్నికలప్పుడు 2013-14 మీరు పోయినప్పుడు మీరు ఇస్తామన్నారా, లేదా? లైలా తుపాను, ఇంకా వరుసగా తుపాన్లు కరవు వచ్చినపుడు మీరు పోయి ఇస్తామన్నారా, లేదా? మీరు ఇస్తామని చెప్పిన తరువాత 2013-14కి సంబంధించి కేంద్రప్రభుత్వం నుంచి నిధులు వచ్చినప్పటికీ మీరు ఎగరగొట్టినారు. ఆ నిధులు మీరు వేరే దానికి డైవర్ట్ చేసుకున్నారా, లేదా? అని వెరీ క్లియర్‌గా అడుగుతున్నాను. 2013-14కి రూ.2300కోట్లకి సంబంధించి మీరంతటా మీరే చెప్పారు. 2014 సంవత్సరం నుంచి 2016 సంవత్సరం అకాల వర్షాలు వరకూ దాదాపుగా రూ.3546కోట్లకు మీరు ఇచ్చింది కేవలం రూ.1546కోట్లు మాత్రమే మీరు ఇచ్చారు. రూ.2088కోట్లు పెండింగ్‌లో ఉందని మీరే చెబుతున్నారు. ఇదికాక 2016సంవత్సరానికి సంబంధించి రూ.1762కోట్లు పెండింగ్ ఉందని మీరే చెబుతున్నారు. ఇదికాక 2016లో కురిసిన అకాల వర్షాలకు మరో రూ.52కోట్లు పెండింగ్ ఉందని మీరే చెబుతున్నారు. మరి పెండింగ్‌లో ఉన్నవన్నీ లెక్కేస్తే రూ.8000కోట్లు అవుతోంది. రూ.8000కోట్లకు గాను ఈ మూడు సంవత్సరాలల్లో మీరు ఇచ్చింది ఎంత? కేవలం రూ.1546కోట్లు మాత్రమే ఇచ్చారు. రూ.6400కోట్లు పూర్తిగా రైతులకు ఎగనామం పెట్టారు. ఇది వాస్తవం అవునా కాదా అని అడుగుతున్నాం. మీరు ఇచ్చిన డేటా ప్రకారమే వాస్తవం అయితే, ఇవి చెప్పకుండా రాజశేఖర్‌రెడ్డి గారు, పదేళ్ల కిందటి పాలన, ఆయన చనిపోయి ఎనిమిదేళ్లు అయిపోయింది సార్. రాజశేఖర్‌రెడ్డి గారి పాలన అయిపోయి పదేళ్లు అయిపోయింది. ఇంకా ఏమిటండీ మీరు? మీరు ఏమి చేస్తున్నారో చెప్పకుండా ఊరికే మాట్లాడమంటే మాట్లాడతారు.

(షేమ్, షేమ్ అని శ్రీమతి రోజా అన్నారు)

We are staging a walk-out.

**(రైతుల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అంటూ ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేస్తూ సభ వెలుపలికి వెళ్లారు)**

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు అసత్యాలతో కూడినటువంటి ఫిగర్స్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎందుకంటే మా దగ్గర స్పష్టమైనటువంటి రిపోర్టు కూడా ఉంది. టోటల్‌గా చూసుకుంటే కూడా గౌరవసభ్యులు జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పినట్టు అంతా కలిపినా కూడా రూ.3586కోట్లు లేదు. అటువంటిది రూ.8000కోట్లు అని చెప్పి అసత్యాలు, అవాస్తవాలని సభ దృష్టికి తీసుకువచ్చి రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగానికి

అసత్యమైనటువంటి సమాచారాన్ని వారు తీసుకువచ్చారు. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో కేవలం రూ.1762కోట్లు 2016సంవత్సరానిది. 2016సంవత్సరానికి సంబంధించినటువంటిదే రూ.1762కోట్లు, రూ. 274కోట్లు మాత్రం **brought over** ఉంది. అది వెంటనే పే చెయ్యడం జరుగుతుంది. ఈరోజు రాష్ట్రంలో చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం వచ్చాకనే రైతు ఆత్మహత్యలు తగ్గించినా, రైతుకి వ్యవసాయం లాభాసాటిగా మారేటటువంటి దానికి ఈ దేశంలో ఉన్నటువంటి ఇతర రాష్ట్రాలకన్నా కూడా మన రాష్ట్రంలో ఈరోజు ఈయొక్క భూసార పరీక్షలు చెయ్యని, అదేవిధంగా **micro nutrients** ఇవ్వని, విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా చెయ్యని మార్కెటింగ్ సౌకర్యం కల్పించని ధాన్యానికి 48గంటల్లో పేమెంట్ ఇవ్వని.... ఇవ్వన్నీ చేసినందువల్లనే రైతు ఆత్మహత్యలు తగ్గాయి. ఇన్‌పుట్ సబ్సిడీని పెంచి అనంతపురం లాంటి వెనుకబడ్డ జిల్లాల్లో కూడా రైతులను ఆదుకోవడం జరుగుతోంది.

**MR.SPEAKER:** Question No.3103, Minister for Health.

**ప్రశ్ననెం. (3103)(72)**

**సర్వశ్రీ**
**శ్రీరామ్ రాజగోపాల్,తలారి ఆదిత్య, వాసుపల్లి గణేష్ కుమార్, డా. అప్పల నాయుడు కొండపల్లి–ఎం.ఎల్.ఏ.లు.,**

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) ప్రజలకు జనరిక్ ఔషధాలను అందుబాటులోకి తెచ్చినట్లయితే ప్రజలపై పడే ఆర్థిక భారం తగ్గుతుందన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమయిందా;

బి) అయితే, రాష్ట్రంలో ప్రజలందరికి జనరిక్ ఔషధాలను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**<u>గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్)</u>**

ఎ) అవునండి.

బి) ప్రస్తుతం 262 అన్న సంజీవని స్టోర్లు జనరిక్ ఔషధాలను విక్రయిస్తున్నాయి. అంతేగాకుండా జన ఔషధి స్టోర్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను లభ్యంగా ఉంచడానికి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మరో 850 జనరిక్ మెడికల్ షాపులను ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది.

(ప్రతిపక్షసభ్యులు సభలోకి ప్రవేశించారు)

**మిస్టర్ స్పీకర్ః** శ్రీరాం రాజగోపాల్..

**శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట) ః** ధన్యవాదాలు అధ్యక్షా, ఏదైతే generic medicines మీద మంత్రిగారు సమాధానం సంతోషం. ఎ ప్రశ్నకు అవునండీ అని చెప్పినన్నారు అదేవిధంగా బి ప్రశ్నకి ఇప్పటికీ 262 షాపులు ఏర్పాటు చేశాం ఇంకా 850 షాపులు ఏర్పాటు చేస్తామన్నారు సంతోషం. అయితే generic medicines విషయంలో మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే generic medicines నిజంగా చాలా ఉపయోగం. చాలామందికి చాలా భారం తగ్గిస్తుంది. కానీ ఇక్కడ వాళ్ల పనితీరు చూస్తే, నిజంగా ఇది for example pain killer చూసుకుంటే brand name Nice రూ.65లు ఉంటుంది. అదేవిధంగా Generic name Nicep అని దానిమీద రూ.33లు మెడిసిన్ రేటు ఉంటుంది. యాక్చువల్ రేట్ రూ.3లు మాత్రమే. అయితే మేము మంత్రిగారిని మీ ద్వారా అడిగేది ఏమిటంటే దానిమీద ప్రింట్ రేటు ఏదైతే ఉందో యాక్చువల్ రేట్ రూ.3లు పడుతుంది. ప్రింట్‌రేటు రూ.33లు అని ఉంటుంది. మేము ఏదైతే bulk price control ఏదైతే ఉందో దానిమీద కూడా ఆ generic medicines మీద కూడా ఉండాలి. అదేవిధంగా branded medicine కానీ generic medicine ఏమాత్రం అర్థం కాదు. అందువల్ల తప్పకుండా దానిమీద generic medicine అని చెప్పి రాస్తే, తప్పకుండా మరి ఏదైతే ప్రభుత్వ ఉద్దేశం అతి తక్కువ ధరకి అనారోగ్యులకి మందులివ్వాలని ఆలోచన ఉంది కాబట్టి ఆవిధంగా ఇవ్వమని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నాం. చిన్నవిషయం.

ప్రత్యేకంగా ప్రభుత్వ హాస్పిటల్ విధానం మనం నిజంగా వైద్య రంగానికి చాలా మంచి పేరు ఉంది కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వచ్చాక తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక చాలా చక్కగా వైద్యరంగం ఉంది. జాతీయ అవార్డులు కూడా 5వచ్చాయి. ఎన్టీఆర్ వైద్యపరిషత్తు కావచ్చు, ఈ–ఔషదే కావచ్చు, బయోమెట్రిక్ పరికరాల నిర్వహణ కావచ్చు, SVB విద్యావాణి కావచ్చు, చంద్రన్న సంచార చికిత్స చాలా సంతోషం. అయితే ప్రభుత్వ ధ్యేయం కూడా NMR IMR తగ్గించాలి అని అన్నాం నిజంగా తగ్గిస్తున్నాం. ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉంది. అయితే మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది, మనం ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసుకోవాలి. మాతాశిశు మరణాలను నివారించాలంటే ప్రభుత్వ ఆసుపత్రిలో Gynaecologists అదేవిధంగా Anaesthetist అదేవిధంగా Paediatric

doctors కావాలి. కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవిధంగా లేరు. దానికి చిన్న సవరణ ఏమిటంటే ప్రభుత్వం ఏదైతే ప్రసూతి కోసం మనం బయట డాక్టర్‌ని ఏర్పాటు చేసుకుంటున్నాం వాళ్లకి National Mission ద్వారా రూ.1000లు ఇస్తున్నాం. ఆ రూ.1000లు కాకుండా ఇంకొంత ఎమౌంట్ పెంచి ఎందుకంటే ఒక చెయ్యి విరిగితేనే ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.50,000వరకూ ఇస్తున్నాం. అదేవిధంగా...

**MR.SPEAKER:** Confine to generic medicines only

**శ్రీ శ్రీరాం రాజగోపాల్:** తప్పకుండా సార్.. ఆ విధంగా డాక్టర్ ఏర్పాటు విషయంలో కూడా తగు చర్యలు తీసుకోవాలని, ఏదైతే జనరిక్ మెడిసిన్స్ విషయంలో కూడా ఆ printed matter ని కూడా జనరిక్ మెడిసిన్స్ మీదే వచ్చే విధంగా చెయ్యాలని చెప్పి మీద్వారా కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** తలారి ఆదిత్య...

10.00am

**శ్రీ తలారి ఆదిత్య (సత్యవేడు):** అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు శ్రీరాం గారు చాలా చక్కగా జనరిక్ మందుల గురించి వివరించారు. కొన్ని డెవలపింగ్ నేషన్స్‌లో జనరిక్ మందుల విలువ ఎలా ఉంటుందని మాత్రం ... మన మంత్రిగారికి ఒక్కటే విన్నవించుకుంటున్నాను. డెవలప్ నేషన్‌కి డెవలపింగ్ నేషన్‌కు ఉండే వ్యత్యాసం. ఒకవేళ మెడిసన్ ధరలు ఎక్కువగా ఉంటే రూరల్‌గా ఉండే వ్యక్తి దానిని వేసుకోకుండా ఉంటాడే తప్ప ఒక్క పారాసిటిమల్‌కి రూ.30/–లు కొనే పరిస్థితి ఎక్కడా లేదు. ఈ జనరిక్ కాస్ట్‌కి, బ్రాండింగ్ కాస్ట్‌కి తేడా ఏమంటే కేవలం మార్కెటింగ్ , స్టాకిస్ట్, డిస్ట్రిబ్యుటర్ కాస్ట్ ఈ మార్జిన్లన్నీ తీసేస్తే దాని విలువ కేవలం రూ.3లేదా 4రూపాయలు. దీనిలో ఒక భూతం కూడా ఉంది. డాక్టర్లు prescribe చేసేటప్పుడు ఎక్కడా కూడా జనరిక్ మెడిసన్స్‌ను prescribe చేయరూ. వాళ్లు prescribe చేసే మందులు మాత్రమే ప్రజలు కొంటారు. ఎందుకంటే, వాళ్లు prescribe చేసిన మాత్ర మహత్తరమైన మాత్ర అయి ఉంటుందనే ఉద్దేశం ప్రజల్లో ఉంది. మనం కూడా గవర్నమెంట్ ద్వారా దాదాపు వెయ్యి జనరిక్ షాపులను తీసుకురావడం సత్యవేడు నియోజకవర్గంలో ఒక్క జనరిక్ షాపు హెడ్‌క్వార్టర్స్‌లో ఉంది. కానీ, దూరభారం నుంచి తీసుకువచ్చి ఒక పేదవాడు జనరిక్ షాపుకు వచ్చి కోనాలంటే దూరమవుతోంది. మండలానికి ఒక షాపు ఉండవలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు జనరిక్ షాపులు తీసుకురావడమే చాలా మంచి విషయం. కానీ, తీసుకువచ్చి ప్రతీ మండల హెడ్‌క్వార్టర్స్‌లోనూ ఒకటి పెట్టడం. ప్రజలందరికీ అందుబాటులో తీసుకురావలసిన అవసరం ఉంది. దాదాపు 307కోట్ల రూపాయలు ఆల్‌రెడీ ప్రజలకు ప్రొక్యూర్‌మెంట్ జరిగిందని అన్నారు. రాష్ట్రం మొత్తానికి నాకు తెలిసి జనరిక్ మెడిసన్స్ ప్రజలకు దగ్గరగా వస్తే వాళ్ల మీద ఉండే భారం దాదాపు 90శాతం తగ్గిపోతుంది. దీనిని గురించి గౌరవ మంత్రివర్యులు కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. నమస్కారం సార్..

**మిస్టర్ స్పీకర్:** సునీల్ కుమార్..

**డా. ఎం.సునీల్ కుమార్(పూతలపట్టు):** అధ్యక్షా, ఈ జనరిక్ మెడిసన్స్ గురించి ఎఫ్‌డిఎ అప్రూవల్ ఇవ్వడం కూడా జరిగింది. Generic medicines are as affective as their brand name. దీని క్వాలిటీ గానీ, డోసెజ్‌గానీ, సేఫ్టీగానీ the way of working అన్ని కూడా బ్రాండెడ్ డ్రగ్స్ ఏవిధంగా పనిచేస్తాయో ఈ డ్రగ్స్ కూడా పనిచేస్తాయి. కాకపోతే, గ్రామీణ ప్రాంతాల్లో ఈరోజు పెరుగుతున్నటువంటి, పట్టణ గ్రామాల్లో పెరుగుతున్నటువంటి ఏదైతే డయాబెటిస్‌గానీ, హైపర్‌టెన్షన్ గానీ, కార్డియో ప్రాబ్లమ్స్.. ఈపెషంట్స్ ప్రతీరోజు ఈ డ్రగ్స్ తీసుకునే పరిస్థితిలో ఈరోజు ఇంత వెల పెట్టి కంపెనీ డ్రగ్స్ కొనే కన్నా, మనం జనరిక్ డ్రగ్స్‌ను ఇవాళ అందుబాటులో వచ్చేవిధంగా చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద రోగులకు ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే ఈరోజు ఏరియా ఆసుపత్రుల్లోనూ, అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లోనూ ఈ జనరిక్ మెడిసన్స్ షాపులు ఏర్పాటు చేయడం వలన ప్రజల్లో ఈమందులు పనిచేస్తున్నాయనే ఒక అనుభవం వస్తుంది. అలాగే గవర్నమెంట్ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లందరూ కూడా ఈ జనరిక్ మందులు రాయాలని ఒక చట్టం తీసుకురావాలి. ఈ రాష్ట్రంలో 850 జనరిక్ షాపులు ప్రతిపాదించారు. చాలామంచి విషయం. దీనిని అతి తొందరగా ప్రజల్లోకి తెవాలని నేను కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** విష్ణుకుమార్ రాజుగారూ.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం):** అధ్యక్షా, ఈ మైకు బల్బ్ పైన పెడితే తరువాత చూడండీ.

**మిస్టర్ స్పీకర్:** కొంచెం క్లుప్తంగా మాట్లాడితే బాగుంటుంది.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు:** మందులనేది అందరికీ కావలసిన and very very important issue. మందుల్లో రకాలుంటాయి అది వేరే సంగతి. ఈ జనరిక్ మెడిసన్స్.. ఈ ప్రతీ ప్రైవేట్ డాక్టరు గారు జనరిక్ మందులు రాయవలసిన అవసరం ఉంది. అది లేకపోతే ఈమెడికల్ షాపు వాళ్లు జనరిక్ మెడిసన్స్ అంటే సరిగ్గా ఉండవు ఇవి వాడితే మేము గ్యారంటీ ఇవ్వము అనే భావన కూడా కొంతమంది మెడికల్ షాపువాళ్లు చెప్పడం జరుగుతుంది. కారణమేమంటే, ఈ మందుల మాన్యుఫాక్చరింగ్ డ్రగ్ కంపెనీలకు, డాక్టర్లకు, మెడికల్ షాపులకు ఈమూడింటికి లింక్ ఉంటుంది. మందుల కంపెనీల మాన్యుఫ్యాక్చరర్లు డాక్టర్లను వారం రోజులకు విదేశాలకు మొత్తం టూర్స్

ట్రిప్స్‌కి పంపిస్తారు. అన్ని ఫ్రీ. ఏమి డబ్బులు కట్టవలసిన అవసరం లేదు. కారణమేమంటే, తప్పనిసరిగా వాళ్లు అవే మెడిసన్స్ రాస్తారు. అందుకు తప్పనిసరిగా ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావలసిన అవసరం ఉంది. ఆ చట్టాన్ని తీసుకువచ్చి ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది. ఇంకొక విషయం.. ఈ జనరిక్ మెడిసన్ల షాపులు ప్రభుత్వం ఆధీనంలో ఉన్న బిల్డింగుల్లో పెడుతున్నామో ఉదాహరణకు VUDA complex ఉంది. VUDA complex లో ఈ మందుల షాపు పెడదామంటే ఉడా ఇచ్చే రేటుకి ఈ షాపు వాల్యు వీలవడం లేదు. దానిని తగ్గించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ బిల్డింగుల్లో ఈ జనరిక్ మెడికల్ షాపులు పెట్టినట్లయితే కొంత కన్సెషన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు) :** అధ్యక్షా, ఇది చాలా పెద్ద సబ్జెక్టు. గౌరవ శాసనసభ్యులు శ్రీరాం తాతయ్యగారు, ఆదిత్య గారూ, సునీల్ కుమార్ గారు, విష్ణుకుమార్ రాజుగారు అడిగిన దానికి జనరిక్ మందులకు MRP బ్రాండెండ్ వాటికి 2 రెట్ల నుంచి 12రెట్లకు.. 100 నుంచి 1200శాతం రేటు వ్యత్యాసం ఉంది. డ్రగ్స్ అన్ని సప్లై చేసేది APMSIDC. పూర్తిగా 300 నుండి 400కోట్ల రూపాయలు only generic medicines ను మాత్రమే కొంటాం. ఈ అన్న సంజీవని అనే షాపులు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఇచ్చి వారి ద్వారా పనిచేయిస్తాం. కేంద్రంలో నరేంద్రమోదీగారు ఈ డిఫరెన్సును తగ్గించాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం మూడు వేల షాపులను మొదలు పెట్టమని ఫార్మా మినిస్టర్‌గారు చెబితే, మనకు 300ఇస్తామని అన్నారు. అప్పుడు ముఖ్యమంత్రిగారు అలా కాదని, అనంతకుమార్ గారితో మాట్లాడి మన ఆంధ్రరాష్ట్రానికి వెయ్యి జన ఔషధి షాపులు ఇప్పించారు. మేము గవర్నమెంట్‌తో ఎంఓయూ కూడా చేసుకున్నాం. ప్రతీ మండలానికి ఒకటి, ప్రతీ 50వేల మందికి ఒకషాపు ఉండేటట్టు పెడదామని అనుకున్నాం. అన్ని సిహెచ్‌సిల్లో, ఏరియా ఆసుపత్రుల్లో పెడదామని అనుకున్నాం. ఆల్‌రెడీ 296షాపులకు ఇప్పుడు పర్మిషన్లు ఇచ్చాం. మా డ్రగ్ కంట్రోల్ వాళ్లకి జనరిక్ షాపులు అడిగితే ప్రయారిటీ బేసిస్ మీద 15రోజుల లోపల వాళ్లకు లైసెన్స్ ఇవ్వమన్నాం. డాక్టర్లందరికీ కూడా విష్ణుకుమార్ రాజుగారు చెప్పినట్లు కంపౌండ్ అంటే జనరిక్ పేరు మాత్రమే రాయాలి. సునీల్ కుమార్ గారు అడిగినట్టు జనరిక్ మరియు బ్రాండెడ్‌కు ఏమి తేడా ఉండదు సేమ్ మందే కాకపోతే బ్రాండెడ్ వాళ్లు ఏమి చేస్తారంటే రెండు డ్రగ్స్ కలిపి జనరిక్ అలా చేస్తారు. ఒక డయాబెటిస్‌కు, హైపర్‌టెన్షన్‌కు లేకపోతే డయాబెటిస్‌కు, హార్ట్ డిసిజ్‌కు కలిపి కాంబినేషన్ మెడిసన్స్ ఇస్తారు. కాకపోతే జనరిక్‌లో అలా కుదరదు. తప్పకుండా డాక్టర్లందరకు ఇస్తాం. దయచేసి ఇది ప్రజలకు చెబుతాం కాదు. ఇది మనం కూడా ఆచరించాలని అసెంబ్లీలో కూడా ఈ జనరిక్ మెడిసన్స్‌ని పెట్టాం.

**మిస్టర్ స్పీకర్:** ఓకే good. క్వశ్చన్ నెం 2968 మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్..

**ప్రశ్ననెం. (2968)(73)**

**సర్వశ్రీ**

**డా॥ పెద్ది రెడ్డిగారి రామచంద్రారెడ్డి,**

**వై. విశ్వేశ్వరరెడ్డి,**

**కొరముట్ల శ్రీనివాసులు,**

**పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,**

**రఘురామిరెడ్డి శెట్టిపల్లి – ఎం.ఎల్.ఏ.లు.,**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

ఎ) రైతుల ఆత్మహత్యలు పెరగడానికి గల కారణలు ఏమిటి; ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్నచర్యలు ఏమిటి;

బి) ఈ విషయంలో ఏదేని జాతీయ ఏజెన్సీ నివేదిక ప్రచురించిందా; అయితే, ఆ వివరాలు ఏమిటి?

సి) రాష్ట్రంలో 2015, 2016 సంవత్సరాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల సంఖ్య ఎంత?

**వ్యవసాయ శాఖ మంత్రిగారు (శ్రీ పి.ప్రత్తిపాటి పుల్లారావు )**

ఎ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) అవునండీ.

2015, జాతీయ నేర నివేదికల బ్యూరో నివేదిక ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 516 మంది రైతుల ఆత్మహత్యలు నమోదు అయ్యాయి. వీటిలో 19.5 శాతం (100) సాగు సంబంధిత సమస్యల వల్ల, 38.7 శాతం (200) రుణ బాధల వల్ల మరియు 41.8శాతం (216) కుటుంబ సమస్యలు, అనారోగ్యం, మత్తు మందుల దుర్వినియోగం మొదలగువంటి ఇతర కారణాల వల్ల సంభవించాయి.

సి) జిల్లాస్థాయి త్రిసభ్య కమిటీ నివేదికల ప్రకారం, రాష్ట్రంలో వరుసగా 2015, 2016 సంవత్సరాలలో 137 మంది మరియు 35 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

**ప్రశ్న 2968 లోని (ఎ) ఖండానికి సమాధానం**

ఆత్మహత్యలకు దారితీస్తున్న రైతుల దురవస్థకు ప్రధాన కారణాలుగా ప్రభుత్వం ఈ క్రింది వాటిని గుర్తించింది.

1. బోరు బావుల వైఫల్యం
2. అత్యధిక సాగువ్యయంతో వాణిజ్య పంటలను పండించడం.
3. గిట్టుబాటుకాని ధరలు.
4. మౌలిక కౌలు మరియు బ్యాంకు రుణాలను వినియోగించుకోవడానికి అనర్హత.
5. అధిక వడ్డీ రేట్లకు ప్రైవేటు రుణాలు.
6. తక్కువ, అనియుత వర్షపాతం, ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రతికూల వాతావరణ పరిస్థితులు.
7. పిల్లల విద్య, అనారోగ్యం, వివాహాల నిమిత్తం ఖర్చు చేసిన అధిక వ్యయం.

**రైతుల దురవస్థను తొలగంచడానికి ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

- **31-12-2013** తేదీ నాటి వరకు బకాయి ఉన్న రుణాలను ఒక్కొక్క కుటుంబానికి రూ.1.50 లక్షల వరకు మాఫీ చేయడానికి వ్యవసాయ రుణ విమోచన పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేసింది. ఈ తేదీ వరకు రుణ విమోచన పథకం క్రింద రూ.11,032కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.
- కష్టాలలో ఉన్న రైతులను కాపాడటం కోసం బ్యాంకు రుణాలను పొందడం కోసం కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను జారీ చేస్తూ, వడ్డీలేని రుణాలు, పంట రుణాలపై వడ్డీ సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణపై 50 శాతం సబ్సిడీ, పంట బీమా, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందచేయడం వంటి ఇతర పథకాలను అమలు చేయడమవుతుంది.
- అంతేకాక, కౌలు రైతులకు రుణ సౌకర్యాన్ని కల్పించడానికి వ్యవసాయ శాఖ సాగు ధృవపత్రాన్ని జారీ చేస్తున్నది. ఈ ధృవపత్రంతో కొలాటరల్ సెక్యూరిటీ లేకుండానే పంటను తనఖా పెట్టుకోవడం ద్వారా కౌలు రైతులు రూ.1.00 లక్ష వరకు బ్యాంకు రుణాన్ని పొందగలుగుతారు..

**ఉ.10.10**

**శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (పుంగనూరు)ః** అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా నిర్లక్ష్యంగా ఉంది. ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చేవిధంగా ఉంది. ఇదే ప్రశ్న గత శాసనసభలో వచ్చినప్పుడు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు అప్పటి ఆయన సహచర మంత్రి శ్రీ నాగం జనార్ధన రెడ్డి ఇంకా ముందుకుపోయి రైతులంతా మానసిక జబ్బులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ రోజు జవాబు కూడా ఆవిధంగానే ఉంది. చూస్తే 2014 నుంచి ఇప్పటిదాకా 2216 మంది చనిపోయారు. ఎన్‌సిబిఆర్ రిపోర్ట్ ప్రకారం ఈ సంవత్సరం మొత్తం మీద దేశవ్యాప్తంగా 12,602 మంది చనిపోతే అందులో మన రాష్ట్రం నుంచి 916 మంది చనిపోయారు.పత్రికలలో కూడా చాలావిపులంగా వార్తలు వచ్చాయి. దక్కన్ క్రానికల్‌లో అయితే దాదాపు 322 శాతం ఆత్మహత్యలు రైజ్ అయ్యాయని రాయడం జరిగింది. అదేవిధంగా జనవరిలో 9 మంది చనిపోయారు. నిన్నటిరోజున కూడా నా నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలం అగస్తిగానిపల్లిలో శ్రీరాములు రెడ్డి చనిపోయాడు. అది కూడా రైతు ఆత్మహత్యే. అదేవిధంగా ఈనాడు పేపర్లో కూడా 2014లో 44.9 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, దానిలో 916 మంది మన రాష్ట్రంలో చనిపోతే అందులో 516 మంది రైతులు, మిగతా 400 మంది రైతు కూలీలున్నారని, పరిహారం విషయానికొస్తే 169 మందికి మాత్రమే ఇవ్వడం జరిగిందని రాశారు. ఈ ప్రభుత్వమొచ్చినప్పుడే చంద్రబాబు నాయుడు గారు రైతుల ఆత్మహత్యలకూ ఐదు లక్షల పరిహారమిస్తానని మొదట్లోనే చెప్పారు.కాని పై సందర్భంగా మాత్రం 103 మందికి లక్షన్నర చొప్పున, మిగతా 66 మందికి మాత్రం రూ.ఐదు లక్షల చొప్పున చెల్లించడం జరిగింది. అసలు ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు జరగకుండా నివారించడానికి విరుగుడు ఏం కనిపెట్టింది, రైతులను కాపాడుకోవడానికి ఏచర్యలు తీసుకుంటే మంచిదనే ఆలోచనలు చేయకుండా ప్రభుత్వం ఏదో ఒకటి చెప్పడం బాధాకరం. ఇన్‌పుట్‌సబ్సిడీకి సంబంధించిన ప్రశ్న ఇందాకే వచ్చింది. మీరేమే గవర్నర్ గారి ప్రసంగం ద్వారా 6 లక్షల 27 వేల ఎకరాలు రెయిన్‌గన్స్ ద్వారా కాపాడామని చెప్పిస్తారు. మనమెక్కడైనా చూశామా అధ్యక్షా? రెయిన్ గన్స్ ద్వారా 6 లక్షల 27 వేల ఎకరాలను కాపాడగలిగితే రెయిన్ గన్స్‌తోనే వ్యవసాయం చేయవచ్చు కదా? ఇక వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు నిర్మించడమెందుకు?

ఇన్‌పుట్ సబ్సిడీ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇందాకా మా నాయకుడు రూ.8 వేల కోట్ల బకాయిలున్నాయని చెప్పారు. గిట్టుబాటుధరలు పెంచే ఆలోచన చేయకుండా మత్తు పదార్థాలతో చనిపోయారని అనేక కారణాలు చెబుతున్నారు కాని గిట్టుబాటు ధరలు కల్పించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటున్నారో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

రైతు రుణాల విషయానికొస్తే చంద్రబాబు నాయుడు గారు రాజమండ్రి సభలో ఒకసారి రాత్రి 10 గంటల సమయంలో సభ ముగిసే సందర్భంలోరైతులను చూసి మీరుణాలన్నీ మాఫీ చేస్తానన్నారు. మహిళలను చూసి మీ

బంగారు రుణాలన్నీ మాఫీ చేస్తానన్నారు.యువకులకు మీ ట్రాక్టర్ లోన్లన్నీ మాఫీ చేస్తానన్నారు. ఆయన ఆ రోజున మాఫీ చేస్తానన్న అన్నిరుణాల విలువ రూ.84 వేల కోట్లు. రూ.84 వేల కోట్ల రుణ మాఫీకి గాను మంత్రిగారు ఇందాక సమాధానం చెబుతూ రూ.11,032కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు చెప్పారు. ఆనాటి రూ.84 వేల కోట్లు ఈ రోజున వడ్డీలతో కలుపుకుని రూ.105 కోట్లకు చేరుకున్నాయి. వెనక ఇన్ని వాస్తవాలు పెట్టుకొని, వాటిని దాచేసి రైతు ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్న వాస్తవాలను దాచిపెట్టడం చాలా పొరపాటు. ఇన్‌కంప్లీట్ ప్రాజెక్ట్స్ అన్నీ దాదాపు 80 శాతం పూర్తయివున్నాయి. వాటిని పూర్తి చేసివుంటే రైతులకు సాగు నీరు అందనుబాటులోకి వచ్చి రైతుల్లో ఆనందం వెల్లివిరిసేది. రైతుల కష్టాలు కొంతవరకైనా తగ్గివుండేవి. అదేవిధంగా వలసలు అధ్యక్షా.........

**మిస్టర్ స్పీకర్:** మీరు టోటల్ అగ్రికల్చర్ మీద మాట్లాడుతున్నారు. కొరముట్ల శ్రీనివాసులు గారూ......

**శ్రీ పి.రామచంద్రారెడ్డి:** సర్, నన్ను కన్‌క్లూడ్ చేయనివ్వండి.....

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్ కన్‌క్లూడ్......

**శ్రీ పి.రామచంద్రారెడ్డి:** మా జిల్లా లోని పడమటి తాలూకాల నుంచి అత్యధిక సంఖ్యలో రైతులు బెంగళూరు, కేరళకు వెళ్లిపోయారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారి కుప్పం నుంచే అత్యధిక సంఖ్యలో వెళ్లారు. అదేవిధంగా మన రాష్ట్రంలో అత్యధికంగా కరవు మండలాలుగా ప్రకటించారు. మరి రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు శ్రద్ధ తీసుకుంటుందనేది ప్రశ్న. ఎంతో శ్రద్ధ తీసుకొని కరవుమండలాలలోనైనా రుణ మాఫీ చేస్తారా లేదా?

**మిస్టర్ స్పీకర్:** శ్రీనివాసులు గారూ.......

**శ్రీ పి.రామచంద్రారెడ్డి:** ఒక్క నిమిషం అధ్యక్షా, కన్‌క్లూడ్ చేస్తాను. అదేవిధంగా రాజశేఖర రెడ్డి గారు ఏవైతే ప్రాజెక్టులు80 శాతం పూర్తి చేసినవి ఉన్నాయో వాటి మీద శ్రద్ధ చూపించకుండా పట్టిసీమ, పురుషోత్తపట్నం వంటి పనికిమాలిన కొత్త ప్రాజెక్టులను టేకప్ చేయడం దారుణం.

**శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (కోడూరు ):** అధ్యక్షా, మేమడిగిన క్వశ్చన్‌కు మీరిచ్చిన ఆన్సర్ ప్రకారమే 516 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెబుతూ అందులో 200 మందికి పైచిలుకు రైతులు వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అందులో డ్రగ్స్ తదితర రకరకాల కారణాలు చెప్పారు. మేం ఒక్కటే అడుగుతున్నాం.

అధ్యక్షా, ఒకపక్కన మా నాయకుడు రైతుల కోసం రైతు భరోసా యాత్ర పేరు మీద రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతున్నారు. మా నాయకుడు చిత్తూరు నుండి రాయలసీమ జిల్లాలు, గుంటూరు, ఒంగోలు, శ్రీకాకుళం, విజయనగరం అన్నీ కలుపుకుని మొత్తం 13 జిల్లాలు తిరుగుతున్నారు. మీరేమో సమాధానంలో రైతులను కించపరిచే విధంగా డ్రగ్స్, ఆల్కహాల్ వంటి రకరకాల డ్రింక్స్ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల చనిపోయినవారున్నారని చెప్పడం మంచి పరిణామం కాదు.

అధ్యక్షా, మా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలంలో మల్లెంవారిపల్లెలోని సుబ్రమణ్యం రెడ్డి అనే వ్యక్తి చంద్రబాబు నాయుడు గారిచ్చిన హామీలకు ఎంతో హ్యాపీగా ఫీలై ఆయనకు ఓటేసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకొని సూసైడ్ నోట్‌లో రాసుకున్నదేమంటే నాకు పదిలక్షల రూపాయల అప్పుంది. కుటుంబ భారం పెరిగిపోయింది. రైతు రుణమాఫీ వస్తుందనే ఆశతో ఉన్నాను. ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాల్సివుంది.రుణమాఫీ చేయకపోతే నేను బ్రతకడం కష్టమని సూసైడ్ నోట్‌రాసి ఆత్మహత్య చేసుకున్నాడు అధ్యక్షా. ఈ విధంగా రుణమాఫీ కార్యక్రమాన్ని అందరికీ వర్తింపచేయకుండా వ్యక్తిగత కారణాల వల్ల కొంతమందికి మాత్రమే వర్తింపచేయడం ఏమాత్రం మంచిది కాదు. ప్రభుత్వం నుంచి రైతులకు ఒక భరోసా ఇవ్వాలి. అలాంటి భరోసా ఇవ్వకుండా కేవలం కించపరచే విధంగా రైతుల పట్ల వ్యవహరించడం దారుణం. అదే మా దివంగత నేత రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినప్పుడు రైతులందరికీ ఒక భరోసా ఇచ్చారు. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో లేకపోయినా రుణమాఫీ చేశారు. 2016లో ముఖ్యమంత్రి గారు మా ప్రాంతంలో పర్యటించారు. మా ప్రాంతమంతా హార్టికల్చర్. రాయలసీమలోనే దాన్ని కోస్టల్ బెల్ట్ అంటారు. అక్కడ దాదాపు నెలరోజులు వర్షాలు పడి రోడ్లు, బ్రిడ్జీలు కొట్టుకుపోవడంతో పాటు జామ, అరటి, నీతోటలు అన్నీ కొట్టుకుపోయాయి. ఇంతవరకు వాటికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ కార్యక్రమం కాని రైతు భరోసా కార్యక్రమం కాని లేదు. మా నాయకుడొచ్చాడు అన్ని ప్రాంతాలు తిరిగాడు.

**మిస్టర్ స్పీకర్:** పుట్ యువర్ క్వశ్చన్ పై ఆర్ యూ డీవియేటింగ్ ఫ్రమ్ ది క్వశ్చన్? ప్లీజ్ కన్‌క్లూడ్......

**శ్రీ కొరముట్ల శ్రీనివాసులు:** కన్‌క్లూడ్ చేస్తున్నాను అధ్యక్షా..... ఇలాంటి వాటి విషయంలో రైతులకు ఒక సమాచారాన్నిస్తే కనీసం వాళ్లు అలర్ట్ అవుతారు. ఆ విషయంలో మేం చేస్తున్న పోరాటాలు కూడా మీకు తెలియాలి. ప్రజలకు కూడా తెలియాలి.

**మిస్టర్ స్పీకర్:** ఏలూరి సాంబశివరావు గారూ.......( ఆ సందర్భంగా సదరు సభ్యులు అందుబాటులో లేనందున శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారిని పిలవడం జరిగింది.)

**శ్రీ యరపతినేని శ్రీనివాస రావు (గురజాల):** సార్, వీళ్లు రైతుల గురించి చాలా ప్రేమ ఒలకబోస్తున్నారు కాని రైతుల గురించి వీళ్లకి ఏం చిత్తశుద్ధి ఉంది సార్...... చెప్తా చెప్తా వినండి మీ మొత్తం భాగోతం చెప్తాను. సార్ వీళ్ల నాయకుడు మొన్న పల్నాడులో ఏం చేశాడో, రైతుల భూముల్ని కొనడానికి ఏం దాడి చేశాడో మొత్తం చెబుతా వినండి. సార్, వీళ్ల నాయకుడు సరస సిమెంట్ పేరు మీద భూములు కొన్నారు. అక్కడ ఇంకా ఫ్యాక్టరీ కట్టకపోతే రైతులు తమ భూముల్ని సాగుచేసుకున్నారు. వీళ్ల నాయకుడు కొన్న భూముల్లో రైతుల పొలాల్ని సాగు చేసుకుంటే వీళ్లు రైతుల మీద దాడి చేసి ట్రాక్టర్లు పెట్టి పొలాలు దున్ని పెట్రోల్ బాంబులేసి, తల్వార్లు తెచ్చిరైతుల మీద దాడి చేశారు.

**ఉ.10.20**

నేను రెండు సంవత్సరాల నుంచి అడుగుతున్నాను. రైతుల మీద మీరు ఎందుకు దాడి చేశారని, వారు చేసిన తప్పు ఏమిటని అడుగుతున్నాను. వారి పొలంలో పంటలు వేసుకుంటే తప్పా? నేను అడిగిన ప్రశ్నలకు వారు గత రెండు సంవత్సరాల నుంచి సమాధానం చెప్పడం లేదు. వారు ఇప్పటికైనా సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట):** అధ్యక్షా, గౌరవసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిగారు, కొరముట్ల శ్రీనివాసులు గారు రైతుల ఆత్మహత్యల గురించి సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎందుకంటే మన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరవాత 2015లో నేషనల్ క్రైం రికార్డుల బ్యూరో ప్రకారం రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆత్మహత్యలు.......

(ప్రతిపక్ష పార్టీల నుంచి అంతరాయం)

నేను చెప్పేది మీరు వినాలి కదా!

**MR.SPEAKER:** Minister garu, you address the chair.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, వారికి వినే ఓపిక లేకపోతే ఎలా? ప్రశ్న వేయడమే కాదు, వాస్తవాలు కూడా కాస్త వినాలి. వారికి వినే ఓపిక లేకపోతే నేను ఏమి చెప్పాలి? నేను చెప్పినది విన్న తరవాత నేను చెప్పిన దాంట్లో ఒక తప్పు ఉన్నా వారు మరలా ప్రశ్నించవచ్చు. అందుకు అభ్యంతరమేమీ లేదు. నేను వాస్తవాలే చెబుతున్నాను. ఉన్న రికార్డు మాత్రమే చెబుతున్నాను. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రైతుల ఆత్మహత్యలలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండో స్థానంలో ఉంది.

(అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరవాత 2015లో నేషనల్ క్రైం రికార్డుల బ్యూరో లెక్కల ప్రకారం మన రాష్ట్రం దేశంలో రైతుల ఆత్మహత్యలలో 7వ స్థానంలో ఉంది. మొదటి స్థానంలో మహారాష్ట్ర-4291, రెండో స్థానంలో కర్ణాటక-1569, మూడో స్థానంలో తెలంగాణ-1358, నాల్గో స్థానంలో మధ్యప్రదేశ్-1290, ఐదో స్థానంలో చత్తీస్‌ఘడ్-954, ఆరో స్థానంలో తమిళనాడు-606, ఏడో స్థానంలో ఆంధ్రప్రదేశ్-516 ఉన్నాయి. నేషనల్ క్రైం రికార్డుల బ్యూరో 2014నుంచి రైతుల ఆత్మహత్యలను ఎక్స్‌క్లూజివ్‌గా రిపోర్టు ఇస్తున్నది. ఆ రిపోర్టు ప్రకారం మన రాష్ట్రంలో 2015లో 137 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారు. దేశంలోనే అత్యంత తక్కువ స్థాయిలో రైతుల ఆత్మహత్యలు చేసుకొన్న రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వానిది.

(అధికారపక్ష సభ్యులు చప్పట్లు కొట్టారు)

ఆ విధంగా చూస్తే గతంలో అంటే చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి కాక ముందు రైతులు ఆత్మహత్య చేసుకుంటే పరిహారంగా లక్షా యాభైవేల రూపాయలు ప్రభుత్వం నుంచి ఇచ్చేవారు. చంద్రబాబు నాయడుగారి ప్రభుత్వం ఏర్పాటైన తరవాత ఆ పరిహారం మొత్తాన్ని అయిదు లక్షల రూపాయలకు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రైతులు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబీకులకు ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు పరిహారంగా అందిస్తున్నాం. గౌరవసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిగారు రైతుల రుణమాఫీ గురించి మాట్లాడారు. ఇంతకు ముందు ఒకసారి చెప్పాను. మరలా ఒకసారి ఈ సభలో చెప్పాను, మరలా ప్రత్యేకించి వైఎస్సార్‌సీపీని అడుగుతున్నాను. దేశంలోని 29 రాష్ట్రాలలో మన రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ చేసిన విధంగా ఒకేసారి రూ.24వేల కోట్లు రుణమాఫీ ఏ ఒక్క రాష్ట్రమైనా చేసిందా అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వ సహాయం లేకుండా రాష్ట్రప్రభుత్వమే భరించి ఇంత పెద్దమొత్తంలో రుణమాఫీ ఏ రాష్ట్రమైనా చేసిందా అని అడుగుతున్నాను.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నుంచి అంతరాయం)

అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిగారు చెబుతున్నారు. 2014కు ముందు దశాబ్ద కాలంపాటు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అప్పుడు మొదటి ఐదు సంవత్సరాలు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తరవాత కూడా కాంగ్రెస్ పార్టీనుంచే ముఖ్యమంత్రులుగా ఉన్నారు. ఆ దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ క్రైమ్ రికార్డుల బ్యూరో లెక్కల ప్రకారం 24612 రైతుల ఆత్మహత్యలు జరిగాయి. వాటిని

మేం అధికారంలోకి వచ్చిన తరవాత గణనీయంగా తగ్గించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీది, చంద్రబాబునాయుడుగారిదని గర్వంగా మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేకాదు, రైతుల ఆత్మహత్యలు తగ్గించడానికి ఈ ప్రభుత్వం తీసుకొన్న అనేక చర్యలను కూడా మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో వ్యవసాయానికి రోజుకు 9 గంటలు ఇస్తామని చెప్పినా ఏరోజు కూడా తొమ్మిది గంటల విద్యుత్ అందించలేదు. తరవాత దానిని ఏడు గంటలకు తగ్గించారు. ఏడు గంటలు కూడా ఒకేసారి ఇవ్వలేదు, మూడు దఫాలుగా ఇచ్చేవారు. మోటారు వేసిన వెంటనే నీరు కొంతమేర పారగానే విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటార్లు ఆగిపోయేవి. చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం వచ్చిన తరవాత నిరంతరాయంగా రోజుకు ఏడు గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.

మా ప్రభుత్వం రైతులకోసం తీసుకొన్న చర్యలను కూడా మీద్వారా సభకు రాష్ట్రంలోని రైతాంగం దృష్టికి తీసుకురావాలి. సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేశాం. ఈ దేశంలో అత్యధికంగా సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. గతంలో విత్తనాలు, ఎరువులకోసం రైతులు క్యూలలో నిలబడి లాఠీ దెబ్బలు తిన్న సంఘటన కూడా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం ఏర్పాటైన తరవాత ఎరువులు, విత్తనాల కొరత అసలు లేదు. ఈరోజు కూడా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ ఉన్నాయి. గతంలో రైతులు ఒక్కో లాఠీ దెబ్బ తిని ఒక్కో బస్తా ఎరువు తీసుకున్న రోజులను వారు గుర్తు తెచ్చుకోవాలి. ఈరోజు ఎక్కడా కూడా ఎరువులకు, విత్తనాలకు కొరతలేదు. అదే విధంగా ఒక విషయం మీద్వారా సభ దృష్టికి తీసుకురావాలి. గతంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వ్యవసాయ రుణాలు కేవలం రూ.15వేల కోట్లు. ఇపుడు అది రూ.83వేల కోట్లకు పెరిగింది. అలా పెరిగిన ఘనత కూడా చంద్రబాబు నాయుడుగారిదే. అదే విధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచాం, వ్యవసాయ రుణాలు పెంచాం, రైతులకు వ్యవసాయ రుణాలు రూ.83వేల కోట్లకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళుతున్నాం.

(అధికారపక్ష సభ్యులు చప్పట్లు కొట్టారు)

పంటల బీమా ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది, చంద్రన్న రైతు క్షేత్రాలు కార్యక్రమం ప్రారంభించాం, పాలీ హౌసెస్ కూడా విస్తృతంగా ఇస్తున్నాం. రాబోయే మూడేళ్లలో వ్యవసాయ పంపుసెట్లు అన్నింటికీ మోటార్ల దగ్గరకు స్విచ్ వేసే విధానం లేకుండా రిమోట్‌తో ఆన్ చేయడం, ఆఫ్ చేసే సిస్టం తీసుకొచ్చి రాష్ట్రంలోని మొత్తం 15 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఇవ్వడం జరుగుతుంది.

**మిస్టర్ స్పీకర్:** తొందరగా ముగించండి.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, ఈవిధంగా అనేక మార్పులు తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఎన్ని రకాలుగా ప్రయత్నం చేయాలో అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం చేస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా, గౌరవమంత్రిగారు సమాధానం చెబుతూ రాజశేఖరరెడ్డిగారి పాలన నుంచి వారి ప్రభుత్వ పాలనవరకు చెప్పుకొచ్చారు. గౌరవ మంత్రిగారు ఒకటి చెప్పాలి. ఇవాళ రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు? రైతుల ఆత్మహత్యల మీద చర్చ జరుగుతున్నప్పుడు తాను వాస్తవాలు వక్రీకరిస్తూ మాట్లాడారన్న దానికి మొన్న ఈ సభలోనే ఆయన బడ్జెట్‌పై ప్రసంగిస్తూ మాజీ శాసనసభ్యులు ధర్మశ్రీ గారి పేరు ఉటంకించారు. ధర్మశ్రీగారు రూ.1,36,935/– రుణం మాఫీ అయిందని ఈ సభలోనే మంత్రిగారు చెప్పారు. కానీ వాస్తవమేమిటని నేను శాసనసభ ఆవరణలోనే ధర్మశ్రీగారిని అడిగి తెలుసుకున్నాను. వారిచ్చిన సమాచారం ప్రకారం తాను 20.4.2014న కే.జి.పురంలోని సహకారం సొసైటీ నుంచి రూ.50వేలు రుణం తీసుకున్నారు. ఈయనకు మొదటి విడతగా రుణమాఫీ అయింది కేవలం రూ.10వేలు. రుణం తీసుకున్నప్పటినుంచి మొదటి దఫా రుణమాఫీ సమయానికి రూ.6,800 వడ్డీ అయినది. రుణమాఫీలో మొదటి విడత అందించిన పది వేల రూపాయలలో రూ.6,800 వడ్డీ పోను అసలులో కేవలం రూ.3,200 మాత్రమే రుణ మాఫీ అయినది. రెండో విడతగా రూ.11వేలు ఇచ్చారు. దానిలో వడ్డీ రూ.10,480 పోయింది. అంటే తన రుణం రూ.50వేలలో మొదటి విడత రుణమాఫీ కింద రూ.3,200 తగ్గి రూ.46,800 అసలు మిగిలి ఉంటే, రెండో విడత రుణ మాఫీలో వడ్డీకే రూ.10,480 పోయింది. అంటే తన రుణం తరవాత వడ్డీ కలిపి ప్రస్తుతం రూ.51వేలుగా ఉంది. ఆధార్ కార్డుతో సహా కోఆపరేటివ్ బ్యాంక్ నుంచి తీసుకున్న డేటాతో సహా సబ్మిట్ చేస్తాను. ప్రతి చోటా ఇదే పరిస్థితి. రైతులు ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయంటే ప్రధాన కారణం ప్రభుత్వం ఏమి చెప్పిదంటే రూ.87,612కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి, అందుకోసం సంవత్సరానికి రూ.3,000కోట్లు, రూ.3,600కోట్లు ఇచ్చి మాఫీ చేస్తామని చెబితే రూ.87,618 కోట్లకు సంవత్సరానికి 18శాతం వడ్డీ ప్రకారం రైతులు రూ.16వేల కోట్లు కడుతున్నారు.

**10.30 am**

అధ్యక్షా, ఈ మూడు సంవత్సరాలలో రైతులు కట్టిన వడ్డీ రూ.48,000 కోట్లు. ఈ మూడు సంవత్సరాలకు సంబంధించి వీళ్లు మాఫీ చేసింది సంవత్సరానికి రూ.3500 కోట్లకు మించి లేదు.

(ఈ సందర్భంలో శ్రీ కె.కళా వెంకట్రావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

అంటే దానర్థం రూ.11,000కోట్లు.... (మైకు కట్ చేయబడింది). ఏంటధ్యక్షా ఇది?

**మిస్టర్ స్పీకర్:** కళా వెంకట్రావు గారూ...

(ప్రతిపక్ష సభ్యులు ఈ సందర్భంలో పోడియం వద్దకు వెళ్లారు)

**శ్రీ కె.కళా వెంకట్రావు (ఎచ్చెర్ల) :** సార్, ఇక్కడ వేసిన ప్రశ్న రైతుల ఆత్మహత్యలని ఇచ్చారు. క్వశ్చన్ అవర్‌లో తమరికి తెలియంది ఏమీ లేదు. 30 సంవత్సరాల నుంచి మీరు కూడా సభలో ఉన్నారు. సంబంధిత మంత్రి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ప్రిపేర్ అయి వస్తారు గానీ, జనరల్‌గా జరుగుతున్న విషయాలకి, మొన్న బడ్జెట్‌లో చెప్పిన విషయాలకి ఇప్పుడు జవాబు చెప్పమంటే ఎట్లా చెబుతారు?

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**శ్రీమతి ఆర్.కె.రోజా(పోడియం వద్ద) :** సార్, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతున్నప్పుడు మైకు కట్ చేయడమెందుకు సార్? మాట్లాడించండి సార్.

**మిస్టర్ స్పీకర్:** మాట్లాడించడానికి కుదరదండీ. క్వశ్చన్ అవర్‌లో ఎంతసేపు మాట్లాడిస్తారు. ఇది కరెక్టు కాదు. ప్రతీ ప్రశ్నకు మీ లీడర్ ఇంటర్‌ఫియర్ అవుతామంటే కుదరదు. ప్రతీ ప్రశ్నలో మాట్లాడతామంటే కుదరదు. మినిస్టర్ గారూ....

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు :** అధ్యక్షా, వాళ్లు వినాలి. వాళ్లు కూర్చుంటే వాస్తవాలు నేను చెబుతాను. వాళ్లు కూర్చుంటే అందరికీ అర్థమవుతుంది.

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, ఇప్పుడైనా జగన్మోహన్ రెడ్డి గారు వాస్తవాలను అంగీకరించారు. ధర్మశ్రీ గారికి రుణమాఫీ జరిగిందని అంగీకరించినందుకు ముందుగా వారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే నేను ఇచ్చిన ఫిగర్స్ నేను మొన్న కేవలం ఐదు పేర్లు మాత్రమే చెప్పాను. రేపు 13 జిల్లాల్లో వైఎస్ఆర్‌సిపికి సంబంధించిన డేటా మొత్తం రేపు సభలోనే ఇస్తాను. ధర్మశ్రీ గారి విషయంలో వాస్తవాలను అంగీకరించారు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి గారికి అసత్యాలను సభ దృష్టికి తీసుకు వచ్చే ఒక ఆనవాయితీ ఉంది. ఇంతకు ముందే రూ.8000 ఇన్‌పుట్ సబ్సిడీ అన్నారు. రూ.8000 ఇన్‌పుట్ సబ్సిడీ ఎక్కడైనా చూపించమనండి. అవాస్తవాలను, అసత్యాలను సభ దృష్టికి తీసుకు వచ్చి రైతులను మభ్యపెట్టే సమాచారాన్ని ఇవ్వొద్దు. ఎక్కడైనా రూ.8000 డేటా ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉంటే ఇవ్వమనండి. కనీసం ఇప్పుడైనా ధర్మశ్రీ గారికి రుణమాఫీ జరిగిందని అంగీకరించారు. అందుకు మిమ్మల్ని అభినందించాలి. రేపు 13 జిల్లాల డేటా కూడా మీకు ఇస్తాను.

(రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని పోడియం వద్ద ప్రతిపక్ష సభ్యుల నినాదాల కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. ప్రతీ ప్రశ్నలో మీరు ఇంటర్‌ఫియర్ కావాలంటే కుదరదు. మూడు ప్రశ్నలకు 2 ప్రశ్నల్లో మాట్లాడారు. ఇట్లా అయితే ఎట్లాగండీ?

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** నిరసన తెలియచేస్తాను.

**మిస్టర్ స్పీకర్:** అయితే అవకాశం ఇస్తాను దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న వైకాపా సభ్యులు తమ స్థానాల వద్దకు వెళ్లారు )

**శ్రీ కాల్వ శ్రీనివాసులు:** అధ్యక్షా,

**మిస్టర్ స్పీకర్ :** ఎస్... మాట్లాడండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (మైకు లేకుండా) :** అధ్యక్షా.....

**మిస్టర్ స్పీకర్:** శ్రీనివాసులు గారు మాట్లాడిన వెంటనే మీరు మాట్లాడుదురు.

(ఈ సందర్భంలో వైకాపా సభ్యులు తిరిగి పోడియం వద్దకు వెళ్లారు)

**శ్రీ కాల్వ శ్రీనివాసులు:** సార్, గౌరవ ప్రతిపక్ష నాయకుడికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. ప్రశ్న జరుగుతున్నది రైతు ఆత్మహత్యల మీద. ఆయన మాట్లాడుతున్నది రైతు రుణమాఫీ మీద. దానికీ, దీనికీ ఏమి సంబంధం? కనీసం ప్రతిపక్ష నాయకుడు ఎప్పుడు ఇన్వాల్వ్ కావాలి, ఎప్పుడు మాట్లాడాలో తెలుసుకోకుండా ఇష్టమొచ్చినట్లుగా ప్రతీ ప్రశ్నకు ఇన్వాల్వ్ అయిపోయి ఏదంటే అది మాట్లాడుతుంటే, తమరు దీనిని అనుమతించడం కరెక్టు కాదు అధ్యక్ష. దయచేసి సభను.....

**MR.SPEAKER:** Please don’t question the Chair.

శ్రీ కాల్వ శ్రీనివాసులు: సార్....

MR.SPEAKER: No, please don’t question the Chair.

**శ్రీ కాల్వ శ్రీనివాసులుః** ప్రతీ ప్రశ్నకు ఇన్వాల్వ్ కావడమేంటి సార్? సంబంధం లేని విషయాలన్నీ సభలో చర్చించడమేంటి సార్?

**MR.SPEAKER:** How can you question the Chair. No. Please be seated.

**శ్రీ కాల్వ శ్రీనివాసులుః** వాళ్లు మాట్లాడుతున్నారు. (మైకు కట్ చేయబడింది)

**MR.SPEAKER:** What is this? How can you question the Chair. దయచేసి కూర్చోండి. అందరూ దాడిచేస్తే ఎట్లాగండీ? Jagan Mohan Reddy garu, please put your question.

(పోడియం వద్ద ఉన్న వైకాపా సభ్యులు తిరిగి తమ స్థానాల్లోకి వెళ్లారు)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** అధ్యక్షా.....

**మిస్టర్ స్పీకర్ః** జగన్మోహన్ రెడ్డి గారూ, ఒక్క నిమిషం. I made a request to you. Please listen to me.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** అధ్యక్షా.... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః ప్రతీ ప్రశ్నలో మీరు మాట్లాడాలంటే కుదరదండీ. ప్రతీ ప్రశ్నలో irrelevant గా గతాన్ని తీసుకు వచ్చి సంబంధం లేకుండా మాట్లాడితే కుదరదండీ. Please understand me and my responsibility.

(ఈ సందర్భంలో మైకు కట్ చేయడం పట్ల శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అసహనం వ్యక్తం చేయసాగారు)

ప్రతీ ప్రశ్నకు మీరు మాట్లాడితే ఎట్లాగండీ? మీ సభ్యులు మాట్లాడారు. మరలా మీరు మొదలు పెడుతున్నారు. What is this? If you want to register your protest, then please register your protest.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** మీరు అవకాశం ఇస్తేనే కదా, నేను ప్రొటెస్ట్ చెప్పేది.

**మిస్టర్ స్పీకర్ః** మాట్లాడారు కదా, మరలా ఎంత సేపు మాట్లాడతారు.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** మరి మైకు ఇవ్వండి (అసహనంగా).

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ నుంచి కొంత మంది సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** అధ్యక్షా, ఇదే సభలో సాక్షాత్తూ మంత్రి గారు ప్రత్తిపాటి పుల్లారావు గారు అసత్యాలు మాట్లాడుతున్నదేమంటే ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి, వీళ్లు చెప్పిన డేటా ప్రకారం....

**మిస్టర్ స్పీకర్ ః** మీరు ప్రొటెస్ట్ చెప్పండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** అధ్యక్షా, వీళ్లు చెప్పిన డేటా ప్రకారం రూ.8000 కోట్లు అవుతుంది. పేపరు, పెన్ను పెట్టుకోమని చెప్పండి. నేను లెక్కలు చెబుతాను. 2013-14కి సంబంధించి.....

**మిస్టర్ స్పీకర్ః** మీరు ప్రొటెస్ట్ చెప్పండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** అవును అధ్యక్షా, వీళ్లు చెప్పిన లెక్కలకు సంబంధించిన డేటా గురించి చెబుతున్నాను. మంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. సభలో అసత్యాలు చెప్పడం ధర్మమేనా?

**మిస్టర్ స్పీకర్ః** నో... మీరు ప్రొటెస్ట్ తెలియచేయండి. Otherwise, you come in a different form.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** 2013-14కి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ రూ.2304 కోట్లు. మీరంతట మీరే చెప్పిన లెక్కల ప్రకారం రూ.3635 కోట్లకు గాను రూ.1546 కోట్లు ఇచ్చామని చెబుతున్నారు. (బెల్) రాసుకోండి పెండింగ్ రూ.2088 కోట్లు ఉంది.

**MR.SPEAKER:** No, please listen.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః** 2016-17 కరవుకు సంబంధించి రూ.1766 కోట్లు పెండింగ్ ఉందని చెప్పారు. లెక్క పెట్టుకోండి.(మైకు కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ ః** జగన్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్.... దయచేసి వినండి.

(మైకు కట్ చేయడం పట్ల శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్ః** జగన్మోహన్ రెడ్డి గారూ, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి మాట్లాడారు. మీరు రైతు రుణ మాఫీల మీద, ఇన్‌పుట్ సబ్సిడీ మీద మాట్లాడుతున్నారు. ఏదైనా ఉంటే ఆత్మహత్యలకు సంబంధించి మాట్లాడండి. ప్లీజ్... మీరు ప్రొటెస్ట్ చెప్పండి. You register your protest. అంతే గాని వెనక అంశాల్లోకి వెళితే ఎట్లాగ? They all are answered. ఇన్‌పుట్ సబ్సిడీ అంశం అయిపోయింది.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా, రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ మీరు ఇస్తుంటే కదా? రైతు ఆత్మహత్యలకు సంబంధించిన రకరకాల కారణాలలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకపోవడం కూడా ప్రధాన కారణం.

**మిస్టర్ స్పీకర్:** ఆ టాపిక్ ఇంతకు ముందు అయిపోయింది కదా?

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** రైతులకు సంబంధించిన రుణాలను మీరు మాఫీ చేయకపోవడం అనేది రైతు ఆత్మహత్యలకు మరొక కారణం. మీరు ఇస్తున్నది వడ్డీలకు కూడా సరిపోనందు వలన రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తున్నది. ఇదొక ప్రధాన కారణం. వినడానికి ఓపిక లేకపోతే ఎట్లాగ అధ్యక్షా? రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు? రూ.87,612 కోట్లున్న రైతుల రుణాలకు సంబంధించి మీరు సంవత్సరానికి రూ.3000 కోట్లు మాత్రమే ఇస్యూ చేస్తూ అదే రుణమాఫీ అని చెబితే వడ్డీ సంవత్సరానికి రూ.87,600 కోట్ల మీద వడ్డీ రూ.16000 కోట్లు వస్తుంటే రూ.3000 కోట్లు ఇచ్చి రైతు రుణ మాఫీ చేశామని చెబితే ఎట్లాగ అధ్యక్షా? రైతులు ఆత్మహత్యలు చేసుకోక ఏమి చేస్తారు? రైతులు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు. ఒకవైపు బ్యాంకుల నుంచి రుణాలు రావడం లేదు. (బెల్) అధ్యక్షా, వినే ఓపిక లేకపోతే ఎట్లా?

**మిస్టర్ స్పీకర్:** మీరు relevant subject మీద మాట్లాడండి. Conclude చేయండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా, 2016-17 కు సంబంధించి రైతులకు బ్యాంకులు ఇస్తున్న టార్గెట్.... (మైకు కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్:** నో... ప్లీజ్...

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి మైకు కట్ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు – ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

(సభకు తీవ్ర అంతరాయం)

**శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (పోడియం వద్ద):** సార్, అధికార పక్ష సభ్యులందరూ లేచారు. మా నాయకుడు మాట్లాడుతుంటే ఒక్క నిమిషంలో మైకు కట్ అయిపోతుంది. వాళ్లు ఎందుకు లేస్తున్నారు? మాకు చేతకాదా?

(అంతరాయం)

**10.40am**

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ నాయకుడికి మైక్ పర్మిషన్ ఇవ్వాల్సిందిగా కోరుతూ వెల్‌లోకి వచ్చారు. అధికార పక్షానికి చెందిన సభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ మూర్తితోబాటు మరి కొందరు సభ్యులు వారి స్థానాల్లో నిలబడి ప్రతిపక్ష సభ్యులతో వాదించసాగారు)

**శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి :** (మైకు లేకుండా) మాకు చేత కాదా?

**మిస్టర్ స్పీకర్:** మీకు అదే చేతనవుతుంది ఇంకేమి చేతకాదు. చెబితే వినరేంటి మీరు. మీరు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మీరు ప్రొటెస్ట్ అన్నారు, ప్రొటెస్ట్ చెప్పమనండి.

**శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి) :** Content చెబుతున్నాం సార్.

**మిస్టర్ స్పీకర్:** Content అంటే అగ్రికల్చర్ గురించి మొత్తం మాట్లాడతారా? ఈ question మీద మాట్లాడి వెళ్లిపోమనండి.

(అంతరాయం)

అగ్రికల్చర్ మొత్తం మాట్లాడారు. ఎట్లా కుదురుతుందండీ. దయచేసి కూర్చోండి.

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు మరియు ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదనల కారణంగా సభలో అంతరాయం కొనసాగింది)

ప్లీజ్.. దయచేసి కూర్చోండి. బండారు సత్యనారాయణ మూర్తి గారూ..

**శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి):** అధ్యక్షా, ఎప్పుడు కూడా క్వశ్చన్ అవర్‌కి లిమిటెడ్ టైమ్ ఉంటుంది. క్వశ్చన్ అవర్‌లో, ఒక క్వశ్చన్ కాదు 9 క్వశ్చన్స్ ఉన్నాయి. ఆయన ప్రశ్నకు ఎంత ప్రయారిటీ ఉందో, మిగిలిన సభ్యుల ప్రశ్నలకు కూడా అంతే రైట్ ఉంది. క్వశ్చన్ అవర్‌లో స్కోప్ లేకపోతే వాక్–అవుట్ చేయమనండి. లేకపోతే డిమాండ్ల మీద మాట్లాడేటప్పుడు మాట్లాడమనండి. 304లోనో లేకమరో రూపంలోనో రమ్మని చెప్పండి. ఒకటే ప్రశ్నను ఆయన ఇష్టానుసారం చేసుకుంటుంటే, మిగిలిన సభ్యులకు కూడా మాకు రైటు ఉంది క్వశ్చన్ అవర్ మీద. క్వశ్చన్ అవర్ మీద మాకు స్కోప్ ఉంది. ఆయనకు క్వశ్చన్ అవర్ మీద ఉన్న స్కోప్ ఏమిటో తెలియదు.

(అంతరాయం కొనసాగింది)

**మిస్టర్ స్పీకర్:** శ్రీధర్‌రెడ్డి గారూ.. మీరు దయచేసి కూర్చోండి. Please go back to your seats.

**శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి :** (మైక్ లేకుండా) రైతు ఆత్మహత్యల గురించి చెబుతాం సార్, అవకాశం ఇవ్వండి.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ నాయకుడికి మైక్ పర్మిషన్ ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతి పోడియం దగ్గర నిలబడి కోరసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** మీరు క్లుప్తంగా మీ ప్రొటెస్ట్‌ని చెప్పడానికి అవకాశం ఉంటుంది. కానీ డిటేయిల్డ్‌గా సబ్జెక్టులోకి పోవడం కుదరదండీ. Please understand.

(అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: Now the House is adjourned for Ten minutes.

(The House then adjourned at 10.43 a.m.)

**11.10 a.m.**

(స్వల్ప విరామానంతరం సభ ఉదయం గం.11.17 ని.లకు తిరిగి సమావేశమైనది. గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

**MR.SPEAKER:** Remaining questions are deemed to have been answered.

ప్రశ్న నెం.3174 (74)

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) రోడ్లు, భవనాల శాఖ భూమిని కేటాయించని కారణంగా విశాఖపట్నంలో చేపట్టిన బిఆర్‌టిఎస్ పనులను నిలిపివేసిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

బి) అయితే, దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ;

సి) ఆ పనులను చేపట్టి, వాటిని త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంటుందా ?

(శ్రీ సిద్దా రాఘవరావు, రోడ్లు, భవనాల శాఖామంత్రి)

సమాధానం

ఎ) అవునండీ, బిఆర్‌టిఎస్‌లో సుమారు 40.00 మీటర్ల పొడవుగల పెందుర్తి ట్రాన్సిట్ కారిడార్ ప్రధాన క్యారేజ్‌వే సర్వీసు రోడ్డు, మురుగుకాలువ మరియు కాలువలను ఈడ్గా ఉన్న కారణంగా పూర్తి చేయడానికి వీలుకాలేదు. బిఆర్‌టిఎస్ క్రింద రోడ్డును వేయడానికి గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌కు ఈడ్గా ప్రజలు వారి భూమిని అప్పగించడానికి అంగీకరించారు. అంతేగాక, ప్రత్యామ్నాయంగా రోడ్లు, భవనాల శాఖకు చెందిన ఈడ్గాకు ఎదురుగా ఉన్న స్థలాన్ని కేటాయించాలని వారు కోరుతున్నారు.

బి) ఈడ్గా కోసం ప్రత్యమ్నాయ భూమిగా అదే భూమిని కేటాయించడానికి అనుగుణంగా, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌కు సదరు భూమిని కేటాయించాలని రవాణా, రోడ్లు & భవనాల శాఖకు లేఖ వ్రాయడమయింది.

సి) రవాణా, రోడ్లు & భవనాల శాఖ గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌కు సదరు భూమిని కేటాయించిన తరువాత, బిఆర్‌టిఎస్ పనులను శీఘ్రంగా పూర్తి చేయడమవుతుంది.

L.A.Q.No.2917 (Starred)

By Smt. G. Charitha Reddy,MLA
Smt. U.Kalpana, MLA
Smt. P.Pushpa Srivani, MLA
Smt. V.Kalavathi, MLA

Will the Minister for Women Development & Child Welfare be pleased to state:

QUESTION

a) the plans drawn up by the Government to provide financial assistance to the girl children under Mahalakshmi Scheme;

b) the details thereof ;

c) the number of girl children to whom financial assistance has been extended till now under Mahalakshmi Scheme in the State; and

d) if not, the reasons there for?

The minister for Women Children Differently Abled Senior Citizen (Smt. Peethala Sujatha)

DEPTT. FOR WOMEN, CHILDREN, DIFFERENTLY ABLED & SENIOR CITIZENS

ANSWER

a) Yes sir,

b) This Government is committed to the prevention of gender discrimination and empowerment of the girl child. Accordingly, the formulation of a plan is under active consideration, through a process of thorough policy review of the earlier schemes, in order, to prepare a scheme which is more comprehensive and suitable to protect the rights of the girl child.

c) Does not arise.

d) Does not arise.

L.A.Q.No.3160 (Starred)

Notice given by
Sri Modugula Venu Gopala Reddy, MLA
Dr. Nimmala Rama Naidu, MLA
Sri Vunnam Hanumantharaya Chowdary, MLA

**WILL THE MINISTER FOR AGRICULTURE BE PLEASED TO STATE:**

a. whether the sowing of coarse cereals has declined in the last one year compared to the preceding three years, if so, the details thereof and the reasons therefor;

b. whether the Government has announced incentives for coarse cereals cultivation;

c. if so, the details thereof; and

d. the steps taken by the Government to boost the production of coarse cereals ?

The minister for agriculture and cooperation (Sri Pattipati Pulla Rao)

**AGRICULTURE AND COOPERATION (AGRI.II) DEPARTMENT**

**ANSWER**

a. Yes Sir.

Coarse cereals are grown predominantly under rain-fed condition in kharif and irrigated dry condition in Rabi. During 2016-17 due to -28.1% deficit rainfall and delayed monsoon, area under coarse cereals is reduced.

b. Yes Sir.

c. Details are placed on the Table of the House.

d. Details are placed on the Table of the House.

**Answer to Clause (c) of the LAQ No. 3160 (Starred)**

The Government of Andhra Pradesh has focused to increase the area, production & consumption of millets and initiated a project "Comprehensive Revival of Millets Programme" and is implementation in 45 mandals out of which 16 are tribal mandals of Srikakulam, Vizianagraram, Visakhapatnam & East Godavari districts and the remaining 29 are drought prone mandals of Ananthapur, Chittoor & Kurnool districts.

- Restoring and improving House hold level consumption through recipe training programme.
- Setting up Processing Enterprises for local processing.
- Improving productivity through transfer of technology.
- Appropriate farm mechanization through custom hiring centers.
- Promotion of millets in urban and small towns- promotion of value added products- exposure, market promotion etc. through rythu bazaar outlets.

**Answer to Clause (d) of the LAQ No. 3160 (Starred)**

- Increasing the area of coarse cereals by promoting as preceding crop to Bengal gram.
- Establishment of Mana Vithana Kendralu (farmers group) for developing seeds of Millets and other crops & a training program was organized at NIPHM, Rajendra Nagar.
- Farm Mechanization: Establishment of Custom hiring centers & processing units is in progress.

LAQ.No.2975 (Starred)

Given Notice by
Sri Anil Kumar Poluboina
Sri Pochimareddy Ravindranath Reddy
Sri Rajanna Dora Peedika and
Sri Gadikota Srikanth Reddy
--Hon'ble MLAs

**Will the Minister for Human Resources Development be pleased to state:**

**QUESTION**

a) whether the Government have constituted any Committee with experts to study the reasons for the suicide deaths among students especially the 11th and 12th standard students and if so, the details thereof;

b) the number of students committed suicides during the last 3 academic years and the class-wise, school-wise, district-wise details thereof; and

c) the steps taken by the Government in this regard?

The minister for School Education (Sri Ganta Srinivas)

**SCHOOL EDUCATION (IE) DEPARTMENT**

**ANSWER**

a) Yes Sir. Two Member Committee was constituted with Sri D.Chakrapani, I.A.S.(Retd.), Director-General, A.P.H.R.D.I, and Smt.Ratna Kumari, Former Vice-chancellor, Sri Padmavati Mahila University.

b) (25) students committed suicides during the last (3) academic years. The District-wise, class-wise, school-wise details are enclosed in the statement.

c) Committee not yet submitted its report. On receipt of report, recommendations will be examined and further steps will be taken by the Government.

STATEMENT SHOWING THE LIST OF SUICIDE DEATHS OCCURRED DURING THE LAST THREE YEARS FOR LAQ NO.2975(S)

**Academic Year 2014-15**

| S.No | DATE | DISTRICT | NAME OF THE COLLEGE | NAME OF THE STUDENT | Year of study (I/II) | Reasons identified | Method adopted | Action taken |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 9.2.2014 | Chittoor | Sri Chaitanya Jr Kalasala, Pydipeta, Tirupati | Deep chandra | I Year | Parents forcing to secure highest marks | Hanging to ceiling fan | FIR filed. Notice issued to colleges. |
| 2 | 11.10.2014 | Chittoor | Narayana Jr College, | S.Rekha | I Year | Forcibly joined | Hanging to fan | FIR filed. Notice issued to colleges. |
| 3 | 9.8.2014 | Chittoor | Sri Chaitanya Jr College, Putur | Tejaswani | II Year | Forcibly joined in 2nd year BPC | Hanging to fan | FIR filed. Notice issued to colleges. |
| 4 | 20.3.2014 | Krishna | Sri Chaitanya Jr Kalasala, Bhaskar Bhavan, Gudavalli | Bhavya Srikanth | I Year | Love affair | Jumped into Krishna river | FIR filed. Notice issued to colleges. |
| 5 | 1.11.2014 | Krishna | Sri Chaitanya Jr College, Sastra Bhavan, | M. Sri Vijaya | I Year | Family problems | Hanging to fan | FIR filed. Notice issued to colleges. |
| 6 | 22.12.2014 | Krishna | Sri Chaitanya Jr Kalasala, Raman Bhavan, Gudavalli | P. Sairam | I Year | Family problems | Jumped from his relative's house at Hyderabad | FIR filed. Notice issued to colleges. |
| 7 | 16.7.2014 | Krishna | Sri Chaitanya Jr College, Gollapudi | Devarakonda Swathi | II Year | Failed 1st year subjects Maths I B March & ASE | Taking nail polish | FIR filed. Notice issued to colleges. |
| 8 | 11.9.2014 | Krishna | Sri Chaitanya Jr Kalasala, Gosala campus | Tangeda Ashok Kumar | II Year | Family problems | Hanging to fan | FIR filed. Notice issued to colleges. |
| 9 | 31.7.2014 | Visakhapatnam | Narayana Jr College, Visakhapatnam | [illegible] | II Year | Family problems | Hanging to Fire equipment | FIR filed. Notice issued to colleges. |

**Academic Year 2015-16**

| S.No | DATE | DISTRICT | NAME OF THE COLLEGE | NAME OF THE STUDENT | Year of study (I/II) | Reasons identified | Method adopted | Action taken |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 20.1.2015 | Chittoor | Sri Chaitanya Jr College, Thanalagunta | Revathi | I Year | She did not wish Physical stream [illegible] | Jumped from the 3rd floor of the Hostel building | FIR filed. Notice issued to colleges. |
| 2 | 19.1.2015 | Guntur | Sri Medha Jr College, Nallapadu | Gangoji Satya Sai | I Year | Due to examination stress [illegible] | Hanging to fan | FIR filed. Notice issued to colleges. |
| 3 | 27.08.2015 | Krishna | SR Medical Academy, Vijayawada | K Lokesh [illegible] | I Year | Committed suicide [illegible] death | Hanged to ceiling fan | FIR filed. Notice issued to colleges. |
| 4 | 26.1.2015 | Krishna | N.R.I. Junior College, Tadigadapa | B. [illegible] | I Year | Health problems | Hanging to fan | FIR filed. Notice issued to colleges. |
| 5 | 22.09.2015 | Krishna | Mary Stella College, Vijayawada | Kotu D.Bhanu Preethi | I Year | Health Problems | Hanged to ceiling fan | FIR registered |
| 6 | 26.09.2015 | Krishna | Narayana Junior College | Akhil Raj Kumar Reddy | I Year | Personal and health problems | Hanged to ceiling fan | FIR filed. Still under investigation by police. |
| 7 | 28.3.2015 | Krishna | Sri Chaitanya Jr Kalasala, Gosala campus | Vikram | II Year | Love affair | Hanging to fan | FIR filed. Notice issued to colleges. |

LAQ (Starred) No:3201

Notice given by
Sri Kagitha Venkata Rao
Sri Vanamadi Venkateswara Rao
Sri S.V.S.N.Varma.

Will the Minister for Agriculture & Fisheries be pleased to state;

QUESTION

a) The measures being taken by the Government for the Welfare of young men of fishermen Community; and

b) Whether the Government is contemplating to give preference to the young men of fishermen community in the appointments of coastal security guard posts?

The Minister for Animal Husbandry Dairy Dev & Fisheries (Sri Pollinati Pulla Rao)

ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES DEPARTMENT

ANSWER

**a.** The following measures have been taken to build up the professional skills and livelihood programmes.

**I. Training Programmes**

i) One Year training in Tindal-cum- Driver course

ii) Short term training in Boat & Engine Repairs, Post harvest, Aquaculture and Fishing practices

**II. Schemes implementing for welfare of fishermen community:** Relief to fishers during ban period, Subsidy on HSD oil, fishing inputs, revolving fund to Women groups, MUDRA loans, financial assistance to SC & ST fishermen.

**b. Yes sir,**

Upto now, 150 Home Guards have been recruited from fishermen community as part of coastal security scheme. They are drawing remuneration of Rs.12000/- per month.

For further recruitment of Marine India Reserve Battalions (MIRB) Staff from the Fishermen community, proposals have been sent to Government of India to form two Marine India Reserve Battalions (MIRBs) at Kalingapatnam of Srikakulam District and Pedapatnam of Krishna District, respectively.

Starred Question No.2911

Notice given by
Sri K. Raghupati, M.L.A.,

Will the Minister for Endowments be pleased to state :

QUESTION

a) Whether it is a fact that the maintenance of Gosalas under the auspices of TTD is very bad; the details of funds spent by TTD on the maintenance of the said Gosalas; whether vigilance enquiry has been conducted into the irregularities taken place in the maintenance of the same; and

b) Whether it is a fact that others are working on deputation in TTD gosalas for years together; if so, the details thereof; whether there is any proposal to repatriate them?

The Dy chief Minister for Revenue (Sri K. E. Krishnamurthy):

REVENUE (ENDTS.III) DEPARTMENT
ANSWER

<table>
<tr><th>Sl.No</th><th>L.A.Q.</th><th>Answer</th></tr>
<tr><td rowspan="3">a</td><td>i) Whether it is a fact that the maintenance of goshalas under the auspices of TTD is very bad;</td><td>No, Sir.</td></tr>
<tr><td>ii) The details of funds spent by TTD on the maintenance of the said Goshala;</td><td>Expenditure for the year 2015-16 is Rs.21,89,08,941.08 as detailed below:<br><table><tr><th>Item</th><th>Amount (Rs.)</th></tr><tr><td>Feed & Fodder</td><td>4,80,83,496.27</td></tr><tr><td>Salaries & allowances</td><td>6,15,16,019.50</td></tr><tr><td>Other expenses</td><td>20,37,900.31</td></tr><tr><td>Total</td><td>11,16,37,416.08</td></tr><tr><td>Milk, Curd & Butter milk</td><td>10,72,71,525.00</td></tr><tr><td>Grand total</td><td>21,89,08,941.08</td></tr></table></td></tr>
<tr><td>iii) whether vigilance enquiry has been conducted into the irregularities taken place in the maintenance of the same; and</td><td>No, Sir</td></tr>
<tr><td rowspan="2">b</td><td>i) Whether it is a fact that others are working on deputation in TTD gosalas for years together. If so, the details thereof;</td><td>Government employees are taken on deputation for 1 to 3 years to cope up with the workload in the S.V. Gosamrakshana Shala, TTD, Tirupati. At present three (3) Veterinary Assistant Surgeons are working on deputation basis from Animal Husbandry Department.</td></tr>
<tr><td>ii) whether there is any proposal to repatriate them?</td><td>After completion of their deputation period, they will be repatriated to their parent department as per the procedure in TTD.</td></tr>
</table>

LAQ.No.3199 (Starred)

Notice given by:-
Sri G.V. Anjaneyulu,
Dr. Nimmala Rama Naidu and
Sri Kommalapati Sreedhar, MLAs

Will the Minister for Agriculture be pleased to state:

**QUESTION**

a) Whether Government have noticed that the need of increase of warehousing to stock the Agriculture produce in the State; and

b) the details of existing godown space in the State?

The minister for Agriculture & Cooperation (Sri Pattipati Pulla Rao).

**AGRICULTURE AND CO-OPERATION (MKTG-I) DEPARTMENT**

**ANSWER**

a) Yes Sir,

b) The details are placed on the Table of the House

**Answer to clause (b) of LAQ No.3199 (Starred)**

| EXISTING GODOWNS (TOTAL STORAGE CAPACITY 8.41 LAKH MTS) IN MARKET YARDS | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Sl. No. | District | RCC Roofs | | AC / GCI sheet | | Galvalume Sheets | | Total | |
| | | Nos. | Capacity in MTs | Nos. | Capacity in MTs | Nos. | Capacity in MTs | Total Nos. | Total Capacity in MTs |
| 1 | Srikakulam | 7 | 4200 | 40 | 22900 | 8 | 14000 | 55 | 41100 |
| 2 | Vizianagaram | 9 | 5960 | 35 | 18540 | 3 | 6500 | 47 | 31000 |
| 3 | Visakhapatnam | 10 | 4960 | 12 | 5500 | 1 | 2000 | 23 | 12460 |
| 4 | East Godavari | 24 | 15520 | 28 | 23165 | 2 | 7200 | 54 | 45885 |
| 5 | West Godavari | 25 | 22720 | 73 | 45690 | 3 | 6500 | 101 | 74910 |
| 6 | Krishna | 52 | 45200 | 98 | 62200 | 27 | 65000 | 177 | 172400 |
| 7 | Guntur | 73 | 56660 | 85 | 44595 | 13 | 37000 | 171 | 138255 |
| 8 | Prakasam | 26 | 25600 | 42 | 26790 | 5 | 14000 | 73 | 66390 |
| 9 | Nellore | 29 | 25300 | 23 | 15200 | 3 | 8000 | 55 | 48500 |
| 10 | Kurnool | 13 | 10800 | 75 | 48460 | 8 | 31000 | 96 | 90260 |
| 11 | Anantapur | 9 | 9000 | 67 | 33210 | 1 | 5000 | 77 | 47210 |
| 12 | Kadapa | 12 | 7690 | 33 | 20300 | 5 | 7000 | 50 | 34990 |
| 13 | Chittoor | 6 | 5300 | 58 | 19900 | 7 | 13000 | 71 | 38200 |
| | **Total** | **295** | **238910** | **669** | **386450** | **86** | **216200** | **1050** | **841560** |

| NEW GODOWNS UNDER PROGRESS (TOTAL STORAGE CAPACITY 0.95 LAKH MTS) IN MARKET YARDS | | | |
|---|---|---|---|
| Sl. No. | Name of District | Nos. | Capacity In MTs. |
| 1 | Srikakulam | 2 | 6000 |
| 2 | Vizianagaram | 2 | 2500 |
| 3 | Visakhapatnam | 2 | 4000 |
| 4 | East Godavari | 1 | 1000 |
| 5 | West Godavari | 1 | 5000 |
| 6 | Krishna | 5 | 13000 |
| 7 | Guntur | 8 | 20000 |
| 8 | Prakasam | 7 | 20000 |
| 9 | Nellore | 15 | 20000 |
| 10 | Kurnool | 2 | 2000 |
| 11 | Anantapur | 1 | 1500 |
| 12 | Kadapa | Nil | Nil |
| 13 | Chittoor | Nil | Nil |
| | **Total** | **46** | **95000** |

| EXISTING GODOWNS UNER THE CONTROL OF A.P.STATE WAREHOUSING CORPORATION | | |
|---|---|---|
| Sl. No. | Name of District | Capacity in MTs. |
| 1 | Srikakulam | 76300 |
| 2 | Vizianagaram | 21800 |
| 3 | East Godavari | 128200 |
| 4 | West Godavari | 53375 |
| 5 | Krishna | 19450 |
| 6 | Guntur | 117880 |
| 7 | Prakasam | 13600 |
| 8 | Anantapuram | 16175 |
| 9 | Chittoor | 7950 |
| 10 | Kadapa | 34300 |
| 11 | Kurnool | 23200 |
| 12 | Nellore | 88900 |
| | Total | 601130 |

| PROPOSED GODOWNS BY A.P.S.W.C. UNDER W.I.F. SCHEME FOR CONSTRUCTION OF 4 LMT CAPACITY GODOWNS IN 13 DISTRICTS | | |
|---|---|---|
| Sl. No. | Name of District | District-wise revised capacity for 4 LMTs. |
| 1 | Srikakulam | 46667 |
| 2 | Vizianagaram | 20000 |
| 3 | Visakhapatnam | 40000 |
| 4 | East Godavari | 6667 |
| 5 | West Godavari | 20000 |
| 6 | Krishna | 60000 |
| 7 | Guntur | 50000 |
| 8 | Prakasam | 13333 |
| 9 | Nellore | 20000 |
| 10 | Chittoor | 60000 |
| 11 | Kadapa | 23333 |
| 12 | Anantapuram | 20000 |
| 13 | Kurnool | 20000 |
| | Total | 400000 |

Now, we will move the Demands.

**DEMANDS FOR GRANTS FOR 2017-2018:**

SRI SIDDHA RAGHAVA RAO: (MINISTER FOR TRANSPORT ROADS AND BUIDLIGNS): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3994,92,02,000/- under Demand No.XI(11) – Roads and Buildings."

**SRI K..ATCHANNAIDU:** ((MINISTER FOR LABOUR & EMPLOYMENT); On behalf of Minister for Irrigation, Command Area Development & Water Resources Management". I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 11868,67,64,000/- under Demand No.XXXIII (33) – Major and Medium Irrigation."

**SRI K..ATCHANNAIDU:** ((MINISTER FOR LABOUR & EMPLOYMENT); On behalf of Minister for Irrigation, Command Area Development & Water Resources Management". I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 898,77,46,000/- under Demand No.XXXIV (34) – Minor Irrigation."

**SRI K.ATCHANNAIDU:** ((MINISTER FOR LABOUR & EMPLOYMENT); On behalf of Chief Minister. I beg to move:

That the Government be granted a sum not exceeding Rs.4318,19,03,000/- under Demand No.XXXV (35) – Energy."

**SRI PATTIPATI PULLA RAO:** (MINISTER FOR AGRICULTURE): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7216,03,,74000/- under Demand No.XXVII (27) – Agriculture."

**SRI PATTIPATI PULLA RAO :** (MINISTER FOR AGRICULTURE) (On behalf of Minister for Environment & Forest): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1394,47,91000/- under Demand No.XXVIII (28) – Animal Husbandry and Fisheries.''

**SRI PATTIPATI PULLA RAO :** (MINISTER FOR AGRICULTURE) (On behalf of Minister for Environment & Forest): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.174,39,30,000/- under Demand No.XXX (30) – Co-operation."

**SMT.PARITALA SUNITHA:** (MINISTER FOR CONSUMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLIES). Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3511,64,65,000/- under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration."

**MR.SPEAKER:** All the Demands are moved.

Now, we will go to Cut Motions. Cut Motions from 1 to 31 are deemed to have been moved.

**11.20 am**

**మిస్టర్ స్పీకర్ :** ఈరోజు ప్రపంచ జల దినోత్సవం. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్ మెంట్ ఇస్తారు.

## 2017 ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చేయు ప్రకటన

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం):** అధ్యక్షా ఈరోజు ప్రపంచం మొత్తం జలదినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. దీనిని మొదట ప్రారంభించింది 1992వ సంవత్సరంలో బ్రెజిల్‌లోని రియో డి జెనిరోలో పర్యావరణం అభివృద్ధిపై ఐక్యరాజ్య సమితి సదస్సు సందర్భంగా షెడ్యూలు-21లో చేర్చడమయింది. జలం యెక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత, సంరక్షణ గురించి ఎక్కడికక్కడ ప్రజలలో అవగాహనను పెంచడానికి మరియు సాధారణ ప్రజలను ప్రేరేపించడానికి ఐక్యరాజ్యసమితి సాధారణ సభ నిర్ణయం మేరకు ఈ ఉత్సవాన్ని 1993వ సంవత్సరం నుండి ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక సబ్జెక్ట్ పైన ప్రపంచం మొత్తం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఈరోజు ఈ సందర్భంగా ప్రజలకు కూడా ఒక అప్పీలు ఇవ్వడం స్థానిక చెరువులు కాని, సరస్సులు, నదులు, జలాశయాలు, విహార యాత్రలు, జల నిర్వహణ, భద్రతపై వివిధ స్థాయిల్లో సదస్సులు, టి.వి, రేడియో లేదా అంతర్జాలం ద్వారా సందేశాలను వ్యాప్తి పరచడం, పరిశుభ్ర జల ప్రాముఖ్యత, సంరక్షణా చర్యలు, పోటీలు ఆధారంగా విద్య విషయాక ఈవెంట్లు మరియు అనేక కార్యక్రమాలు చేయమని ఒక పిలుపునిచ్చారు. 1993 నుండి అనేక సంవత్సరాలలో ఈ జల దినోత్సవాన్ని ఒక్కొక్క ఈవెంట్ తీసుకొని ప్రజలలోకి తీసుకువెళుతున్నారు.

మొదటి సారిగా 1993వ సంవత్సరంలో నగరాల కోసం జలాలు, 1994లో మన జలవనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత 1995లో మహిళ-జలం, 1996లో దాహార్తి నగరాల కోసం జలం, 1997లో ప్రపంచ జలం సరిపడా ఉందా, 1998లో భూగర్భ జలం-అదృశ్య వనరు, 1999లో ప్రతి ఒక్కరు నదీ దిగువ ప్రవాహంలో జీవిస్తారు, 2000లో 21వ శతాబ్ధం కోసం జలం, 2001లో ఆరోగ్యం కోసం జలం, 2002లో అభివృద్ధి కోసం జలం, 2003లో భవిష్యత్తు కోసం జలం, 2004లో విపత్తుల కోసం జలం, 2005లో జీవితం కోసం జలం 2005-15, 2006లో జలం సంస్కృతి, 2007లో జలం కొరతను అధిగమించడం, 2008లో పారిశుద్ధ్యం, 2009లో ట్రాన్స్ వాటర్స్, 2010లో ఆరోగ్యకరమైన ప్రపంచానికి పరిశుభ్ర జలం, 2011లో నగరాల కోసం జలం-పట్టణ సవాళ్లకు స్పందించడం, 2012లో జలం-ఆహార భద్రత, 2013లో జలం సహకారం, 2014లో జలం-ఇంధనం, 2015లో జలం సుస్థిర అభివృద్ధి 2016లో జలం-ఉద్యోగాలు ఈ సంవత్సరం కోసం అంటే 2017 కోసం జలం-వ్యర్ధ జలం. అంటే జలం అండ్ వ్యర్ధ జలం అనే సబ్జెక్ట్ తీసుకొని ఒక ఇతి వృత్తం కింద ప్రజలలోకి పోవుట కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. అంటే గడచిన అన్నీ సంవత్సరాలు అతి ముఖ్యమైన సమస్యను తీసుకొని ప్రజల్లో ఒక అవేర్‌నెస్ తీసుకువచ్చి తద్వారా నీటి ప్రాముఖ్యతను చెప్పడమే కాకుండా నీటి సమస్యను

ఏవిధంగా ఎదుర్కోవాలో ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు. ఈ సంవత్సరం తీసుకున్న సబ్జెక్ట్‌లో మీరు చూస్తే, జనాభా పెరుగుదల, ముమ్మర పట్టణీకరణ, ఆర్థిక అభివృద్ధి కారణంగా వ్యర్థ జల ఉత్ప పరిణామం మొత్తం మీద కాలుష్యం మోతాదు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతుంది. వ్యర్థ జలం ఒక సమస్యగా తయారవుతుంది. దీనివల్ల చాలా వరకు పొల్యూషన్ రావడం కంటామ్నేషన్ పెరగడం అంతే కాకుండా ఈ నీళ్లు కూడా ఉపయోగపడకుండా, నిరుపయోగంగా ఒకమాటలో చెప్పాలంటే నెగిటివ్‌గా పనిచేసే పరిస్థితి వస్తుంది. అందుకే ఈ సంవత్సరం తీసుకున్న దాంట్లో చూస్తే అనేక శుద్ధి ప్రక్రియలు నిర్వహణా వ్యవస్థలు వృద్ధి చెందుతున్న నగరాల్లోని నీటి కొరతను తీర్చడానికి వ్యర్థ జలాన్ని వినియోగించడానికి వీలు కలుగుతుంది. దానిపైనే సుస్థిర వ్యవసాయం, ఇంధన ఉత్పత్తిని పెంచి పారిశ్రామిక అభివృద్ధికి మద్దతునిస్తుంది.

ఇంకొక ప్రక్క అధ్యక్షా 2030 నాటికి 50శాతం అధనంగా నీటి అవసరం పెరిగే అవకాశం ఉంది. ఏదైతే వేస్ట్ వాటర్ ఉందో ఆ వాటర్‌ను సరిగా ట్రీట్ చేస్తే తప్ప.. అనేక సమస్యలు వస్తాయనేది ప్రపంచం మొత్తం, అందరూ కూడా చెబుతున్న విషయం. అయితే దీనిని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే దాంట్లో చాలా దేశాలు వెనుకబడి ఉన్నాయి. మన దేశం అయితే ఇంకా చాలా వెనుకబడిపోయే పరిస్థితికి వచ్చాం. ప్రపంచం మొత్తం ఒక్కసారి చూస్తే, అభివృద్ధి చెందుతున్న దేశాలు పరిశ్రమలకు నాలుగు నుండి పన్నెండు శాతం వాడుతున్నారు. అదే ఐరోపా ఉత్తర అమెరికా చూస్తే, 50 శాతం వాడుతున్నారు. రాబోయే 10-20 సంవత్సరాలో ఇంకా ఇది అయిదు రెట్లు పెరుగుతుందని ఒక అంచనా వేసే పరిస్థితికి వచ్చింది. అందుకనే అధ్యక్షా మనందరం ఈరోజు ఈ అసెంబ్లీలో ఆలోచించాల్సింది ఏ విధంగా మనకుండే నీటి సద్వినియోగం చేసుకోవాలి అని ఆలోచించాలి. అంతేకాకుండా ఏ విధంగా వేస్ట్ వాటరును కూడా సద్వినియోగం చేసుకోవాలో ట్రీట్‌మెంట్ ఇచ్చి ఎక్కడా పొల్యూషన్ లేకుండా చేయాలనో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. భగవంతుడు మనకు వర్షపు నీటిని ఇచ్చారు. ఆ వర్షపు నీటిని మనం ఎలా సద్వినియోగం చేసుకోవడంలో మనం ఫెయిల్ అవుతున్నాం. ఇంకొక ప్రక్కన చూస్తే ఏదైతే వేస్ట్ వాటర్ ఉంటుందో అది ప్రపంచం అంతా ఉంటుంది, పరిశ్రమలు ద్వారా వస్తుంది, మనం ప్రతి నిత్యం మన అవసరాలకు వాడే నీరంతా వేస్ట్ వాటర్ కింద వస్తాయి. కానీ ఈరోజు కొన్ని కొన్ని దేశాలు ఈ వాటర్‌ను కన్వర్ట్ చేస్తున్నారు. సింగపూర్‌లో అయితే వేస్ట్ వాటర్‌ను ట్రీట్ చేసి న్యూ వాటర్ అనే పేరుపెట్టి ఆ వాటర్‌నే తాగే పరిస్థితి వస్తుంది. ప్రధానమంత్రే త్రాగి ప్రోత్సహించారు. అంటే ఈరోజు వాళ్లు అంత అడ్వాన్స్‌గా వెళ్లినప్పుడు మన దగ్గర ఉండే వాటర్‌ను కూడా మనం ట్రీట్‌మెంట్ ఇచ్చి ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. అందుకనే అధ్యక్షా మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ఈ రోజు సాగునీరు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు కావల్సిన నీరు ఇవ్వాలనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభిమతం.

**11.30AM.**

దీనికోసం, 7 మిషన్లలో ఒక ప్రాథమిక రంగమిషన్ అనేది జల వనరుల సంరక్షణ. జల సంరక్షణ మిషన్‌ను సబ్ మిషన్‌గా మనం పెట్టుకున్నాం. అదేవిధంగా మన రాష్ట్రంలోని వనరులను చూస్తే, అనంతపురంలో 496.6 మిల్లీమీటర్ల వర్షపాతం తక్కువ పడుతుంది. అదేమారుగా ఉత్తర కోస్తా జిల్లాలలో 1217 మిల్లీమీటర్ల వర్షపాతం పడుతుంది. Average న చూస్తే 966 మిల్లీమీటర్ల వర్షపాతం మన రాష్ట్రంలో పడుతుంది. అదే సమయంలో వర్షపాతం కూడా erratic గా రావడం, ఒక సంవత్సరం పడడం, కొన్ని ప్రాంతాల్లో పడడం, కొన్ని ప్రాంతాల్లో కరవు రావడం, ఇలాంటి సమస్యలున్నాయి. మన రాష్ట్రానికి ఒక్క మాటలో చెప్పాలంటే వారసత్వంగా వస్తున్న సమస్య కరవు.

ఇంకోపక్కన చూస్తే తుపాన్. దీనిని అధిగమించడం కోసం మనం నీటిపైన ఎక్కువ శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది. మొత్తం రాష్ట్రంలో కల్లా చూస్తే 402.70 లక్షల ఎకరాల విస్తీర్ణం మనకు ఉంది. మొత్తం సాగు విస్తీర్ణం 199.04 లక్షల ఎకరాలు. కల్పించిన సాగునీటి సామర్థ్యం 104 లక్షల ఎకరాలు. ఇంకా సాగుచేయదగిన విస్తీర్ణం 95.48 లక్షల ఎకరాలు. కొనసాగుతున్న ప్రాజెక్టులు గనుక పూర్తి చేస్తే ఇంకొక 26.05 లక్షల ఎకరాలకు అదనంగా మనం ఆయకట్టును తీసుకొచ్చే అవకాశం ఉంది.

ఇది కాకుండా, రాష్ట్రంలో 40 మధ్యతరహా చిన్న నదులు ఆంధ్రప్రదేశ్‌కు వరప్రసాదంగా ఉన్నాయి. అందులో గోదావరి, కృష్ణ, పెన్నా ఇవన్నీ కూడా ప్రధానమైన నదులు. 40 నదులకు గాను 15 నదులు ఇతర రాష్ట్రాలకు కూడా సంబంధముంది. ఇంటర్ స్టేట్‌కు ఉన్నాయి. గోదావరిలో 2,916 టిఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. అలాంటి జల వనరులు మన దగ్గర ఉన్నాయి. దానిని కూడా సమృద్ధిగా, సమర్థవంతంగా మనం ఉపయోగించుకోలేకపోతున్నాం.

ఇంకోవైపు చూస్తే, ప్రాజెక్టులపైన 2004-09 గాని, 2009-14వరకు గాని మీరు ఒకసారి ఆలోచిస్తే, మొత్తం ప్రాధాన్యత మిస్ అయ్యారు. ప్రాజెక్టులు ప్రారంభించారు, ఏ ప్రాజెక్టునూ పూర్తి చేయకుండా, ఏవైతే నిధులు పెట్టామో, ఆ నిధులు వల్ల ఫలితాలు రాని పరిస్థితి ఉంది. అందుకనే మీరు చూస్తే, 2004వ సంవత్సరపు ఎస్టిమేట్ ప్రకారం రూ.20,982 కోట్లు అయితే, 2014కు రూ.81,195 కోట్లు. ఏవైతే on going projects ఉన్నాయో, ఆ ప్రకారంగా ప్రాజెక్టుల వ్యయంలో పెరుగుదల వచ్చింది. అందుకే ఈ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన విధానంలో, ప్రాధాన్యతా క్రమంలో తీసుకున్నాం.

(1)బిఆర్ఆర్ వంశధార ప్రాజెక్టు (స్టేజ్-2, ఫేజ్-2),

(2)తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు,

(3)పోలవరం సాగునీటి ప్రాజెక్టు,

(4) పట్టిసీమ ఎత్తిపోతల పథకం,

(5) పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు,

(6) గుండ్లకమ్మ రిజర్వాయర్,

(7) జిఎన్ఎస్ఎస్ఎస్ ఫేజ్-1 - ఫేజ్-2,

(8) హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్-1 - ఫేజ్-2,

(9) పురుషోత్తపట్టణం ఎత్తిపోతల సాగునీటి పథకం,

(10) చింతలపూడి ఎత్తిపోతల సాగునీటి పథకం.

మొత్తం 10 ప్రాజెక్టులు మొదటి ఫేజ్‌లో ప్రాధాన్యతా క్రమంలో తీసుకున్నాం. ఈ సంవత్సరం ఒకసారి చూస్తే 26.70 శాతం రెయిన్ ఫాల్ తక్కువ పడింది. అయితే ఖరీఫ్, రబీలో ఒకసారి చూస్తే 101.53 లక్షల ఎకరాలకు సాగునీరును ఇవ్వగలిగాం. ఇది ఒక చరిత్ర. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు బల్లలను చరిచారు.) అంతేకాకుండా ఇంత తక్కువ వర్షపాతం పడిన సంవత్సరంలో 14 శాతం గ్రోత్ రేటు వచ్చిందంటే భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ తప్ప, ఏ రాష్ట్రమూ సాధించలేదు. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు.) Water management గాని, ఇంకోపక్కన పంటల మార్పిడి గాని, ఏం చేయాలో అవన్నీ చేశాం. దానివల్ల మనకు చాలా ఫలితాలు వచ్చాయి.

అదేమారిగా, 2015-16లో ఇది ఒక ప్రయోగం, 69 టిఎంసీల నీటిని మాత్రం గోదావరి డెల్టాకు ఉపయోగించాం. 8,69,141 ఎకరాల ఆయకట్టుకు ఇచ్చాం. తక్కువ నీళ్లు, ఎక్కువ దిగుబడి వచ్చింది. ఎకరా ఒక్కింటికి 42 నుండి 45 బస్తాల వరకూ వచ్చింది. మామూలుగా అయితే 100 టిఎంసీల నీళ్లు వాడతాం. అలాంటిది 69 టిఎంసీల నీళ్లే వాడాం. దీనిపైన కేంద్రప్రభుత్వం అధ్యయనం చేసిన తర్వాత ఃజల వనరుల గరిష్ట, సమర్థ వినియోగంః కింద ఆంధ్రప్రదేశ్‌కు సిబిఐపి అవార్డును జల వనరుల శాఖకు ఇచ్చారు. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు.) అంటే తక్కువ నీళ్లను మనం ఏవిధంగా ఉపయోగించుకున్నామో, ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

ఈరోజు వంశధార ప్రాజెక్టు (స్టేజ్-2, ఫేజ్-2)ః ఇక్కడ అనేక కారణాలు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఎన్ని అవకతవకలు జరగాలనో అక్కడ అన్ని అవకతవకలూ జరిగాయి. దానివల్ల ప్రజలు రెచ్చిపోయి, అభద్రతా భావంతో మాకు ప్రాజెక్టులు అవసరం లేదు, ఇక్కడికి ఎవరూ రావల్సిన పని లేదు, మాకు అన్యాయం చేశారని గొడవలు చేసిన పరిస్థితికి వచ్చారు. ప్రాజెక్టు పూర్తిగా నిలిచిపోయింది. ఇటీవల ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే **R&R package** కింద అందర్నీ మెప్పించి, రూ.421 కోట్లు మంజూరు చేసి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కార

మార్గం చూపించి, ప్రాజెక్టును fast track లో పెట్టాము. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు.) అన్ని ప్యాకేజీల్లో కూడా పనులు జరుగుతున్నాయి. 2017, డిసెంబరు నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంది. దీని ద్వారా నీళ్లు ఇస్తాం. అదేవిధంగా ఎక్కువ వర్షపాతం ఉండే శ్రీకాకుళం జిల్లాలో, పై నుంచి నీళ్లు ఎక్కువగా వచ్చే శ్రీకాకుళం జిల్లా, తక్కువ అభివృద్ధిలో ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తి చేసి, జల వనరులను గాని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే అక్కడ ప్రగతి సాధించే అవకాశం ఉంటుంది.

ఇంకో పక్కన తోటపల్లి. ఇది కూడా మీరు చూస్తే, లక్ష ఎకరాలకు కొత్త ఆయకట్టును ఇచ్చాం. దీనికి ఆరోజు ఫౌండేషన్ నేనే వేశాను. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టు. మిగులు జలాలు ఉండే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు 10 సంవత్సరాలు అయినా పూర్తి కాకపోతే, ఈ సంవత్సరం పూర్తయి 64,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం, 12,215 ఎకరాల అదనపు ఆయకట్టును ఇవ్వడం, అదేవిధంగా 444 చెరువులకు కూడా నీళ్లిచ్చే కార్యక్రమాలు తీసుకున్నాం. అదేమారిగా...

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాయింట్ రూల్ బుక్‌ను చూపిస్తూ, పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబుతానని, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

**పోలవరం సాగునీటి ప్రాజెక్టు:** 7 మండలాలు మనకు వచ్చాయి. ఈరోజు అంతర్జాతీయ...

(గౌరవ సభాపతి, ప్రతిపక్ష నాయకునికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడంతో ప్రతిపక్ష సభ్యులంతా పోడియం వద్దకు వచ్చి, పాయింట్ ఆఫ్ ఆర్డరు చెబుతారని, మా నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

వాళ్లకు ఇచ్చిన నోట్‌లో ఉండే విషయాలే చెబుతున్నాను. అందరికీ ఇదే నోట్ సర్క్యులేట్ చేశాం.

**మిస్టర్ స్పీకర్:** (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి..

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులలో శ్రీ బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ అధ్యక్షా, వాటర్ గురించి చెప్పమనండి అని, నీటి సంరక్షణ గురించి మాట్లాడమని చెప్పండని అన్నారు)

**శ్రీ నారా చంద్రబాబునాయుడు:** ఇవి వాటరేనయ్యా, వాటర్ గురించే ఇవి. రెండు నిమిషాలకొకసారి పోడియం దగ్గరకు వెళ్లడం కరెక్టు కాదు అధ్యక్షా.

**MR SPEAKER:** Please listen.. (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)

**శ్రీ నారా చంద్రబాబునాయుడుః** సాగునీరు కిందనే, ప్రాజెక్టుల కిందనే మాట్లాడుతున్నాం.

**మిస్టర్ స్పీకర్ః** (పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)దయచేసి కూర్చోండి..

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

సభా నాయకుడి గారి స్టేట్‌మెంట్ అయిపోయిన తర్వాత మీరు మాట్లాడుదురుగాని. మీరు తర్వాత మాట్లాడవచ్చు. మీరు తర్వాత మాట్లాడుదురుగాని. దయచేసి కూర్చోండి..

**11.40am**

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దకు చేరుకున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః** ఈరోజు అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుని, 7 మండలాలని, తెలంగాణలో ఉండే మండలాలు, ఆరోజు Government of India, ఒక జీవో ద్వారా ఈ 7 మండలాలని మనకు అప్పజెప్పారు.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'సత్యదూరం సార్, సత్యదూరం అవన్నీ', 'సార్ మాకు రెండు నిమిషాలు అవకాశమివ్వండి సార్' అని గౌరవ సభాపతితో అన్నారు)

**మిస్టర్ స్పీకర్ ః** దయచేసి కూర్చోండి. మీరుకూడా మట్లాడుదురుగానీ. మీకు అవకాశం వస్తుంది.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ అని అన్నారు.)

సభానాయకుడు మాట్లాడేటప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏముంటుందండి. దయచేసి కూర్చోండి.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'Sir, point of order sir, మా నాయకుడికి అవకాశమివ్వండి' సర్ అని అన్నారు.)

నో. వారి తరువాత మాట్లాడుదురు గానీ, దయచేసి కూర్చోండి.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'జలదినోత్సవం గురించి మాట్లాడమనండి సర్. ఆయన ఎక్కడెక్కడ రాళ్ళేశారో అవన్నీ ఎందుకు' అని గౌరవ సభాపతితో అన్నారు)

**శ్రీ నారా చంద్రబాబునాయుడు:** నేను, ఇక్కడ వాటర్‌కు సంబంధించి irrelevant విషయాలు మాట్లాడడం లేదు. ఈరోజు ప్రపంచం అంతా కూడా, జలదినోత్సవం పైనే మాట్లాడుతున్నారు.

(వెల్ మరియు పోడియం నందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగుతోంది)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్. కూర్చోండి. వారేం మాట్లాడాలో కూడా మీరు చెప్తే ఎలాగండీ. Leader of the House ఏమి మాట్లాడాలో కూడా మీరు చెప్తారేంటి. దయచేసి కూర్చోండి.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'నీటి సంరక్షణ గురించి, ప్రపంచ జలదినోత్సవం గురించి చెప్పమనండి సార్' అని అన్నారు)

అంటే, మీరు చెప్తారా, వారేమి మాట్లాడాలో. ఏమండీ, వారు మాట్లాడేది మీరు చెప్తారా? మీరు చెప్పినట్లు మాట్లాడాలా, వారు. దయచేసి కూర్చోండి.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు :** నీటి విషయాలే మాట్లాడుతున్నాం. జల పరిరక్షణ, జలాన్ని సంరక్షించడం, ప్రోత్సహించడం. అధ్యక్షా, నేను out of the way గానీ, deviation గానీ ఎక్కడా లేదు. సభా సాంప్రదాయాల ప్రకారం, ఏదైతే జల సంరక్షణ చేయాలో, ఈ ప్రభుత్వం, ఏం చేశాం, భవిష్యత్తులో ఏమి చేయబోతున్నామో చెప్తున్నాను. ఆవిషయమే ప్రపంచం మొత్తం సెలబ్రేట్ చేసుకున్నారు. కొన్ని కొన్ని దగ్గర్లయితే, ఎమ్మెల్యేలకేదైనా కొంత ఆలోచన ఉంటే, నీళ్ళ గురించి మాట్లాడడం కాదు. ఒక చెరువు దగ్గరకు పోయి వీళ్ళు కూడా సంఘీభావాన్ని తెలియజేస్తే ఆదర్శంగా ఉంటారు. అట్లా కాకుండా అడ్డుపడాలని ప్రయత్నం చేస్తే ఇది మంచిది కాదు.

(వెల్ మరియు పోడియంనందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగుతోంది)

**MR.SPEAKER:** Please go back.

**SRI NARA CHANDRABABU NAIDU:** I am very clear. ఈరోజు నేనేమి మాట్లాడుతున్నా, నీటి విషయాలు, ఏమేమి చేశాం, ఏమేమి పూర్తవుతున్నాయి, ఎక్కడ అవశ్యకత ఉంది ఆ విషయాలే మాట్లాడుతున్నాను. మీకు సబ్జెక్టు అర్థం కాకపోతే ఎవరేమి చేయాలండి? లేకపోతే, సబ్జెక్టు అంతా ప్రజల్లోకిపోతే, మీరు భరించలేకపోతే ఎవరేమి చేయాలి?

(వెల్ మరియు పోడియంనందున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు అబద్ధాల ప్రభుత్వం సార్ అని అన్నారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. వారిని మాట్లాడనివ్వండి. తరువాత మీరు మాట్లాడండి.

(ఈ దశలో వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు ఒక్కసారిగా 'రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి', 'రైతు వ్యతిరేక విధానం నశించాలి' అంటూ బిగ్గరగా నినాదాలు చేయనారంభించారు)

Please go back.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు :** అధ్యక్షా, ఈరోజు పోలవరం ప్రాజెక్టును ఫాస్ట్‌ట్రాక్‌లో పెట్టాం. National Project గా Government of India దీనిని announce చేయడం, అదేవిధంగా ఈ ప్రాజెక్టులో మీరు చూస్తే, నాబార్డు ఫండింగ్ ఇవ్వడం. వీటన్నింటివల్ల మనం కూడా ప్రపంచంలో ఉండే బెస్ట్ కంపెనీస్ అన్నీ మనం తీసుకువచ్చి వర్క్ కూడా చేస్తున్నారు. Power of Germany, ఇంకొకపక్క Diaphragm Wall నిర్మాణం వాళ్ళు చేయడం, fabrication of gates కూడా ప్రారంభమయింది. Spill way, concrete కూడా ప్రారంభమయింది. ఈ పనులన్నీ పూర్తయితే, 2018 నాటికి కుడి, ఎడమ కాలువల ద్వారా, గ్రావిటీ ద్వారా అటు విశాఖపట్నం, ఇటు కృష్ణా నది, ఇంకా అవసరమయితే నాగార్జునసాగర్ రైట్, లెఫ్ట్ కెనాల్స్‌కు కూడా నీళ్ళిచ్చే అవకాశం వస్తుంది.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యులచే 'రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి', 'రైతు వ్యతిరేక విధానం నశించాలి' నినాదాలు కొనసాగింపు)

అదేమాదిరిగా, తక్కువ డబ్బులతో ఈరోజు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే ఎక్కడా జరగని విధంగా సంవత్సరంలో పూర్తి చేశాం. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) అది పూర్తి చేశాం కాబట్టి, వీళ్ళకి కంపరం పుడుతోంది. చేసిన పనులు చెప్పి ప్రజల్లో స్ఫూర్తి తేవడం మా బాధ్యత.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

అదేమాదిరిగా, 8 సంవత్సరాల నుండి కోర్టులో పెండింగ్ ఉండే, ల్యాండ్ land acquisition పూర్తి చేశాం. 700 కోట్ల రూపాయలు land acquisitionకు ఇచ్చి, ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిది. అన్ని పంపులు పనిచేస్తున్నాయి.

(సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

పదే, పదే నీళ్ళు చెప్తున్నారు, ఈ నీళ్ళు సముద్రానికి వదిలి పెట్టామని. సముద్రంలోకి ఒక్క టిఎంసి కాదు, ఒక్క బొట్టు కూడా వదిలిపెట్టే సమస్య లేదు. 55.62 టిఎంసి నీళ్ళు కృష్ణా డెల్టాకు ఇచ్చి 13 లక్షల ఎకరాల్లో పంటను కాపాడి, ఒక్కొక్క ఎకరాకు 40 నుండి 50 బస్తాలు ధాన్యం వచ్చింది. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు). అది, మొన్నెతే కారంచేడు రైతు వస్తే, పోయిన సంవత్సరం నీళ్ళు లేవు, ఈ సంవత్సరం నీళ్ళు వచ్చాయి, రెండు సంవత్సరాల పంట ఒకేసారి వచ్చిందని, కారంచేడు రైతాంగం చెప్పే పరిస్థితికి వచ్చారు.

(ఈ దశలో వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు ఒక్కసారిగా 'ఓటుకు నోటు – చంద్రబాబు', 'పట్టిసీమ – కమీషన్ సీమ' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయసాగారు)

వెలిగొండ ప్రాజెక్టు అధ్యక్షా. ఇది కూడా నేనే ప్రారంభించాను. 2018 ఖరీఫ్ నాటికి ఒక టన్నెల్ పూర్తిచేస్తాం. 2018 డిసెంబరు నాటికి పూర్తి ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'పట్టిసీమ – కమీషన్ సీమ', 'పట్టిసీమ – ఒట్టి సీమ' అంటూ పెద్దపెట్టున నినాదాలు కొనసాగించారు)

గుండ్లకమ్మ అధ్యక్షా. 60 వేల ఎకరాలకు నీళ్ళిచ్చాం. 2018 నాటికి అదనంగా 20 వేల ఎకరాలకు నీళ్ళిస్తాం. జిఎన్ఎస్ఎస్ ఫేజ్–1, ఫేజ్–2. ఈరోజు దీనిపైన 5000 క్యూసెక్కుల నీళ్ళు తీసుకురావడానికి అవుకు రిజర్వాయరు బైపాస్ ఉంటే, ఆ టన్నెలు కూడా రికార్డుస్థాయిలో పూర్తి చేశాం. రాబోయే సంవత్సరంలో గండికోటకు 15000 క్యూసెక్కుల వాటర్ తీసుకుపోయే సామర్థ్యాన్ని కల్పించామని నేను మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, గండికోటలో land acquisition కి ఇచ్చి 479 కోట్ల రూపాయలు land acquisition పూర్తి చేయించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మొదటిగా గండికోటలో 7 టిఎంసిల నీళ్ళు పెట్టాం. ఇది కాకుండా పులివెందులకు కూడా 0.34 టిఎంసి నీళ్ళు ఇచ్చాం. దీనివల్ల 18000 ఎకరాల్లో బత్తాయి, అరటి తోటలు కాపాడాం. రూ.354 కోట్ల రూపాయల విలువ కలిగిన పంటని పులివెందుల్లో కాపాడాం. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు 'అవినీతి బాబు – అబద్దాలబాబు' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయసాగారు)

ఈ సంవత్సరం వర్షాలు లేకపోయినా, ఈరోజు ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం చేశాం. అదేమాదిరిగా, జిఎన్ఎస్ఎస్ ఫేజ్–1, ఫేజ్–2. ఈరోజు చూస్తే,37.32 టిఎంసీల నీళ్ళు ఈరోజు మనం అక్కడ ఇవ్వగలిగాం.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు 'పట్టిసీమ – కమీషన్ సీమ', 'పట్టిసీమ – ఒట్టి సీమ' అంటూ పెద్దపెట్టున నినాదాలు కొనసాగించారు)

**మిస్టర్ స్పీకర్ :** ఇది చాలా అన్యాయమండి. ప్లీజ్. దయచేసి కూర్చోండి.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు :** ఈరోజు తుంగభద్రలో నీళ్ళు రాకపోయినా,కె.సి. కెనాల్ గానీ, ఎస్ఆర్‌బిసి గానీ, తెలుగుగంగ గానీ అన్ని ప్రాజెక్టులకు నీళ్ళివ్వగలిగాం. నీళ్ళిచ్చి పూర్తిగా అక్కడి పంటల్ని కాపాడగలిగాం. రెండవ ప్రక్కన, జీడిపల్లికి నీళ్ళు తీసుకువచ్చాం. పిఎబిఆర్ కు నీళ్ళిచ్చాం. మొన్ననే గొల్లపల్లి పూర్తి చేసి అక్కడా నీళ్ళిచ్చాం. తొందరలోనే చర్లోపల్లిని పూర్తి చేస్తున్నాం. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు 'రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేయసాగారు)

అక్కడి నుంచి మడకశిర, ఇంకొక పక్క చిత్తూరులో కుప్పం, చిత్తూరు టౌనుకు కూడా ఈ సంవత్సరమే నీళ్ళివ్వడానికి దృఢసంకల్పంతో ఉన్నాం. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు 'ఎట్టిసీమ – కమీషన్ సీమ', 'పట్టిసీమ – ఒట్టి సీమ' అంటూ పెద్దపెట్టున నినాదాలు కొనసాగించారు)

ఇంకొక పక్క 'మల్యాల', ఇది హంద్రీనీవాకు నీళ్ళిస్తుంది. కానీ, ఒక్కొక్కసారి ఒక లెవల్, పోతిరెడ్డిపాడులో లెవల్ తగ్గినప్పుడు, ఇంకొకపక్కన 'మల్యాల' వాడతాం. మల్యాలలో కూడా నీళ్ళు తగ్గినప్పుడు, ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పెట్టాం. దీనివల్ల interoperability వస్తుంది. కె.సి.కెనాల్‌కి, తెలుగు గంగకి, హంద్రీనీవాకు, గాలేరు నగిరికి ఒక interoperability వస్తుంది. ఇది రాయలసీమకి ఒక సంజీవని మాదిరిగా పనిచేస్తుంది. అన్ని జిల్లాలకు నీళ్ళిచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ సంవత్సరం 140 టిఎంసి నీళ్ళు రాయలసీమలోని నాలుగు జిల్లాలకి ఇచ్చి చరిత్ర సృష్టించిన ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకొక పక్కన పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం. ఇది, ఈస్ట్ గోదావరి జిల్లాకు, విశాఖపట్నం జిల్లాకు అనేక ప్రయోజనాలనిస్తుంది. ఈ సంవత్సరంలో పూర్తి చేస్తాం. ఏలేరుకు నీళ్ళు తీసుకుపోయి, ఆ రిజర్వాయరు నింపుతాం. అక్కడి నుండి విశాఖపట్నంకు తాగడానికి, ఇండస్ట్రీకి ఏలేరు ఆయకట్టుకు నీళ్ళిచ్చే బాధ్యత కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్. 4,80,000 ఎకరాలకు నీళ్ళిస్తాం. 2018 జూన్ నాటికి ఇది పూర్తి చేస్తాం. దీనివల్ల వెస్ట్ గోదావరి మెట్ట ప్రాంతాల్లో, కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతాలు, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు ఆయకట్టు అభివృద్ధి చేసే అవకాశమొస్తుంది. ఈ నీళ్ళు కూడా తొందరలో వస్తాయని తెలియజేస్తున్నాను. డెల్టాలు గానీ, నాగార్జున సాగర్ గానీ ఆధునీకరణ చేశాం. ఈరోజు మీరు చూస్తే, గోదావరి, కృష్ణా, పెన్నా డెల్టాల ఆధునీకరణ చేస్తున్నాం. దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం. గడచిన రెండున్నర సంవత్సరాల్లో ఎక్కడా ఖర్చు పెట్టని విధంగా, రూ.21633 కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక ప్రభుత్వం.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం' అంటూ ఒక్కసారిగా నినాదాలని మార్చి, అతి బిగ్గరగా చేస్తున్న నినాదాల హోరుతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఇది కాకుండా, పోతిరెడ్డి పాడు. ఈ సంవత్సరం పెద్ద ఎత్తున నీళ్ళు విడుదల చేశాం.

**11.50 am**

(పోడియంలో, వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులచే సభ గందరగోళ పరిస్థితి ఏర్పడింది)

అదే మాదిరిగా తుంగభద్ర డ్యాంలో నీళ్లు లేకపోతే ఎల్ఎల్‌సికి, కే.సి.కెనాల్‌కు నీరు ఇచ్చాం. ఇవన్నీ కూడా పూర్తి చేశాం. ఇది కాకుండా నదుల అనుసంధానం తీసుకున్నాం.

(సభ గందరగోళం మధ్య ముఖ్యమంత్రి గారి ప్రసంగం సాగింది)

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి పవిత్ర సంగమం దగ్గర నీళ్లు తెచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

రాబోయే రోజుల్లో మళ్లీ గోదావరి, పెన్నా నదులను అనుసంధానం చేయబోతున్నాం. వాటిని అనుసంధానం చేస్తే కొన్ని నీళ్లు రాకపోయినా ఆదుకొనే పరిస్థితి తీసుకొస్తున్నాం.

(అంతరాయం కొనసాగింపు)

వంశధార, నాగావళి, చంపావతి నదులను కూడా అనుసంధానం చేస్తున్నాం. ఇవి కాకుండా నీటి సంరక్షణ క్రింద నీరు–ప్రగతి, నీరు–చెట్టుని తీసుకొచ్చాం. ఈ కార్యక్రమాలలో చెరువుల పూడిక తీస్తున్నాం. చెరువుల వద్ద జలపాతాలు అభివృద్ధి చేస్తున్నాం. చెరువు కట్లను పటిష్ట పరుస్తున్నాం. తూములను పునర్నిర్మాణం చేస్తున్నాం. పెద్దఎత్తున చెక్ డ్యాంలను కడుతున్నాం. ఊట చెరువుల నిర్మాణం, సాగు గుంటల నిర్మాణం చేస్తున్నాం.

గడిచిన రెండు సంవత్సరాలలో 46.44 కోట్ల క్యూసెక్స్ మట్టి పనులు చేశాం. మూడు కోట్ల పన్నెండు లక్షల క్యూసెక్స్ చెరువు గట్ల పనులు చేశాం.

(పోడియంలో, వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు 'అబద్ధాల పుట్ట, చంద్రబాబు దిట్ట', 'పట్టిసీమ కమీషన్ల సీమ', 'పట్టిసీమ వట్టిసీమ' అని పదే పదే నినాదాలు చేయసాగారు)

447 షట్టర్స్‌ను మరమత్తులు చేశాం. ఇంకో పక్క 1147 చెక్ డ్యాములు కట్టాం. దీనివల్ల 17 టీఎంసీ నీళ్లు నిలబెట్ట గలిగాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 2,84,134 ఫారంపాండ్స్ నిర్మించి చరిత్ర సృష్టించింది తెలుగుదేశం ప్రభుత్వం అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నేను ఒకసారి అప్పీల్ చేస్తున్నాను అధ్యక్షా. ప్రతిరోజూ ఈ సభలో చూస్తున్నాం. ముఖ్యమంత్రి, సభా నాయకుడు అంటే గౌరవం లేదు, రౌడీయిజంపై వాళ్లకు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) నమ్మకం. దయచేసి కూర్చోమనండి అధ్యక్షా. వాళ్లకు అవకాశం ఇవ్వండి. మీరు వారికి ఎక్కువ అవకాశం ఇస్తున్నారు, ఇవ్వండి. కానీ నేను మిమ్మలను కోరేది సభను ఆర్డర్‌లో పెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది అధ్యక్షా.

ఈరోజు అతి ముఖ్యమైన సమస్య ఇది. ప్రపంచం మొత్తం చర్చించుకొనే సమస్య. అలాంటి ముఖ్యమైన సమస్యను కనీసం జల దినోత్సవాన్ని కూడా జరుపుకోలేని పరిస్థితులలో వీరు ఉన్నారంటే వీళ్లకు ఏమి చెప్పాలి అధ్యక్షా. నేను మీ ద్వారా వారిని అప్పీల్ చేస్తున్నాను. వాళ్ల నాయకుడిని అప్పీల్ చేస్తున్నాను. దయచేసి సీట్లో కూర్చోండి. మీ వర్షన్ చెప్పండి. ప్రజలు నిర్ణయిస్తారు. మీది ఎలాంటి పార్టీ అంటే, మీ చరిత్ర.. మీరు మాట్లాడేందుకు అర్హత ఏముందయ్య మమ్మలను గురించి. దయచేసి ఎవరి సీట్లో వారు కూర్చోండి. నేను continue చేయాలి.

**MR.SPEAKER:** Jagan Mohan Reddy garu, call your Members back. దయచేసి సీట్లో కూర్చోమని చెప్పండి. ప్లీజ్, మీ మెంబర్స్‌ను వెనక్కు పిలవండి.

(తమ నాయకుడు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం వస్తుంది. వారు మాట్లాడిన తరువాత మాట్లాడుదురు. Go back to your seats. మీ అవకాశం కాదనడం లేదు, వారు మాట్లాడిన తరవాత మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

Leader of the House ను మాట్లాడనీయండి.

('ఇప్పటిదాకా మాట్లాడారు కదా సార్' అని పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వర రావు అన్నారు)

ఎంతసేపు మాట్లాడాలో చెప్పేది మీరా! వారిని మాట్లాడనీయండి. ఎంతసేపు మాట్లాడాలో మీరే చెప్పలా!

Leader of the House ను మాట్లాడనియ్యరు. మీరు మాట్లాడాలా! కరెక్ట్ కాదు కదా!

('మా నాయకుడు మాట్లాడానికి రెండు నిమిషాలు మైక్ ఇవ్వండి' అని వెల్‌లో, పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

వారిని కంప్లీట్ చేయనీయండి, తరువాత మీరు మాట్లాడొచ్చు. జగన్మోహన్ రెడ్డి గారు మీవాళ్లను కూర్చోమనండి.

('పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్' అని వెల్‌లోనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు)

స్టేట్‌మెంట్‌పై ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డరండీ! స్టేట్‌మెంట్ మీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు.

(అంతరాయం కొనసాగింపు)

రవి కుమార్ గారు..

(ఈ సందర్భంలో ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

Yes, Legislative Affairs Minister.

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి) :** అధ్యక్షా, ఇది ఒక సందర్భంలోనే కాదు, ప్రతిరోజూ క్వశ్చన్‌లో, supplementary questions లో ప్రతిచోట కూడా ఇదే కార్యక్రమాన్ని అగౌరవంగా ప్రవర్తించే ఈ ప్రతిపక్ష నాయకుడికి, సభ్యులకు ఈ సభంటే గౌరవం లేదు. ఒక ముఖ్యమంత్రి గారు Leader of the House ఒక స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు, స్టేట్‌మెంట్ కంప్లీట్ అయ్యేంతవరకు ఉండాల్సిన బాధ్యత ప్రతిపక్షానికి ఉంటుంది. మధ్యలో ఎక్కడా point of order ఉండదు. నేను ఎక్కడా చదువుకోలేదు. మధ్యలో స్టేట్‌మెంట్ ఇచ్చేదానిలో point of order ఉంటుంది.

('రూల్ బుక్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంది' అని వెల్‌లోనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు)

స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) కావాలంటే ఒక క్లారిఫికేషన్‌ను అడగవచ్చు. అది కూడా రూల్‌లో లేదు. క్లారిఫికేషన్‌ను అడిగేది రూల్‌లో లేదు. రూల్ బుక్‌లో ఉన్నదేమంటే, స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు

మధ్యలో ఎవరు కూడా interpret చేయకూడదు. Interruptions ఉండకూడదు. స్టేట్‌మెంట్ ఇచ్చే వరకు కూడా ఉండలేకపోతే..

(అంతరాయం కొనసాగింపు)

ఇది ప్రధానమైన అవసరం. ప్రపంచ వ్యాప్తంగా ఒక Water Day ను జరుపుకుంటున్న శుభ సందర్భంలో ప్రతిపక్షం ఈవిధంగా ప్రవర్తించడం మంచిది కాదు. స్టేట్‌మెంట్‌ను కంప్లీట్ చేయనివ్వండి. స్టేట్‌మెంట్ కంప్లీట్ చేసిన తరువాత మీరు (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) మాట్లాడండి. మాట్లాడిన తరువాత సభ్యులు మాట్లాడతారు. డిస్కషన్ పెడదాం, తరువాత ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తారు. అప్పుడు మీరు ఏమైనా చేస్తే అర్థముంటుంది. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి వీలులేదు, అదేవిధంగా అధికారపక్షం మాట్లాడడానికి వీల్లేదంటే తప్పకుండా నేను యాక్షన్ తీసుకోవాల్సి వస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులచే సభలో తీవ్ర అంతరాయం)

మీరు దానికి answerable ఉంటే ఓకే నాకు అభ్యంతరం లేదు.

**మిస్టర్ స్పీకర్ :** ఇవాళ అతి ముఖ్యమైన అంశం వాటర్. World Water Day నాడు స్టేట్‌మెంట్ ఇస్తామని సభా నాయకుడు చెబితే స్టేట్‌మెంట్ ఇవ్వకుండా అడ్డుపడడం కరెక్ట్ కాదు. వారిని మాట్లాడనివ్వండి. తరువాత మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మాట్లాడుదురు. స్టేట్‌మెంట్‌పై పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదండి. Kindly listen.

**SRI. YANAMANA RAMAKRISHNUDU :** The Rule is very clear, ఏదైనా మీరు చదువుకోవాలి. స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు point of order ఉండదు. అదేవిధంగా Question Hour లో point of order ఉండదు. ఇవన్నీ సిస్టమ్స్. మీరు ఏదైనా చెప్పదలచుకుంటే స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా యాక్చువల్‌గా డిబేట్ ఉండదు.

(సభ గందరగోళం మధ్య ఆర్థిక, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి గారి ప్రసంగం సాగింది)

కానీ ముఖ్యమంత్రి గారు ఉదారభావంతో మేము డిబేట్ చేస్తామంటే మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) డిబేట్ కూడా చేయకుండా పారిపోయే విధానం ఉంది. నేను ఇంకొకటి కూడా మనవి చేస్తున్నాను. మన రూల్‌లో చూస్తే Rule 365; when a Member deliberately causes damage to the property of the House or

the value there off as determined by the Speaker or an Officer, authorised by him shall be recovered from the Member. ఇది ఒక damage property అంటే బల్లో, మైకో, కెమెరో కాదు అధ్యక్షా. Time of the House is property of the House. ఈ టైం మనందరి ప్రాపర్టీ. ఈ ఐదు గంటలు ఏదైతే ఉందో దాదాపు అందరి మెంబర్స్‌కు సంబంధించిన టైం. ఈ టైంను మీరు డ్యామేజ్ చేసినట్లైతే మెంబర్స్ ఎవరైతే వెల్‌లో ఉన్నారో, ఆ మెంబర్స్ అందరి దగ్గర నుంచి కూడా ఈ damage time ఎంత అవుతుందో అంత కూడా వసూలు చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇంతకుముందు నేను చేశాను. ఇంతకు ముందు నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు చేశాం. మైక్ పగులగొడితే మైక్‌కు అయ్యే ఖర్చు రికవరీ చేశాం. ఈనాడు ఈ టైం మనందరిది. మా టైం పాడు చేసి, మీకు ఎలాగ బిహేవియర్ రాదు. మీకందరిదీ disorderly behaviour, మంచి బిహేవియర్ ఎట్లా రాలేదు. అదేవిధంగా public issues మీద మీరు ఎలాగా involve కారు. Public issues మీకు అక్కర లేదు. మీకు కావలసింది గొడవ, టైంను పాడు చేయడం. టైం పాడు చేసింది ఎంతమంది మెంబర్స్ ఉన్నారో వాళ్ల పార్టీ వాళ్లకు టైం కట్టి ఒక కమిటీ వేసి ఆ టైంకు సంబంధించిన డబ్బు కూడా వాళ్ల జీతాల నుంచి వసూలు చేయవల్సిందిగా కోరుతున్నాను.

**MR.SPEAKER :** Vishnu Kumar Raju garu.

**మ.12.00**

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) :** అధ్యక్షా, అతి ముఖ్యమైన రోజు నాడు కూడా....., కామేశ్వర్‌రెడ్డిగారూ ఆపండి సార్ మాట్లాడేటప్పుడు..., మాట్లాడనివ్వండి.., ఏమిటి మీ ఇష్టం వచ్చినట్లు మీరు.., మీ నిరసన తెలియజెయ్యాలంటే different forms ఉన్నాయి. కావాలంటే బయట వచ్చి మాట్లాడుకోవచ్చు. అంతేకానీ, ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు కానీ గౌరవముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు కానీ ఇది కరెక్టు కాదు. కరెక్టు కాదండీ ఏమి చెబుతున్నారు మీరు? అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత వారికి కూడా సమయం ఇస్తామని చెప్పినపుడు ఇంక ఇష్యూ ఏమి ఉంది?

(మా నాయకుడికి మైకు ఇవ్వండి అని వెల్ మరియు పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు ఆందోళన చేయసాగారు)

స్పీకర్‌గారు దయచేసి వారికి కూడా గౌరవముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత వారికి కూడా సమయం ఇవ్వండి..

**మిస్టర్ స్పీకర్‌:** పదే పదే చెప్పానండీ.... పదే పదే చెప్పాను ఇస్తానని...

(అంతరాయం కొనసాగింపు)

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు:** వారు ఇస్తామన్నారు కదా...

( కనీసం అపోజిషన్ లీడర్‌కి 40 నిమిషాలు మైకు కనెక్ట్ చెయ్యండి అయిపోతుంది అని సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు)

**మిస్టర్ స్పీకర్‌:** రాజు గారూ.. వారు మాట్లాడకుండా వారు మాట్లాడాలట ఏమి చెప్పాలి నేను.

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు:** గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత ప్రతిపక్షనేతకి ఇవ్వండి.

(అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్‌:** ఎన్నోసార్లు చెప్పానండీ..

(అంతరాయం కొనసాగింపు)

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు:** ఇస్తామని చెప్పారు...

(40 నిమిషాలు అపోజిషన్ లీడర్‌కి మీరు ఛైర్‌లోంచి ఆ మాట చెప్పండి చాలు ఇష్యూ క్లోజ్ అంతే అని శ్రీ కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ఆందోళన వ్యక్తం చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్‌:** మీరు వినలేదా.. లీడర్ ఆఫ్ ద హౌస్‌ని స్టేట్‌మెంట్ ఇచ్చి మాట్లాడమని చెప్పిన తరువాత, వారు మాట్లాడిన తరువాత అవకాశం వస్తుందని... మరి ఇంకేమి కావాలి..

(టైం ఫిక్స్ చెయ్యమంటున్నాం అని శ్రీ కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, మరియు ఇతర సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ఆందోళన వ్యక్తం చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి వినండి. Legislative Affairs Minister గారు చెప్పారు. స్టేట్‌మెంట్‌మీద కూడా క్లారిఫికేషన్స్ ఉండవని చెప్పారు. అయినా కూడా మాట్లాడడానికి అవకాశం ఇస్తానని చెప్పాను. ఎంతసేపు మాట్లాడతారు? క్లారిఫికేషన్‌కి కొంత టైమ్ ఉంటుంది. టైమ్ లిమిట్ ఉంటుంది. అంతేకానీ మీరు కూర్చోకుండా, సభానాయకుడు మాట్లాడేటప్పుడు అడ్డంపడడం ఎంతవరకూ కరెక్టండీ... విజ్ఞప్తి చేస్తున్నాను. కూర్చోండి. వినండి. తరువాత మాట్లాడుదురుగానీ...

(మా నాయకుడికి మైకు ఇవ్వండి అని వెల్ మరియు పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు ఆందోళన చేయసాగారు)

ప్రతీ దానికి ఒక లిమిటెడ్ టైమ్ ఉంటుందండీ. దయచేసి కూర్చోండి. Please go back to your seats.

(ప్రపంచ జల దినోత్సవంపై ప్రతిపక్షనాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వరా సార్, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చదివారు మేమంతా విన్నామని శ్రీ కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, మరియు ఇతర సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ఆందోళన వ్యక్తం చేయసాగారు)

మీరు వినలేదండీ.. వినండి. మీరు వినకుండా ఏమేమో slogans ఇస్తున్నారు. సబ్జెక్ట్‌కి సంబంధం లేని మాటలు మాట్లాడారు. ఇది కరెక్టు కాదు కదా.

(వాళ్లు 1hour చదివారు కనీసం 30నిమిషాలు మా నాయకుడికి మాట్లాడానికి అవకాశం ఇవ్వండి అనిశ్రీ కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, మరియు ఇతర సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ఆందోళన వ్యక్తం చేయసాగారు)

No discussion. Please go back. మాతో వివాదం సంవాదం కాదు. మీరు దయచేసి కూర్చోండి. వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడుదురు గానీ అని చెప్పాను. ఒక్కసారి కాదు. నేను పదిసార్లు చెప్పాను. నేను ఇరవైసార్లు చెప్పాను.

(మా నాయకుడికి మాట్లాడానికి అవకాశం ఇవ్వండి అనిశ్రీ కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, మరియు ఇతర సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ఆందోళన వ్యక్తం చేయసాగారు)

వారిది కంప్లీట్ కానివ్వండి. వారిని మాట్లాడనివ్వండి.దయచేసి కూర్చోండి.. Please go back..Yes Minister for Legislative Affairs..

(ప్రతిపక్షనాయకుడికి అవకాశం ఇవ్వండి సార్ అనిశ్రీ కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, మరియు ఇతర సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ఆందోళన వ్యక్తం చేయసాగారు)

**శ్రీ యనమల రామకృష్ణుడుః** అధ్యక్షా, ఇంతకుముందు కూడా చెప్పాను. ఇటువంటి పరిస్థితి రోజూ ఎదురవుతుంది. రోజూ కూడా గవర్నమెంట్ బిజినెస్ అవ్వకుండా చేస్తున్నారు. అదేవిధంగా పర్సనల్‌గా మెంబర్స్ యొక్క టైమ్ కూడా వృథా చేస్తున్నారు. అందుకనే ఇంతకుముందు కూడా రెండు రోజుల క్రితం అనుకుంటా, మీకు విన్నవించుకున్నాం. ఎందుచేతంటే ఇటువంటి పరిస్థితులని మనం అరికట్టాలంటే, ఇంతకుముందు ఒకసారి రెడ్‌టేప్ పెట్టాం అధ్యక్షా, రెడ్ టేప్ ఎవరు దాటివస్తే వాళ్లు ఆటోమేటిక్‌గా సస్పెన్షన్ కింద వెళ్లిపోతుంది. అందుచేత అది ఒకటి మీరు రూల్స్‌లో ఇంక్లూడ్ చెయ్యాలి. That is my request.

సెకండ్ వచ్చేటప్పటికీ పార్లమెంటులో రీసెంట్‌గా ఆటోమేటిక్ సస్పెన్షన్ అనేటటువంటిది మన కౌల్ అండ్ షక్దర్‌లో కూడా ఉంది. అది కూడా introduce చెయ్యవలసినటువంటి అవసరం ఉంది.

(ప్రతిపక్షనాయకుడికి అవకాశం ఇవ్వండి సార్ అనిశ్రీ కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, మరియు ఇతర సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ఆందోళన వ్యక్తం చేయసాగారు)

సభ్యుల యొక్క బిహేవియర్ continuousగా ఇట్లా ఉన్నట్లైతే డెఫినెట్‌గా వీళ్ల మీద యాక్షన్ తీసుకోవలసినటువంటి అవసరం ఉంటుంది. అదేవిధంగా మేము మోషన్ కూడా మూవ్ చెయ్యక్కర్లేదు. ఆటోమేటిక్‌గా సభ్యులు ఎవరైతే ఇలా disturb చేసి, disorderly behave చేస్తున్నారో వాళ్ల మీద చర్యలు తీసుకోవలసినటువంటి అవసరం ఉంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మూడవది ఇందాక నేను చెప్పాను. ఈ మెంబర్స్ ఎవరైతే మా టైమ్ అంతా కిల్ చేస్తున్నారో, మాకు రావలసినటువంటి టైమ్ ఏదైతే కిల్ చేస్తున్నారో, ఆ టైమ్ డ్యామేజ్ చేసినందుకు వీళ్ల దగ్గర కూడా డబ్బులు వసూళ్లు చెయ్యాలి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

(కావలసిన డబ్బులు రేవంత్‌రెడ్డిగారు ఇస్తారు, no problem రేవంత్ రెడ్డిద్వారా వస్తాయి మీకు డబ్బులు, ఈ ప్రభుత్వానికి తెలిసింది అంతా ఒకటే దోచుకోవడం, దాచుకోవడం సస్పెన్షన్ చేయడం, అధ్యక్షా, మైకు అని వెల్ మరియు పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు బిగ్గరగా అనసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి మీకు మరి మరి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ సీట్లో మీరు కూర్చోండి. సభా నాయకుడు మాట్లాడిన తరువాత.... సభా నాయకుడు మొదలు పెట్టిన దగ్గర్నుంచి మీరు అడ్డుపడుతున్నారు. సభా నాయకుడిని మాట్లాడనివ్వండి. స్టేట్‌మెంట్ వినండి. తరువాత మీరు మాట్లాడుదురు గానీ, వినకుండా మీరు అడ్డుపడితే because ఇది ముఖ్యమైన అంశం. దీనిమీద అందరూ మాట్లాడే అవకాశం అయితే వస్తుంది. మీరేదో ఇప్పుడే డిక్టేట్ చేసి ఎంత టైమ్ ఇస్తారో చెప్పండి అంటే కరెక్టు కాదు. ఎవరికైనా సరిపడా టైమ్ ఇస్తారు. House time is valuable. ఎంతవరకూ ఇవ్వాలో అంతవరకూ ఇస్తాం కానీ, మీరు డిక్టేట్ చేసే పద్ధతిలా ఉంటే కరెక్టు కాదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మీరు పదే పదే చెప్పినా వినకపోతే చర్యలు తీసుకోవలసి వస్తుంది. అంతదాకా రానివ్వకండి. దయచేసి అంతదాకా రానివ్వద్దు. ప్లీజ్ ప్రతీదానికి హద్దు ఉంది. పరిమితి ఉంది. దయచేసి కూర్చోండి. You are not only wasting your time but also the time of the House and the time of the Members. అచ్చెన్నాయుడుగారూ..

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి):** అధ్యక్షా, పోడియం దగ్గరకి రావడానికి ఏదైనా సందర్భం ఉండాలి. ఏ సందర్భం లేకుండా ఈరోజు జల దినోత్సవం జరుగుతుంటే రాష్ట్రంలో జరిగిన పరిణామాలన్నీ ముఖ్యమంత్రిగారు వివరిస్తుంటే, సందర్భం లేకుండా పోడియం దగ్గరకి వచ్చారు. సందర్భం లేకుండా వచ్చి ఇంత ముఖ్యమైన సబ్జెక్ట్ రాష్ట్ర ప్రజలకి తెలియజేస్తుంటే ఇలా అడ్డుపెట్టడం భావ్యం కాదు. ఇంకా ఎక్కువసేపు మనం spend చెయ్యవలసిన అవసరం కూడా లేదు. ఈరోజు మీరు సీరియస్‌గా యాక్షన్ తీసుకుని సభ నడపాలి అని....

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ, తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)
(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

ఇదొక అలవాటు అయిపోయింది. ప్రతిపక్షనాయకుడు మాట్లాడితేనే వారి సభ్యులు వెళ్లి ఛైర్‌లో కూర్చుంటున్నారు. ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రులు కానీ బి.జె.పి కానీ ఏ ఒక్కరు మాట్లాడినా సరే మాట్లాడకుండా ఇలా objection

చెయ్యడం భావ్యం కాదు. దయ ఉంచి సభా సమయాన్ని మనం పాటించవలసినటువంటి అవసరం ఉంది. ఇప్పటికే చాలా సమయం వృథా చేశారు. ప్రజలు కూడా ఒకసారి చూస్తున్నారు. పోడియం దగ్గరకి వచ్చి ఇంతసేపు వారు నిరసన తెలియజేశారంటే సందర్భం ఏముందో ఒకసారి చెప్పమనండి. ఏ సందర్భం ఉందో చెప్పమనండి. ఈరోజు ఒక మంచి విషయం మీద ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తుంటే దానిని కూడా వీళ్లు **object** చేస్తున్నారంటే వీళ్లని ఏమనాలో అర్థం కావడం లేదు. దయుంచి ఇంక ఎక్కువ సమయం మనం వృథా చెయ్యకుండా వారి మీద యాక్షన్ తీసుకోమని చెప్పి నేను కోరుతున్నాను.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**MR.SPEAKER:** Yes, Minister for Health.

(సార్, సార్ అని పోడియం మరియు వెల్ వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు అంతరాయం కలుగించసాగారు)

**డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు):** అధ్యక్షా, మీ ద్వారా నేను ప్రతిపక్షనాయకునికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ప్రపంచ జల దినోత్సవం.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

దయచేసి వినండి. ఇది ఎవరో ఒక్క ముఖ్యమంత్రిగారికో కాదు, మన ప్రజలందరికీ కావలసింది. దాని మీద ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. స్టేట్‌మెంట్ మీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు. కానీ ఆయన మాట్లాడడానికి అవకాశం ఇచ్చినపుడు కూడా ఇంకేమి కావాలి. స్టేట్‌మెంట్ అయిన తరువాత ఇస్తారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండదు. దయచేసి అధ్యక్షా, నేను ఒకటే కోరుతున్నాను. మనం ఈ సభని రూల్స్ ప్రకారం నడిపించుకోవాలి. కానీ....

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

వినండి. దయచేసి ముఖ్యమంత్రిగారు అవకాశం ఇచ్చారు. మాట్లాడతానన్నారు. మీరు కూడా మాట్లాడుదురు. అసలు సభ జరగనివ్వం అని అనడం న్యాయం కాదు. దయచేసి నేను మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మన ఎవ్వరికీ గౌరవం కాదు. ఈ రాష్ట్ర ప్రజల అవసరాలు... మీరు అనేసరికి... అందరికీ **sentimental** గా ఈ రాష్ట్రం బాగుండాలని కోరుకుంటున్నారు.... అట్లాంటిది ఏది జరగకుండా చెయ్యడం న్యాయం కాదు.... చివరిసారి అడుగుతున్నాను. చర్యలు తీసుకునేముందు దయచేసి వాళ్లు వెళ్లి కూర్చోమని కోరుతున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః** శ్రావణ్‌కుమార్.

**12.10 pm**

(వెల్ మరియు పోడియంను చుట్టు ముట్టిన వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

**శ్రీ తెనాలి శ్రవణ్‌కుమార్ (తాడికొండ (ఎస్సీ)) ః** అధ్యక్షా, ధన్యవాదాలు. గత కొన్ని రోజులు నుంచి అసెంబ్లీలో జరుగుతున్న విధానం చూస్తే ప్రతిపక్షనాయకుడు గారు ఆయన మాట్లాడినప్పుడు మాత్రమే మేమందరం వినాలి. మిగిలినప్పుడూ వారి సభ్యులందరిని వెల్‌లోకి పంపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేము మాట్లాడాలి అనుకున్న అంశాల మీద మాకు అవకాశం రావడం లేదు. దయచేసి చర్య తీసుకోవాలి. ఈరోజు చాలా ముఖ్యమైన దినోత్సవం జలం. జలం గురించి మాట్లాడమంటే ధనం గురించి మాట్లాడతారు. వారికి జలయజ్ఞం ధనయజ్ఞంగా గుర్తోస్తోంది.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు జలయజ్ఞం దోపిడీ కదా అని అన్నారు)

ఈ జలయజ్ఞంని ధనయజ్ఞంగా మార్చి ఈ రాష్ట్రాన్ని నాశనం చేసిన వ్యక్తులు ఈ విషయం గురించి మాట్లాడేందుకు వాళ్లకు నైతికర్హత లేదు. ఏ ప్రాజెక్టు తీసుకున్నా కూడా .. (బెల్) ఇమ్మిడియట్‌గా యాక్షన్ తీసుకోవాలి.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం *** రాజ్యం *** రాజ్యం" అని నినాదాలు చేయసాగారు)

సభ నడుపుతోంది ఎవరూ స్పీకర్‌గారు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కూడా వాళ్లు వెళ్లనప్పుడు మరి ఏమి చేయాలి.. మేము కూడా మా హక్కుల కోసం మేము రావాలా లేదా ఏంటో చెప్పాలి..కచ్చితంగా జలయజ్ఞంని ధనయజ్ఞంగా మార్చిన వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలి. వాళ్లకు అదే గుర్తుకు వస్తుంది.ఎంతసేపు డబ్బు తప్ప మంచి నీరు, ఆనీటియొక్క ఆవశ్యకతను చర్చించి మంచి సలహాలు ఇచ్చే ఆలోచనలు లేని వ్యక్తుల గురించి మనం ఇంతసేపు ఆలోచించడం కరెక్టు కాదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు చర్చ అంటే భయం ఎందుకు అని అన్నారు)

***Expunged as ordered by the Chair

**మిస్టర్ స్పీకర్:** ఓకే.. మీరు దయచేసి వినండి. Again and again, I am requesting you. I am appealing to you. ఇవాళ చాలా ముఖ్యమైన సబ్జెక్టు. వాటర్ మనకే కాదు మొత్తం సమాజానికి సంబంధించిన అంశం. వినండి... సభా నాయకుడు మాట్లాడకుండా..

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అన్నారు)

ఇంకొక సభ్యుడు మాట్లాడటానికి అవకాశం తక్కువ. మీరు అది కూడా గమనించకుండా పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు. తరువాత మీరు మాట్లాడదామంటే టైమ్ ఇస్తానని అన్నాను.

(వెల్‌లోనున్న వైఎస్సార్ పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

అది కూడా కాకుండా ఇప్పుడు మాకు ఎంత టైమ్ ఇస్తారో చెప్పమంటున్నారు. నేను పదే పదే ముందు చెప్పాను. సభా నాయకుడు మాట్లాడిన తరువాత ప్రతిపక్ష నాయకుడుకి టైమ్ వస్తుందని అన్నాను. మీరు వినకుండా మేము చెబితేనే సభ నడుస్తుంది.. ఒప్పుకుంటేనే సభ నడుస్తుందని చెప్పడం కరెక్టు కాదు. దయచేసి కూర్చోండి.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం *** రాజ్యం *** రాజ్యం" అని నినాదాలు చేయసాగారు)

**శ్రీఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం):** అధ్యక్షా, నేను నిన్న కూడా చెప్పాను. ఇది పద్ధతి కాదు. నేను ఈ సభలో రెండు పర్యాయాలు, మూడు పర్యాయాలు కలిపి దగ్గర దగ్గర పదకొండున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 15సంవత్సరాలు అపోజిషన్‌లో ఉన్నాను. రేపటికి, నా రాజకీయ అనుభవం 40సంవత్సరాలు at the helm of affairs, నేను ఎప్పుడూ ఇలాంటివి చూడలేదు. నేను ఒక ముఖ్యమంత్రిగా ఒక స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పాను.

( వైఎస్సార్ సీపీ సభ్యులచే రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అంటూ నినాదాలు చేయసాగారు)

ముఖ్యమంత్రి ఎప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలన్నా ప్రాధాన్యత ఉంటుంది. నేను మీకు లీగల్‌గా నోటీసులు పంపించాను. నోటీసు పంపించి మీకు స్టేట్‌మెంట్ ఇస్తున్నాను. ఆ స్టేట్‌మెంట్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవు.. రిప్లైలు కూడా

***Expunged as ordered by the Chair

అడగటానికి లేవు. ఎప్పుడు అలాంటి క్వశ్చన్‌కూడా లేకపోయిన మీరు ఉదారంగా ముందుకు వచ్చి సిఎం గారి స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత మీకు అవకాశం ఇస్తానని అన్నారు. దానికి కూడా ఒప్పుకోకుండా అడ్డం పడుతున్నారు. దీంట్లో ఏమైన వివాదం ఉందా? ప్రపంచం మొత్తం జల విధానాన్ని జల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. మనం ఏమి చేశాం. ఏమి చేయబోతున్నాం. ప్రజలు ఏమి చేయాలి. చైతన్యం తీసుకురావలసినవసరం ఉంది. వాళ్లను నేను విమర్శించానా? వాళ్ల విషయాలు నేను చెప్పానా? నేను చెప్పింది ప్రభుత్వ విధానం. రాష్ట్ర పరిస్థితులు, ఈ రాష్ట్రానికి కావలసిన అవసరాలు. భవిష్యత్తులో ఈజలాన్ని గురించి ప్రజల్లో ఏవిధంగా చైతన్యం తేవాలి... ప్రతీ ఒక్కరికి నీటి భద్రత ఇవ్వాలంటే ఏమి చేయాలనో ఆ విషయాలను నేను చెప్పాను. దానికి ఏందుకు వీళ్లు అడ్డం పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడకూడదు అంటే ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారు మాట్లాడకపోతే ఎవరు మాట్లాడతారు. ఇది గవర్నమెంట్ బిజినెస్. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనం.

( వెల్‌మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు సత్యదూరం సార్, ఏమిటి సార్, మైకు ఇవ్వండీ సార్ అని అన్నారు)

అలాంటి ప్రభుత్వానికి అడుగడుగున అడ్డుపడటం. వీళ్ల దగ్గర సమాచారం లేదు. ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కూడా లేదు. కాబట్టి అడ్డుపడి సభను హుందాతనంగా నడవనీయకుండా పోతే వీళ్లు కావాలని జయప్రదమయ్యారని అనుకుంటున్నారు. ఇది కరెక్టు కాదు. I am requesting all Members మీ మీ సీట్లలో మీరు కూర్చోండీ.. మీకు అవకాశం అధికారం లేకపోయినా, రూల్ కింద లేకపోయిన అవకాశాలు ఇస్తామని అన్నాం. మీరు అవకాశం తీసుకోండి. మీరు వెర్షన్‌ను చెప్పండి. మీరు వాటర్ మీద oppose చేస్తున్నారా లేదా support చేస్తున్నారో చెప్పండీ. అంతేగానీ, పదే పదే అడ్డు పడటం ఇది మంచి సంప్రదాయం కాదు.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

అందుకే మీ ద్వారా ఇక్కడ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు. క్లారిఫికేషన్ కూడా లేదు అయిన కూడా మీరు ఉదారంగా వచ్చి పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఇస్తారని అన్నారు. మాకు ఏమి అబ్జెక్షన్ లేదు. మీరు అవకాశం ఇవ్వండీ కానీ అనవసరంగా పది మంది వచ్చి అడ్డుపడటం. సభను అడ్డుకోవడం ఇది మంచి సంప్రదాయం కాదు. మీ ప్రతిష్ట పెరగదు ఇంకా మీరు చులకన అవుతారు. దయచేసి అర్థం చేసుకొని సహకరించవలసిందిగా మరొక్కసారి all Members ను విజ్ఞప్తి చేస్తున్నాను.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. ప్లీజ్...ఇవాళ ఒక ముఖ్యమైన రోజు. ఒక ముఖ్యమైన సబ్జెక్టు. ప్రజలందరికీ సంబంధించిన సబ్జెక్టు. దానిపైన మన హౌస్‌లో మాట్లాడటమే ఒక మంచి విషయం. సభానాయకుడిని మాట్లాడనివ్వండి. తరువాత మీరు మాట్లాడుదురుగానీ.. ప్లీజ్ గోబ్యాక్ టు యువర్ సీట్స్... ప్లీజ్ గోబ్యాక్ టు యువర్ సీట్స్... సరే ఇంత చెప్పిన, ఇన్ని సార్లు విజ్ఞప్తి చేసినా స్పీకర్‌గానేను, సభానాయకుడిగా సిఎంగారు విజ్ఞప్తి చేసిన వినకపోతే మూడు,నాలుగు నిమిషాల టైమ్‌లో మీరు వినకపోతే చర్య తీసుకోవల్సి వస్తుంది. దయచేసి గమనించండి. No way... please go back. నేను ఒక మంచి సబ్జెక్టు పైన ప్రతిపక్షం కూడా మాట్లాడాలని ఒక నిర్ణయం తీసుకుంటే ఉపయోగించుకోలేకపోతే చాలా దురదృష్టకరం. మీకు ఈ సబ్జెక్టు మీద బాధ్యత లేదనుకోవాలి. నా మాట వినండీ. ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.. ప్లీజ్ ...

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం *** రాజ్యం *** రాజ్యం" అని నినాదాలు చేయసాగారు)

ఇలాంటి ప్రజల సమస్యల మీద సభలో చర్చకు రాకుండా స్టేట్‌మెంట్ ఇవ్వనీకుండా అడ్డుపడటం మంచిది కాదు. ప్రతిపక్షానికి చివరిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం*** రాజ్యం *** రాజ్యం" అని నినాదాలు కొనసాగింపు)

(ఆ సందర్భంలో సభానాయకుడు వారి స్థానంలో నిలబడి ఉన్నారు)

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు:** అధ్యక్షా, ఈ ప్రభుత్వం గ్రౌండ్ వాటర్‌ను భూగర్భ జలాలను పెంచడానికి కూడా 1254 automatic physio meters కూడా పెట్టి అందులో సెన్సార్స్ పెట్టి రియల్‌టైమ్‌లో రాష్ట్రంలో బెసిన్ వారీగా, బోరు వారీగా నీళ్లు ఎంత ఉన్నాయో రియల్‌టైమ్‌లో ఎస్టాబ్లిష్ చేస్తున్నాం. 15లక్షల బోర్‌వెల్స్‌కు కరెంటు ఇచ్చాం. వ్యవసాయ పంపుసెట్లు ఇచ్చాం. అవి కూడా ఇవి జియోట్యాగింగ్ చేశాం. ఇంకొక పక్క 13256బోర్ వెల్స్ ఎన్టీఆర్ జలసిరి కింద ఇవికూడా ఎస్టాబ్లిష్ చేశాం. రాష్ట్రంలో ఈ ప్రభుత్వం యొక్క సంకల్పం మూడు నుంచి ఎనిమిది మీటర్ల బోర్ వాటర్ గ్రౌండ్ వాటర్ వాడాలి. ఎనిమిది మీటర్ల కంటే పైన వాడటానికి లేదు. ఒక్క మీటర్

***Expunged as ordered by the Chair

గ్రౌండ్ వాటర్ ఇంపౌండ్ చేయగలిగితే 90టిఎంసీల నీళ్లు అధనంగా వస్తాయి. ఒక సెంటిమీటర్ల నీళ్లు భూగర్భ జలాలుగా మారిస్తే 55టిఎంసీల నీళ్లు వస్తాయి. అందుకనీ ఒక నిర్థిష్టమైన విధానం ప్రకారం ఈ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు చెప్పిందే చెప్పి, పాడిందే పాడుతున్నారని అన్నారు)

మ.12.20

ఇవి కాకుండా ఈరోజు మీరు చూస్తే ఎక్కడికక్కడ నీళ్లన్నింటిని కూడా under Haritha Programme క్రింద నీళ్లను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. రియల్ టైమ్‌లో రిజర్వాయర్‌లో నీళ్లున్నాయి కాబట్టి, చెరువుల్లో నీళ్లున్నాయి కాబట్టి అన్నింటిని సంరక్షించే ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం రాష్ట్రంలో ఒకసారి చూస్తే, నీటి సంరక్షణను ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకుపోతూ రియల్ టైమ్ గ్రౌండ్ వాటర్ ఎంత ఉంది, అదే విధంగా సర్ఫేస్ అంటే రిజర్వాయర్‌లో చెరువుల్లో ఎంత నీళ్లున్నాయనే రెండింటిని analyse చేయడం జరుగుతోంది. వాటర్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ఒకటి, రెండు సార్లు కరువు వచ్చిన సమయంలో మనకు నీళ్లు దొరక్కపోతే, సకాలంలో వర్షం పడకపోతే పంటలను కాపాడటానికి రెయిన్‌గన్స్‌ను కూడా తీసుకువచ్చాం. అవే కాకుండా కొత్తగా మొబైల్ లిఫ్ట్ కూడా తీసుకువచ్చాం. మొబైల్ లిఫ్ట్ ద్వారా ఎక్కడైనా నీళ్లు పోతుంటే, ఆ ప్రాంతంలో వర్షం పడకపోతే ఆ చెరువులనంతటికి నీరు అందించే విధంగా మీడియం ఇరిగేషన్ చెరువులుంటే అందులో కూడా నీరు నింపే విధంగా ఒక నూతనమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అందులో భాగంగానే మొబైల్ లిఫ్ట్‌లను కూడా తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు ప్రభుత్వం చాలా ప్రాధాన్యత నిచ్చింది. అలాగే, స్ప్రింక్లర్ ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిచ్చి రైతాంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. ఈ సంవత్సరం దేశంలో ఎక్కడ లేని విధంగా 3,12,000 ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా రైతాంగానికి ఈ ప్రభుత్వం నీరు అందించడం జరిగింది. తద్వారా రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 20 లక్షల ఎకరాలకు మైక్రో ఇరిగేషన్ ద్వారా సాగునీరును అందించాం. ఇరవై లక్షల ఎకరాల నుంచి రాబోయే కాలంలో 50 లక్షల ఎకరాలకు మైక్రో ఇరిగేషన్ ద్వారా రైతాంగానికి సాగునీరు అందించేందుకు ఈ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకుపోతోంది.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, ఎన్నో సంవత్సరాలుగా మీరు చూస్తే మనకు A.P.S.I.D.C. ఉంది. దాన్ని మొత్తం గత ప్రభుత్వాలు defunct చేశాయి. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొత్తం 82 New Lift Irrigation

Schemes take up చేయడం జరిగింది. తద్వారా 1,15,837 ఎకరాలకు నీళ్లిచ్చాం. మొత్తం 292 Lift Irrigation Schemes ను రిపేర్లు చేసి stabilize చేశాం. ఈ రెండింటికి గానూ మొత్తం రూ. 840.00 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం.

(ఆ సందరంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం కొనసాగింపు)

దీని వల్ల మొత్తం 3,33,000 ఎకరాలకు నీళ్లివ్వగలిగాం. ఈ రోజున N.R.S.A. and ISRO ఉన్నాయి. మొన్నే మన రాష్ట్రానికి ఇస్రో చైర్మన్ గారు వచ్చారు. వాళ్లతో నేను మొన్న ఒక ఎం.ఓ.యు. కూడా చేశాను. Andhra Pradesh Water Resources Information Management System క్రింద ఒక అవగాహనకు ప్రభుత్వం వచ్చింది. Satellite ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవడం జరుగుతోంది. ఏ చెరువుల్లో నీళ్లున్నాయని గానీ, ఏ రిజర్వాయర్‌లో ఏ మేరకు నీళ్లున్నాయని గానీ, అదే విధంగా భూమిలో తేమ ఏ మాత్రం ఉందనేటటువంటి వివరాలన్నింటిని ప్రభుత్వం కలెక్ట్ చేస్తోంది. వివరాలను ప్రభుత్వం కలెక్ట్ చేసి Water Management కు పంపించడం జరుగుతోంది. అంతేగాకుండా వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని ఎక్కడెక్కడ చెక్‌డ్యామ్‌లను కట్టాల్సి ఉంటుందో, అక్కడక్కడ వాటిని నిర్మించడం జరుగుతోంది. ఎక్కడెక్కడ percolation tanks కట్టాలనే విషయంలో ప్రత్యేక శ్రద్ధకనబరుస్తూ, ఏ లెవెల్‌లో చెరువుకు చెరువుకు మధ్య కాకుండా క్రాస్ క్యాస్‌కెట్స్ కూడా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చింది. నేను ఒకటే మిమ్మల్నందరిని కూడా కోరుతున్నాను. ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులందరిని ముఖ్యంగా సివిల్ ఇంజనీర్స్‌ను ఇందులో పాలుపంచుకోమని కోరుతున్నాం. వాళ్లకు వర్క్ ఇస్తున్నాం. ప్రాజెక్టు వర్క్‌ను ఇచ్చి, వాళ్లందరిని గ్రామాలకు వెళ్లి, అక్కడే ఉండి ఆ గ్రామంలో ఉండే ప్రజలను చైతన్యవంతులను చేసి చెక్‌డ్యామ్‌లు గానీ, ఫార్మ్‌పాండ్స్ గానీ అదే విధంగా పర్క్యొలేషన్ ట్యాంకులను నిర్మించి, ఏ ఊరిలో పడిన వర్షాన్ని ఆ గ్రామంలోనే భూగర్భ జలాలుగా మార్చే విధానానికి శ్రీకారం చుట్టమని, స్ఫూర్తినివ్వమని విద్యార్థులను కోరాం.

(ఆ సందర్భంలో సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

వాళ్లు కూడా ప్రాజెక్టు వర్క్ చేస్తున్నారు. ఇంజనీరింగ్ కాలేజీలో చదివే విద్యార్థులందరూ ఆ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతోంది. అదే సమయంలో ఎక్కడెక్కడైతే చెరువులున్నాయో, గొలుసుకట్టు చెరువులున్నాయో, వాటికి కూడా నీరు అందించే విషయంలో ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు ఇచ్చి ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతోంది. ఒకవైపు గొలుసుకట్టు చెరువులకు నీరు ఇచ్చే కార్యక్రమమే గాకుండా పై భాగంలో ఉన్న ఒక చెరువుకు

వర్షం వల్ల నీరు బాగా వస్తే అక్కడి ఒక కాలవ తీసి ఇంకో పిల్ల కాలవను నిర్మించి తద్వారా నీళ్ళ క్రింద ఉన్న చెరువుకు తీసుకుపోయే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆ ప్రక్రియను కూడా నిర్వహించడం జరుగుతోంది. ఈ ప్రభుత్వ ఉద్దేశం ఒక్కటే. ప్రతి గ్రామంలో నీటియెద్దడి లేకుండా, కరవు లేకుండా ప్రతి ఒక్కరికి సాగునీటి భద్రతనివ్వాలనే గాకుండా ఇండస్ట్రీకి అవసరమైన నీటిని ఇవ్వాలని ఒక సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. అదే విధంగా క్వాలిటీ వాటర్ ప్రజానీకానికి అందించాలనేదే ఉక్కు సంకల్పం.

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యుల నుంచి "we want justice, we want justice" అంటూ నినాదాలు వినిపించాయి)

రాష్ట్రంలో ఉండే ప్రజలందరినీ కోరుతున్నాను. నీరు అనేది అందరికి ప్రధానం. నీటి సంరక్షణకు ప్రభుత్వం ఒక్కటే చర్యలు తీసుకుంటే సరిపోదు. ప్రజలు కూడా అందులో భాగస్వామ్యం పంచుకోవాలి. ప్రజలు కూడా చైతన్యవంతులు కావాలి. ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలి. నీరు అనేది చాలా ముఖ్యం. నీళ్ళ లేకుంటే మనుషులు బతకలేరు. నీళ్ల లేకపోతే వ్యవసాయం జరగదు. నీళ్ల లేకపోతే ఇండస్ట్రీస్ రాష్ట్రానికి రావు. నీళ్ల లేకపోతే ఎక్కడికక్కడ వాతావరణం కూడా దెబ్బతినే పరిస్థితి వస్తుంది. అందుకనే నేను ప్రజలందరినీ కోరేది. మీరందరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలి. ఈ సమస్యకు పరిష్కారం మన చేతుల్లో ఉంది. దీన్ని ఒక స్ఫూర్తిగా మనం పరిగణించాలి. ఈరోజున ప్రపంచం మొత్తం United Nations యొక్క ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. Water Resources Day ను మనం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంలో నేను రాష్ట్ర ప్రజానీకాన్ని అంతా కోరుతున్నాను. అపొజిషన్ పార్టీని కూడా కోరుతున్నాను. మీకు కూడా ఈ సమస్య పట్ల ఏ మాత్రం ఒక అవగాహన ఉన్నా, ప్రజలకు మేలు చేయాలనే సంకల్పం ఉన్నా, ఆలోచన ఉన్నా అందుకు మీరు కూడా సహకరించాలి. అందుకు సహకరించకుండా, మంచి చెడులను విశ్లేషణ చేయకుండా ప్రతి ఒకదానికి అడ్డుపడటం అది మంచి నైజం కాదు, అది మంచి సంప్రదాయం కాదు. అందుకనే, నేను వీళ్ల యొక్క ప్రదర్శనకు నిరసన తెలియజేస్తూ నేను ఇచ్చే ఒక స్టేట్‌మెంట్ పైన గౌరవ సభ్యులతో oath తీసుకోవల్సిన అవసరముంది. అందు నిమిత్తం గౌరవ సభ్యులందరూ లేచి నిల్చొని oath తీసుకోమని కోరుతున్నాను. All Members ను రిక్వెస్ట్ చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

( ఆ సందర్భంలో అధికారపక్షం వైపు ఉన్న గౌరవ సభ్యులందరూ వారి స్థానాల్లో నిల్చొని గౌరవ లీడర్ ఆఫ్ ది హౌస్ కోరిక మేరకు ప్రతిజ్ఞ చేసేందుకు పూనుకున్నారు)

(ఆ సమయంలో గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులందరూ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు)

అధ్యక్షా, అందరిని కుడి చెయ్యి ముందుకు పెట్టి ఓత్ తీసుకోమని కోరుతున్నాను. డ్యాష్ అని నేను ఒక పేరు చెప్పి అప్పుడు నేను అని అంటాను. అక్కడి నుంచి అందరిని ఓత్ తీసుకోవల్సిందిగా నేను కోరుతున్నాను.

'నారా చంద్రబాబు నాయుడు అనే నేను సకల జీవరాశుల మనుగడకు జలరాశులే ప్రాణాధారమని గుర్తించి ప్రతి నీటి బిందువును నా ఆత్మ బంధువుగా భావించి నీటిని పొదుపుగా వాడతానని భావితరాల వారి కోసం జలసంరక్షణ చేస్తూ కరవు రహిత రాష్ట్ర నిర్మాణం కోసం పాటుపడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను'.

(ప్రతిజ్ఞ కార్యక్రమం ముగిసింది )

అధ్యక్షా, చాలా సంతోషం. మనమందరం కూడా నూతనమైనటువంటి ఈ హౌస్‌లో నూతన రాజధానిలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. నూతనంగానే మనం ఈ కార్యక్రమాన్ని మొదటిసారిగా నిర్వహించుకుంటున్నాం. ఒక ప్రతిజ్ఞ కూడా మనం ఇందాక చేశాం. ఒక పవిత్రమైన హృదయంతో మనం ప్రతిజ్ఞ చేశాం. ఈ రాష్ట్రంలో నీటి భద్రత కల్పించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.

అధ్యక్షా, ఒకసారి బాధ, ఆవేదన కల్గుతోంది. ఎందుకంటే, ఒక ముఖ్యమైన సమస్యను ప్రాపర్‌గా చర్చించుకోలేని పరిస్థితి ఈ హౌస్‌లో ఉంది. ఏమైనా దీనిలో రాజకీయం ఉందా? 40 యేళ్లుగా నేను చూశాను. ఇంత దారుణంగా, కనీసం లాస్ట్‌కు వచ్చిన తరువాత ఇక్కడ ప్రతిజ్ఞ చేయవల్సి వస్తుందనే ఉద్దేశంతో ప్రతిపక్షపార్టీ సభ్యులు సభ నుంచి లేచి బయటకు వెళ్లిపోయారంటే, దాన్ని ఏ విధంగా మనం అర్థం చేసుకోవాలో తెలియడం లేదు. బాధ కల్గదా? నేను కొత్తగా ముఖ్యమంత్రిని కాలేదు. సంవత్సరమో, రెండు సవత్సరాల కాలమో నేను ఇక్కడ కూర్చోలేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ కాలం నేనే ముఖ్యమంత్రిగా పనిచేశాను. ఈరోజున కొత్త రాష్ట్రంలో మొట్టమొదటిసారి ముఖ్యమంత్రినయ్యాను. అదేమాదిరిగా మీరు ఎంత సమయం ప్రతిపక్షపార్టీకి ఇచ్చినా, కేవలం సంఖ్యాబలం కాకుండా వారికి మీరు ఇంకా కొంచెం ఎక్కువ సమయాన్ని ఇచ్చినా మేమేమి అందు నిమిత్తం వ్యతిరేకించలేదు. కానీ, వాళ్లకిచ్చిన సమయంలో సభలో **irrelevant** విషయాలను ప్రస్తావిస్తున్నారు. కానీ, వాళ్లు మాట్లాడినటువంటి విషయాలు ఏమిటి? ఈరోజున ఈ సభలో ఒక చర్చ నీటి సంరక్షణ మీద, జల విధానంపైన, ప్రపంచ జల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమాన్ని ప్రపంచం మొత్తం జరుపుకుంటోంది. ఈ జల దినోత్సవ సందర్భంగా వారికి తగిన విధంగా వారు ప్రేరణ ఇచ్చే విధంగా మాట్లాడటం, ప్రభుత్వాలు బాధ్యతగా ఈ కార్యక్రమాలను నిర్వహించడమనేది ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోంది. ఇప్పుడు ఎంత ప్రశాంతంగా హౌస్ ఉందో చూడండి. ఒక ప్రశాంతమైన వాతావరణంలో సభలో ఒక ముఖ్యమైన అంశంపైన చర్చ జరిగితే రాష్ట్ర ప్రజానీకానికి ఎంతగానో ఫలితాలు వస్తాయి. అన్ని విషయాలు ప్రజలకు అర్థమవుతాయి.

మ.12.30

ఒక ప్రశాంతమైన వాతావరణంలో సభలో చర్చ జరుగుతున్నది. రాష్ట్ర ప్రజానీకానికి మంచి ఫలితాలు వస్తాయని అర్థమవుతుంది. కానీ సభలో ఏమిటి ఈ దౌర్భాగ్యం? వారు ఈ విధంగా సభలో అరుస్తున్న సమయంలో ప్రభుత్వం నుంచి ప్రకటన చేయాల్సిన పరిస్థితి వచ్చింది. పోడియం దగ్గర వారు కూర్చున్నప్పుడు నేను ప్రకటన చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఇదెంత దుర్మార్గం. ఈరోజు ఈ ప్రభుత్వం నీరివ్వకపోతే పులివెందుల ప్రాంతంలో పది సంవత్సరాల నుంచి సాగుచేసిన చీనీ తోటలు, అరటితోటలు పూర్తిగా నష్టపోయే పరిస్థితి వచ్చినపుడు ఆ ప్రాంతానికి నీరిచ్చి సుమారు రూ.350కోట్ల విలువైన పంటలను కాపాడినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది.

(అధికారపక్ష సభ్యులు చప్పట్లు కొట్టారు)

పంటలను కాపాడామనే తృప్తి నాకుంది. ఈ సభలో సభ్యులందరూ ఉన్నారు. నేను నీరివ్వలేదని ఈ సభలో వారు మాట్లాడుతున్నారు. మా ప్రాంతంలో చీనీ, అరటి తోటలు ఎండిపోతున్నాయి కాబట్టి నీరు కావాలని వారెపుడైనా ఈ సభలో గానీ, బయటగానీ అడిగారా? మన రాష్ట్రంలో 2.82 లక్షల నీటికుంటలు పొలాలలో తవ్వితే వారు కనీసం ఒక నీటికుంటనైనా, చెరువునైనా వారి నియోజకవర్గాలలో తవ్వించారా? కనీసం అందుకు చొరవ చూపించారా? ఆ పార్టీ శాసనసభ్యులకు బాధ్యత లేదా? కనీసం ఒక్క చెరువులోనైనా పూడిక తీయాలనే ఆలోచన వచ్చిందా? వారు చేయాల్సినవి చేయకపోయినా మేం చేయాల్సిన బాధ్యతలు మాకు తెలుసు. మాకు అడుగడుగునా అడ్డుపడుతున్నారు. మొన్న పోలవరం ప్రాజెక్టుకు, పట్టిసీమకు అడ్డుపడ్డారు. పట్టిసీమద్వారా నీటిని తరలించడానికి మోటార్లు పెడుతుంటే లేనిపోని ఆరోపణలు చేశారు. పట్టిసీమద్వారా తరలించిన నీటికి బదులుగా వారి ప్రాంతాలకు, గ్రామాలకు నీరిచ్చేందుకు చర్యలు తీసుకుంటుంటే దానికి కూడా అడ్డుపడ్డారు. గాలేరు-నగరి ప్రాజెక్టుకు కూడా అడ్డుపడ్డారు. భూసేకరణ పూర్తయిన తరవాత డబ్బులు ఇవ్వాలంటే దానికి కూడా ధర్నాలు చేసే పరిస్థితికి వచ్చారు. వారు మమ్మల్ని భయపెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు. వారికి భయపడి అభివృద్ధి పనులు చేయకుండా ఈరోజు నేను ముఖ్యమంత్రిగా ఉండి నేను వెనక్కిపోతే ప్రజలకు ఏమి సందేశం వెళుతుందో ఒకసారి గమనించాలి. ముఖ్యమంత్రిగా ఉన్న నాపైనే ఈవిధంగా మాట్లాడే పరిస్థితి వస్తే ఇది రౌడీయిజం కాకపోతే ఏమిటి? మీరు సబ్జెక్ట్‌పై మాట్లాడితే మేం వింటాం. మీరు తప్పులు మాట్లాడితే మేం చెప్తాం. కానీ నేను చెప్పిందే వేదం, ఈ శాసనసభలో నేను చేసిందే చట్టం అని ప్రతిపక్షం అనడం ఏమిటి? ఏమిటి వారి వితండవాదం? శాసనసభకు నియమావళి ఉంటుంది కాబట్టి ఆ నియమావళి ప్రకారం సభ నడవాలి, సభ్యులు నడుచుకోవాలి. మాలో ఒక్కరిగా ఉన్న మిమ్మల్ని సభాపతిగా నిర్ణయించుకొని ప్రధాన ప్రతిపక్షంతో సమన్వయం చేసుకొని నిష్పక్షపాతంగా మీరు సభను నిర్వహించాల్సి ఉంటుంది. అదే సమయంలో ప్రతిపక్షసభ్యులు మాత్రం మేం తక్కువగా ఉన్నా ఫర్వాలేదు, మేం చెప్పిందే వేదం, మేం చెప్పిన చోటే సంతకం పెట్టాలి, మేం ఏమన్నా

మీరు పడాలి అనే వితండవాదం వారినుంచి ఎందుకు వస్తుందో, వారెందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదు. ఇలాంటి ప్రతిపక్షం ఉంది కాబట్టి మేమేమీ చేయలేమని ప్రభుత్వం భావిస్తే, ఏ పనీ చేయకుండా ప్రతిపక్షం బెదిరిస్తుంటే ప్రభుత్వం ఏవిధంగా పని చేస్తుంది? నేను మొన్న కూడా చూశాను కాబట్టి ఈరోజు మాట్లాడవలసిన అవసరం వచ్చింది.

ఇటీవల విశాఖపట్నంలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహణ గణతంత్ర దినోత్సవం రోజున వచ్చింది. ఆరోజున భారతదేశంలో పౌరులందరూ స్వాతంత్ర్యం తరవాత మన రాజ్యాంగం అమలులోకి వచ్చిందని జాతీయభావాన్ని స్ఫూర్తిగా తీసుకొని జాతీయ భావాన్ని పెంపొందించుకోవలసిన రోజు. భావితరాలకు స్ఫూర్తిని ఇవ్వవలసిన రోజు. ప్రతిఒక్కరు తలెత్తుకొని జాతీయ జెండాను పట్టుకొని స్వతంత్ర భారతదేశంలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుని స్వతంత్ర భారత పౌరుడిగా ఉన్నామని చెప్పుకొనే రోజు. ఆ తరవాత రోజు ప్రంపంచలోని 50దేశాల నుంచి పెట్టుబడిదారులు ఆ సదస్సుకు వస్తున్నప్పుడు ఆరోజు విశాఖపట్నానికి వచ్చి ధర్నా చేస్తామంటే అందులోనూ రిపబ్లిక్ దినం రోజున ధర్నా చేస్తామంటే, రెచ్చగొడతామంటే ఆ పద్ధతి సరైనదా? ఈ రాష్ట్రంలో చట్టాలున్నాయి, శాంతిభద్రతలు కాపాడాలి. దానికన్నా ముందు మనమంతా ఒకటి ఆలోచించాల్సిన విషయమేమంటే గతంలో తూర్పు గోదావరి జిల్లాలో కాపులకోసం సమావేశం కావడానికి వారికి పోలీసు శాఖ నుంచి అనుమతి కూడా తీసుకోలేదు. ఏదో సమావేశం నిర్వహించుకొని వెళతారని పోలీసులు భావించి ఉదాసీనంగా ఉంటే జరిగింది ఏమిటో అందరికీ తెలుసు. రైళ్లను కాల్చివేశారు. ఇలాంటివి జరిగితే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందా? సమస్యలుంటే ఎలా పరిష్కరించుకోవాలో ఆలోచించకుండా, సమస్యలున్నప్పుడు వాటి ముసుగులో దారుణాలు చేస్తాం, మా ఇష్టప్రకారం చేస్తామంటే ఎలా? ఆరోజు విశాఖపట్నంలో శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీసులు వెళితే ప్రతిపక్షనాయకులు మాట్లాడిన విధానమేమింటే, నీవు ముఖ్యమంత్రితో మాట్లాడుతున్నావు, నీవు రేపు రిటైరైతే ఎక్కడున్నా వదలిపెట్టను, నీకు పెన్షన్ కూడా ఇవ్వను అంటే ప్రజలకు గానీ, మన రాష్ట్రానికి వచ్చే సందర్శకులకు గానీ, పెట్టుబడిదారుల సదస్సుకు వచ్చేవరకు ఎటువంటి సంకేతాలు వెళతాయి.

నేను గతంలో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను, తరవాత పదేళ్లు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. నేను ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు నాకు ఒక్క రోజైనా అడిగిన వెంటనే మైక్ ఇచ్చారా? ఎపుడూ కూడా మైక్ ఇవ్వలేదు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సభలోకి వచ్చి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు మైక్ అడిగితే ఒక్కరోజు కూడా సరిగ్గా మైక్ ఇవ్వవలేదు. అపుడు మైక్ కోసం కూడా పోరాడాం. కానీ ప్రస్తుతం మీరు ప్రతిపక్ష నాయకుడు మైక్ అడగగానే మైక్ ఇస్తున్నారు కాబట్టి ఆయనకు చనువు ఎక్కువైనది. ఆర్థికశాఖమంత్రిగారి అనుభవమెంతో ఈ సభలోని వారందరికీ తెలుసు. వారి అనుభవాన్ని గాని, ఆర్థిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగా ప్రస్తుతమున్నారు. గతంలో సభాధ్యక్షులుగా కూడా పనిచేశారు. వారిని కూడా గౌరవించరు.

మీకు ఎవరికీ ఏమీ తెలియదు, నాకే అన్నీ తెలుసు అంటున్నారు. మొన్న కూడా మీరు చూశారు. కృష్ణా జిల్లాలోఒక బస్సు రోడ్డు ప్రమాదానికి గురైతే జిల్లా కలెక్టర్ అక్కడకు వెళ్లారు. జిల్లా కలెక్టరుగా వారికి ఎన్ని బాధ్యతలున్నా ప్రమాదం జరిగిన తరవాత అక్కడికి వచ్చి మృతదేహాలను హరియాణాకు, ఒడిశాకు పంపించాలని ఏర్పాట్లు చేస్తుంటే ప్రతిపక్ష నాయకుడు అక్కడకు వెళ్లి అడ్డుపడి డాక్టర్ల దగ్గరనుంచి పోస్టుమార్టం రిపోర్టులు లాక్కున్నప్పుడు డాక్టర్లు, కలెక్టర్ ఆ రిపోర్టులను ఇవ్వకపోతే వారిని దబాయించి ఏమనకుంటున్నావు నీవు, నిన్ను కూడా సెంట్రల్ జైలుకు తీసుకెళతాను అన్నారు. అంటే జిల్లా మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్‌తో వారు మాట్లాడే విధానం ఇదా? ఇలాంటివి చూస్తే చాలా బాధ కలుగుతుంది.

2018 నాటికి నేను రాజకీయాలలోకి వచ్చి 40 సంవత్సరాలు పూర్తవుతుంది. నేను 1978లో మొట్టమొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాను. అక్కడనుంచి ఈ రాష్ట్రంలో అనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరికీ దక్కనంత గౌరవం నాకు దక్కింది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా నేనే ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా, ప్రధాన ప్రతిపక్షనాయకుడిగా ఉన్నాను. ఆ అవకాశం నా ఒక్కడికే దొరికింది. అది నేను ప్రజలు ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నాను. జాతీయస్థాయిలో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్‌లో, యుఎన్‌పిఏలో, ఆ తరవాత వాజ్‌పేయి గారి నేతృత్వంలో పనిచేశాను. మొదటి ఎన్డీయే ప్రభుత్వంలో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి గారి దగ్గరకు వెళితే వారు నాకు ఎనలేని గౌరవం ఇచ్చేవారు. వారు నన్ను మైక్రో ఇరిగేషన్‌లో నా ఆధ్వర్యంలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేయడం జరిగింది. డీరెగ్యులరైజేషన్ కూడా నా ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ వేయడం జరిగింది. ప్రస్తుత ప్రధానమంత్రి స్వచ్ఛ భారత్‌కోసం నా ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ వేయడంతోబాటు డిజిటల్ కరెన్సీపై ఒక కమిటీ వేయడంతో అందరినీ సమన్వయం చేసి రిపోర్టును కూడా ఇవ్వడం జరిగింది. అలా నాకు బాధ్యతలు అప్పగించడం నేను గౌరవంగా భావిస్తున్నాను. గతంలో నాకు అదృష్టం కలిసివచ్చి అప్పుడు భారత ప్రధానిని ఎంపిక చేసే విషయంలో కూడా నేను ప్రధాన భాగస్వామినయ్యాను.

(అధికార పక్ష సభ్యులు చప్పట్లు కొట్టారు)

యునైటెడ్ ఫ్రంట్ హయాంలో నామీద అచంచలమైన విశ్వాసం ఉంచారు. అప్పటి ఉద్ధండ రాజకీయ నాయకులైన జ్యోతిబసుగారు, బర్ధన్‌గారు, ములయాంగారు, లాలూప్రసాద్‌గారు, కరుణానిధిగారు, మూపనార్‌గారు, బిజూ పట్నాయక్‌గారులాంటి హేమాహేమీలందరూ కలసి ఒకమాట చెప్పారు. అదేమంటే మాకందరికీ మీ మీద నమ్మకముంది, మీరు ఎవరిని ప్రధానమంత్రిగా ఎంపిక చేస్తే మేం దానికి ఒప్పుకుంటామని చెప్పారు. నేను వయసులో చిన్నవాడినని, నామీద బాధ్యత పెట్టడం కరెక్ట్ కాదని నేను అంటే చిన్నవాడివైనా నీకు విజ్ఞత ఉంది, నీమీద మాకు నమ్మకముంది,

మీరు సెలెక్ట్ చేస్తే ఫాలో అవుతామని అంటే అప్పుడు ప్రధానమంత్రిని ఎంపికచేసి నేను నా బాధ్యతలు నెరవేర్చాను. గడచిన 40 సంవత్సరాలుగా నాకు ఈ రాష్ట్రంలో గౌరవం ఉండాలని కోరుకున్నాను.

**12.40 pm**

అధ్యక్షా, ఎక్కడా టెక్నికల్‌గా తప్పు చేయకూడదని అనుకున్నాను. ఇంకొకపక్క లీగల్‌గా ఎక్కడా తప్పు చేయకూడదనుకున్నాను. అందుకే 26 ఎంక్వైరీలు నామీద వేసి 26 సార్లు కోర్టుకు వెళ్లినా ఎక్కడా, ఎవరూ నన్ను ఏమీ చేయలేకపోయారంటే దానికి కారణం నా క్రమశిక్షణ.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇప్పుడు కూడా చూస్తే నేను ఇవే బట్టలు వేసుకుంటాను. దావోస్‌కు వెళ్లినా ఇవే బట్టలు. చలి ఉన్నా ఇవే బట్టలు. పార్టీ ఆఫీసులకు, ఎక్కడైనా మీటింగులకు వెళ్లినప్పుడు పసుపు చొక్కా వేసుకుంటాను తప్పితే ఎప్పుడూ ఈ బట్టలే వేసుకుంటాను. నేను ఉంగరాలు పెట్టుకోలేదు. గడియారం కూడా పెట్టుకోలేదు. ఇంతవరకూ ఎవరూ నన్ను వేలెత్తి నీకు ఈ వ్యసనం ఉంది అని చెప్పిన వాళ్లు ఎక్కడా నిరూపించలేకపోయారంటే నా బాధ్యత 24 గంటలూ ప్రజాసేవ, ఇదికాకపోతే ఇంటికెళ్లి భోజనం చేసి పడుకోవడం తప్ప ఇంకొకటి లేదు. నేను నా జీవితంలో ఒక పద్ధతి పెట్టుకున్నాను. నామీద ఈ రాష్ట్రం ఆధారపడి ఉంది. నాకు ప్రజలు గౌరవం ఇచ్చారు. ఆ గౌరవాన్ని కాపాడటమే కాకుండా నేను ఒక exemplary గా ఉండాలి. నేను ఆదర్శంగా ఉండాలంటే ఎక్కడైనా, ఎవరికైనా అనుమానం వచ్చే పరిస్థితి వచ్చినా కూడా నన్ను విమర్శించే పరిస్థితికి వస్తారనే ఉద్దేశంతో నేను సెల్ఫ్ డిసిప్లెన్ పెట్టుకున్నాను. ఈరోజు నా జేబులో డబ్బులు కూడా లేవు. నేను ఒక్క రూపాయి కూడా క్యారీ చేయను. నాకు దేని మీదా వ్యామోహం లేదు. నేను గతంలో ఒకటి, రెండు సార్లు చెప్పాను. నేను చాలా రెస్ట్రిక్టెడ్ ఫుడ్ తీసుకుంటాను. కొంత మంది ఏంటి నువ్వు ఈ మాదిరిగా అయిపోయావని కూడా అంటారు. నేను పని చేయడానికి తిండి తింటున్నాను తప్ప, బతకడానికి తిండి తప్ప, తిండి కోసం నేను బతకడం లేదు అనే ఉద్దేశంతో నేను ముందుకు పోతున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ప్రతీ ఒక్కసారి మాట్లాడుతున్నారు కాబట్టి చెప్పాలి. మా ఇంట్లో కూడా చూస్తే, ప్రతీ ఒక్కరం రాజకీయాల్లో ఉంటాం కానీ ఫ్యామిలీ పట్ల బాధ్యత కూడా ఉంటుంది. మామూలుగా చూస్తే ఎన్‌టి రామారావు గారి కూతురుని నేను పెళ్లి చేసుకున్నాను. నా కొడుకు బాలకృష్ణ కూతురుని పెళ్లి చేసుకున్నాడు. నేను ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చాను. నేను కష్టమంతా చూసిన తరువాత నాకు ఎన్‌టి రామారావు గారితో పరిచయమైతే, ఎన్‌టి రామారావు గారే పెళ్లి ప్రపోజల్ పెట్టిన తరువాత నా పెళ్లి కూడా జరిగింది. అధ్యక్షా, నేను ఆలోచించింది రాజకీయాల మీద కుటుంబం ఆధారపడకూడదని ఒక నిర్ణయం తీసుకున్నాను. ... అంతకు ముందు కూడా చిన్న వ్యాపారం చేస్తూ, 25 సంవత్సరాల క్రితం డెయిరీ పెట్టి రెండు సంవత్సరాలు మా కుటుంబం కోసం ఒక గంట ఆ డెయిరీ విషయంలో నేను కష్ట పడ్డాను. అసెంబ్లీకి వచ్చి మధ్యాహ్నం 2.00 గం.లకు డెయిరీకి వెళ్లి, అక్కడే భోజనం చేసే వాడిని. 2

గంటలు అక్కడ పనిచేసే వాడిని. మరలా పార్టీ ఆఫీసుకు వెళ్లి పార్టీ పని చూసుకుంటూ రాత్రి 11.00 గం.లకో, రూ.12.00 గం.లకో ఇంటికి వెళ్లే వాడిని. నేను మంత్రి అయ్యాను. డెయిరీలో పదవికి రాజీనామా చేశాను. బిజినెస్ మా భార్యకు అప్పజెప్పాను. తరువాత 9 నెలల్లో నేను ముఖ్యమంత్రిని అయ్యాను. నేను బిజినెస్ మీద ఎక్కువ శ్రద్ధ పెట్టలేకపోయేవాడిని. కానీ నా భార్య అన్నీ చూసుకునేది. మా ఒక్కగానొక్క కొడుకు చదువుకుంటున్నాడు. అలాంటి పరిస్థితుల్లో ఆమె ఆఫీసుకు వెళ్లి మొత్తం సరిదిద్ది కరెక్టుగా 24 సంవత్సరాలు కష్టపడింది. ఈరోజు ఆ కంపెనీ బిజినెస్ కూడా రీజనబుల్‌గా చేసుకుంటున్నారు. ఎవరికి ఎక్కడా అభద్రతాభావం లేదు. మొన్న కూడా మీరు చూశారు, షేర్స్ పెరిగాయి. అంతకు ముందు కూడా నేను రామకృష్ణగారికి చెప్పాను. ఆయన స్పీకర్‌గా ఉన్నప్పుడే ఎథిక్స్ కమిటీని భారతదేశంలో ఎన్నికల కమీషన్ కూడా చేయకమునుపే ఇక్కడ పెట్టాం. ఆరోజు నుంచి ఈరోజు వరకూ సీల్డ్ కవర్‌లో 31, మార్చిలోపల ప్రతీ సంవత్సరం ప్రకటిస్తున్నాను. 1999 నుంచి నా ఆస్తి వివరాలు సీల్డ్ కవర్‌లో అసెంబ్లీలో ఉన్నాయి. ఇచ్చాను. ఇటీవల నా ఆస్తులే కాకుండా నా కుటుంబం ఆస్తులు కూడా ఇవ్వమన్నాను. ఒక ట్రాన్స్‌పరెన్సీ రావాలి. ఒక పద్ధతి రావాలి అంటే మనం ఆదర్శంగా ఉండాలని వివరాలిస్తే మొన్న no.of shares చూపించారు. ఇప్పుడు లోకేష్ కౌన్సిల్‌కు పోటీ చేశాడు కాబట్టి వాల్యుయేషన్ చూపించాల్సి వచ్చింది.

అధ్యక్షా, ఈరోజు నేనడుగుతున్నాను. ఏదైతే వీళ్లు కావాలని పదే పదే మాట్లాడుతున్నారో ఆ విషయాన్ని మీరొకసారి ఆలోచిస్తే నామీద హైకోర్టుకు వెళ్లారు, సుప్రీంకోర్టుకు వెళ్లారు. దానిమీద జడ్జిమెంటు ఇచ్చారు. నా దగ్గర ఇప్పుడు ఆ కాపీ లేదు. చాలా స్పష్టంగా దీంట్లో ఏ మాత్రం వాస్తవం లేదు. Assuming that what they are claiming ఇది అనుకుంటే ఇందులో మీరు చూసినప్పుడు ఆ చట్టం కూడా దీనికి వర్తించదు, చట్టం వర్తించకుండా పోవడానికి కంటెంట్ కూడా ఒకసారి ఎగ్జామిన్ చేస్తే అందులో ఎలాంటి నేరం లేదని చాలా స్పష్టంగా హైకోర్టు జడ్జిమెంటు ఇస్తే మరలా సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టులో లీవ్ పిటీషన్ గ్రాంట్ చేశారు. అంటే వీళ్లు ఒకే విషయాన్ని పదే పదే ప్రజల్లోకి తీసుకుపోతే, తప్పులు చెబితే వాళ్లతో సమానమై పోతామని అనుకున్నారు. ఒకసారి సభ్యులందరూ, ప్రజలందరూ ఆలోచించాలి. ప్రతిపక్ష నాయకుడు 12 కేసులు పెట్టించుకుని 16 నెలలు జైల్లో ఉండి రూ.43,000 కోట్లు అవినీతి జరిగిందని సి.బి.ఐ.ఎస్టాబ్లిష్ చేసి, E.D. చాలా ఆస్తులను confiscate కూడా చేశారు. అధ్యక్షా, ఈరోజు నేను మా కుటుంబం గురించి చాలా ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. ఎప్పుడు ఎంత ఆస్తి 25 సంవత్సరాల నుంచి ఉంది, ఏ విధంగా పెరిగిందో కావాలంటే వివరాలన్నీ ఉన్నాయి, కనీసం మీకు ఆస్తి ఎట్లా వచ్చింది, ఏ కంపెనీలో ఉంది, మీరు ఉండే ఇల్లు మీదేనా అది కూడా చెప్పుకోలేని స్థితిలో వీళ్లు ఉండి నన్ను విమర్శిస్తే నాకు ఎంత బాధేస్తుంది?

అధ్యక్షా, నా పరిస్థితి ఎట్లా ఉందంటే ఒక ఊరిలో ఒక పెద్ద మనిషి ఉంటాడు. ఊరిలో తప్పులు చేసేవాడు ఒకడుంటాడు. వీడు వెళ్లి ఏదో ఒక తప్పు చేసి జైలుకు వెళతాడు. జైలుకి వెళ్లి వచ్చిన తరువాత ధైర్యం పెరిగిపోతుంది. ఇష్టప్రకారం ప్రవర్తిస్తాడు. ఒకసారి జైలుకి వెళ్లి వచ్చాక ఇంకోసారి జైలుకి వెళ్లడానికి బాధ ఉండదు కదా? నా పరిస్థితి అది కాదు కదా? నా జీవితంలో ఎవరి చేతనైనా తప్పు చేశానని అనిపించుకోకూడదని అనునిత్యం క్రమశిక్షణతో నేను ఉంటున్నాను. ఆ ఊరిలోకి వెళ్లి ఇష్టప్రకారం మాట్లాడితే ఆ పెద్ద మనిషి ఎంత బాధపడతాడో ఆ బాధే

నాకుంది. That is what I am feeling, suffocation. 40 సంవత్సరాలుగా తప్పు చేయకూడదు, నీతి, నిజాయితీగా ఉండటమే కాదు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. నేను చనిపోయిన తరువాత కూడా చంద్రబాబు నాయుడు అంటే ఫలానా వ్యక్తి చాలా బ్రహ్మాండంగా చేశాడు, శాశ్వతంగా గుర్తుండాలని నేను పని చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, నిన్న హైదరాబాద్‌కు వెళ్లాను. Institute of Management Technology కి వెళ్లి, నేను అది చూసిన తరువాత outer Ring Road మీదుగా వెళ్లి ఎయిర్‌పోర్టులో దిగాను. Outer Ring Road is my creation. నా కోసం కాదు. IMT లో ప్రతీ పది నిమిషాలకు, 15 నిమిషాలకు ఒక ఫ్లైట్ వస్తుంది. అది చూసినప్పుడు ఆరోజు మనం వేసిన విత్తనం, ఆరోజు మనం నాటిన మొక్క ఈరోజు బ్రహ్మాండంగా ఫలితాలు వస్తున్నాయని ఆనందపడ్డాను. సంతోషపడ్డాను. ఇదంతా ప్రజల కోసం చేశాను. That is my vision. ఈరోజు హైదరాబాద్‌లో ఏ మూలకు పోయినా నా ఫుట్ ప్రింట్స్ కనిపిస్తాయి. అలాంటిది ఈరోజు నేను ఈ అసెంబ్లీలో ఒక విజన్ ఇచ్చాను. ఈ రాష్ట్రంలో వనరులు ఏమి ఉన్నాయో వాటన్నింటితో ఒక గ్రాండ్ విజన్ ఇచ్చాను. రాబోయే రోజుల్లో భారతదేశంలో మూడు అగ్ర రాష్ట్రాల్లో ఒకటిగా మన రాష్ట్రం 2022 నాటికి ఉండాలని, 2029 నాటికి నెం.1 రాష్ట్రంగా అభివృద్ధిలోనే కాకుండా, happiness లో కూడా ఉండాలని, 2050 కి ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యున్నత స్థానంలో ఉండాలని చెబితే అప్పటిదాకా మీరుంటారా అని అడిగారు. నేను హైదరాబాద్‌లో ఫౌండేషన్ వేశాను. ఇప్పుడు నేను అక్కడ లేను. కానీ నేను చేసిన అభివృద్ధి ప్రజలు అనుభవిస్తున్నారు. అదీ సంతోషం. ఒక విజ్ఞత కలిగిన నాయకుడు ఆలోచించే విధానమిది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేయసాగారు)

అందుకనే మనం గుప్తుల నాటి స్వర్ణయుగాన్ని గురించి మాట్లాడుకుంటాం. శాతవాహనులు ఎప్పుడో పరిపాలిస్తే ఆ శాతవాహనుల గురించి ఇప్పుడు ఆలోచిస్తున్నాం. 2200 సంవత్సరాలకు ముందు శాతవాహనులు ఉంటే వాళ్ల గురించి మాట్లాడుకుంటున్నాం.

**12.50 PM**

రాణీ రుద్రమ్మదేవి గురించి మాట్లాడుకుంటున్నాం. అశోకుడి గురించి మాట్లాడుకుంటున్నాం. అశోకుడి గురించి ఎందుకు మాట్లాడుతున్నాం అధ్యక్షా? చెట్లను నాటాడు, చెరువులు త్రవ్వాడు, ఇప్పటికీ మనం అశోకుడు నాటి చెరువుల గురించి మాట్లాడుతున్నాం. ఆయన ఆరోజు త్రవ్విన చెరువులే ఇప్పుడు ఉన్నాయి. శ్రీకృష్ణ దేవరాయలు గురించి మాట్లాడుతున్నాం. మొన్న కూడా అనంతపూర్‌లో శ్రీకృష్ణ దేవరాయలు గురించి బ్రహ్మాండంగా చేశారు. ఎందుకు అధ్యక్షా? ఒక వ్యక్తి తనకొచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆ వ్యక్తి చేసే పనుల వల్ల ప్రజలు ఆనందపడినప్పుడు ఆ ఫలితాలను అనుభవించినప్పుడు, భావితరాలు శాశ్వతంగా గుర్తు పెట్టుకున్నప్పుడు ఉండే ఆనందం. దాని కోసమే నేను పని చేస్తున్నాను. లేకపోతే ఇన్ని గంటలు నేను పని చేయాల్సిన అవసరం లేదు. ఇన్ని

మాటలు తిట్టినా నేను పడాల్సిన అవసరం లేదు. కానీ ఓపికగా ఈ మాదిరిగా చేయమని చెప్పినా ఏ మాత్రం లెక్క చేయకుండా, వితండవాదంతో ముందుకొస్తుంటే బాధేస్తోంది. నేను ఈరోజు రాష్ట్ర ప్రజానీకానికి చెప్పాల్సిన అవసరం ఉంది. నేను ఏ తప్పు చేయను. ఏ తప్పు ఎవరు చేసినా నేను ఒదిలి పెట్టను. అదే సమయంలో నేను అనుకున్న లక్ష్యాన్ని చేరడం కోసం, ఈ రాష్ట్రాన్ని ఒక అగ్ర రాష్ట్రంగా తయారు చేయడం కోసం, అనునిత్యం పని చేస్తాను. సహకరించిన వారి సహకారం తీసుకుంటాను. ఎవరైనా సహకరించకపోతే నేను చేయగలిగింది ఏమి లేదు. అట్లా అని అడ్డుపడితే మాత్రం నేను ముందుకు పోవడం తప్ప వేరే మార్గం లేదు. ఈరోజు మీరు చూశారు. అన్నీ అయిన తర్వాత, మీరు disturbance చేశారు. పోడియం దగ్గర నన్ను అనరాని మాటలు అన్నారు. ఒక మంచి సబ్జెక్టు పైన నేను మాట్లాడుతుంటే, అనరాని మాటలు అన్నారు. దీంట్లో ఏమైనా controversy ఉందా అని తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకాన్ని అడుగుతున్నాను. ఏమైనా controversy ఉందా? కావాలంటే రికార్డులను మీరు చూడండి. వాళ్ల పేరు నేను తీసుకున్నానా? అలాంటి controversy లేని సబ్జెక్టుని కూడా, ప్రపంచ జల దినోత్సవాన్ని controversy చేయాలి, రాజకీయం చేయాలి, అడ్డుపడాలి, దాని పైన నన్ను విమర్శించాలి, నా మీద ఆరోపణలు చేయాలి, కించపరచాలనే విధానం చాలా బాధాకరం. మీరనుకొంటున్నారు తిడితే ఈయన భయపడిపోతాడు, బురదేస్తే ఆ బురదతో కుంగిపోతాడని. కాదు, నేను కృంగను, నాకు ఒక లక్ష్యం ఉంది. అది కూడా చెబుతున్నాను. అభివృద్దే కాదు, అవినీతిని పూర్తిగా కంట్రోల్ చేసి, విలువలతో కూడిన సమాజం కోసం రాత్రింబవళ్లు పని చేస్తా, ఇది సాధించి తీరుతాను. సాధించే వరకు ముందుకుపోతాను. ఇది మహాయజ్ఞం. ఈ మహాయజ్ఞంలో ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఆలోచించండి. మీరిచ్చిన అధికారం, వాళ్లకు ఎమ్మెల్యేలుగా అధికారం ప్రజలిచ్చారు, ఆ అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆ విషయం వాళ్లను కోరుతున్నాను. కనీసం సమయ సందర్భాలు ఉంటాయి. వాళ్లు మాట్లాడొచ్చు లేదా మమ్మల్ని తిట్టాలంటే తిట్టొచ్చు. తిట్టినా ఎవరిది రైటు ఎవరిది తప్పు అనేది ప్రజలు నిర్ణయిస్తారు. ఆ మధ్య కాలంలో మీరు చూశారు. ఎంత బాధేస్తోందంటే, ఒక ముఖ్యమంత్రిగా చెప్పుకోకూడదు. కానీ అనరాని భాషలో దేనితో కొట్టమన్నారో కూడా మీరు విన్నారు. నా నోటితో చెప్పలేకపోతున్నాను. మామూలుగా ఒక ఎమ్మెల్యేని కామన్ మ్యాన్ కూడా అనలేడు. లేకపోతే కామన్ మ్యాన్ కామన్ మ్యాన్‌ని కూడా అనలేడు. దాని మీద ఎవరికైనా రోషం ఉంటుంది. మనకు కూడా రక్తం, మాంసం, ఒక ఆలోచన, ఒక విధానం, జీవితం ఇవన్నీ ఉంటాయి. కానీ భరించాను. ఎందుకు భరించానంటే ప్రజల కోసం భరిస్తున్నాను. అందుకనే మళ్లీ ఒకసారి సభ్యులందరినీ కోరుతున్నాను. ఇలాంటి సందర్భంలో మనందరం ఆలోచించాల్సింది, ఏదైతే ప్రతిజ్ఞ చేశామో, ఈ ప్రతిజ్ఞకు కట్టుబడి ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ నీటి భద్రతను ఇచ్చే వరకు, వాటర్ కన్జర్వేషన్ జరిగేంతవరకు, క్వాలిటీ వాటర్‌ను ఇచ్చేంతవరకు, అందరం కూడా పని చేద్దాం. ఇది సాధిస్తామని ఈ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ పవిత్ర హృదయంతో, ఒక సంకల్పం చేయాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ, ఆ విధంగా పని చేయడమే కాదు, రేపు ఏప్రిల్‌లో నూతన గ్రామాలకు పోతున్నాము. ఎక్కడా నిధుల సమస్య లేదు. నరేగా క్రింద డబ్బులిస్తున్నాం. నీరు చెట్టు క్రింద డబ్బులిస్తున్నాం. ఎన్ని వీలైతే అన్ని ఫామ్‌పాండ్స్ తవ్వుదాం. కొన్ని దిక్కుల బాధ కూడా వేస్తోంది. కృష్ణా నది కాలువ వస్తే, ఆ కాలువ నుంచి ఫీల్డ్‌కు నీళ్లు పోతుంటే,

వచ్చే టౌన్‌లో గానీ విలేజెస్‌లో గానీ, డ్రైనేజ్ వాటరంతా అందులో ఒదిలిపెడితే, క్రిందివాళ్ళు ఆ నీళ్లను త్రాగే పరిస్థితి వస్తే ఎంత బాధేస్తోంది. ఎక్కడున్నాం మనం? ఏ నాగరిక ప్రపంచంలో ఉన్నాము. ఇలాంటివి అన్ని ఊర్లలో కూడా ఏ ఊరికిపోయినా మనకు స్వాగతమిచ్చేది చెత్త, పుట్టలు. ఒకసారి నేను హైదరాబాద్‌లో చూశాను. హైదరాబాద్‌లో ప్రతిపక్షనాయకుడిగా వెళ్లితే, ఒక దిక్కున గుట్టలు గుట్టలుగా చెత్తంతా పేరకుపోయి, అక్కడ వర్షం పడితే చుట్టుప్రక్కల ప్రాంతాలంతా భూగర్భ జలాలు, అయిదు పది కిలోమీటర్లు కంటామినేషన్ వస్తే, నేను వెళ్లి గట్టిగా అడిగితే, ఏమి చేయాలి, ఎంత భయంకరమైన వాతావరణం ఉందంటే, అంత భయంకరమైన వాతావరణం ఉందని నేను మీకు తెలియజేస్తున్నాను.

అలాంటి దాని పైన మనం గట్టిగా కష్టపడి, ఎక్కడా కూడా, అందుకనే 11 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్స్‌ని తీసుకొచ్చాం. ఈ సందర్భంగా వేస్ట్ వాటర్ కూడా వేస్ట్ వాటర్ కాదు. వేస్ట్ వాటర్ నుంచి వెల్త్ క్రియేట్ చేయొచ్చు. ట్రీట్‌మెంట్ ఇచ్చిన తర్వాత ఆ వాటర్‌ని ఉపయోగించుకుంటే పంటలు పండుతాయి. ఇండస్ట్రీకి ఉపయోగపడుతుంది, గార్డెన్స్‌కి ఉపయోగపడుతుంది, చెట్లకు ఉపయోగపడుతుంది. అవన్నీ మనం చేసుకోవాల్సిన అవసరం ఉందని నేను మీకు తెలియజేస్తున్నాను. నిన్న మొన్న ఒక చిన్న ఎగ్జాంపుల్‌ని కూడా ఇచ్చారు. I am very happy. పులివెందులలో బక్కనవారిపల్లి సున్నపు బట్టిల్లో పని చేసే వాళ్లు, ఇప్పుడు చెక్‌డ్యామ్‌లు కట్టి, ప్రభుత్వ రాయితీతో బిందు సేద్యపు పరికరాలు కొనుక్కొని, 90 శాతం సబ్సిడీతో పాలీహౌసులు పెట్టుకున్నారు. అరటి సాగు చేస్తున్నారు. అలాంటి వాళ్లు ఎకరానికి రూ.40 వేలు సంపాధిస్తున్నారు. ఇది స్ఫూర్తి. This is where...

(ఈ దశలో ట్రెజరీ బెం।ల సభ్యులు బల్లలు చరిచారు)

నీరు అనేది సంపద. సంపద సృష్టించేది నీరు. అది వ్యవసాయంలో కావచ్చు, ఇండస్ట్రీ పరంగా కావచ్చు, లేక ఇంకొక విధంగా కావచ్చు. ఎక్కడైనా సరే అలాంటివి వస్తాయి. ఆ గ్రామాన్ని మనస్ఫూర్తిగా ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులందరినీ అభినందిస్తున్నాను. This is the model we have created. అలాంటి మోడల్స్‌ని క్రియేట్ చేయగలిగితే భవిష్యత్తులో ఒక స్ఫూర్తి వస్తుంది. ఆ స్ఫూర్తి నుంచి ప్రతి ఒక్కరం కూడా ముందుకు పోగలిగితే, మనం అనుకున్న లక్ష్యాన్ని అనుకున్న సమయం కంటే ముందే సాధించే అవకాశం ఉంది. దీనికి అందరూ సహకరించాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ ఇక్కడ ఉండే వాళ్లకే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం మొత్తానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరందరూ ఆలోచించండి, అందరూ సహకరించండి, అందరూ భాగస్వాములు కండి. జల సంరక్షణ మనందరి బాధ్యత. అదే మాదిరికి, జలాలు ఎక్కడా కలుషితం కాకుండా కాపాడుకోవడం మన కర్తవ్యం. దీనికి అందరూ సహకరించాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ, సహకరిస్తారని ఆశిస్తూ ఈ అసెంబ్లీ తరపున రాష్ట్ర ప్రజానీకానికందరికీ విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ యనమల రామకృష్ణుడు :** అధ్యక్షా, ఇంతకు ముందు ఈరోజున కూడా, నేనొక ప్రపోజల్‌ను పెట్టాను. ఒకటి రెడ్‌టేప్ పెట్టాలని రెండు ఆటోమ్యాటిక్ సస్పెన్షన్ ఉండాలని.... ఈ రెండు, అదేవిధంగా ఇంకా ఏమైనా అవసరం ఉంటే మార్చుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇప్పుడున్న ప్రతిపక్షం యొక్క బిహేవియర్‌ని చూస్తే, కొన్ని రూల్స్‌ని మార్పు చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇంకా కొన్ని సలహాలనిస్తాం. దయచేసి మీరు అంటే, ఏదో ఊరకే చెప్పారు కదా అనేది కాకుండా, రూల్స్ కమిటీకి వీటిని రిఫర్ చేసి చర్చించిన తర్వాత, ఇవి ఎంతవరకు మనం అకామడేట్ చేయగలము, రూల్స్‌లో పెట్టినట్లయితే ఇటువంటి సందర్భాలు, అన్-రూలీ బిహేయర్ కొంత తగ్గడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే రోజూ, ముఖ్యమంత్రిగారు మాట్లాడితే లేస్తారు, ఇంకొకళ్లు మాట్లాడితే లేస్తారు, మీరు చెప్పినా వినరు. అందుచేత రూల్స్‌లో ఇవన్నీ కొన్ని గ్యాప్స్ ఉన్నాయి. వాటన్నింటినీ కవర్ చేయాలి. అందుచేత నేను ప్రపోజ్ చేసినటువంటివి రూల్స్ కమిటీకి పంపించి, ఆ రూల్స్ కమిటీ ఎగ్జామిన్ చేసిన తర్వాత మళ్లీ మాకు రిపోర్టు ఇస్తే హౌసు యాక్సెప్ట్ చేస్తుంది.

**మిస్టర్ స్పీకర్ :** ఓ.కె. తప్పకుండా..

**1.00 p.m.,**

**మిస్టర్ స్పీకర్:** శ్రీనివాస్ గారు.........

**శ్రీ కామినేని శ్రీనివాస్ (కైకలూరు):** అధ్యక్షా, ఇవాళ మనం ప్రజాప్రతినిధులం. ఇందాక గౌరవ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు చెప్పినట్టుగా సభను ఈ రకంగా జరిపితే మనకు గౌరవం ఉండదు అలాగే మనల్ని ఎన్నుకున్న ప్రజల ముందు కూడా మనం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వస్తుంది. నిన్న మరియు ఇవాళ సభలో జరిగిన సంఘటనలను మీరు చూడండి. పోడియం దగ్గర జరిగిన ఇష్యూ చాలా బాధకరం. అంటే, ఒక సభ్యుడు మాట్లాడుతుంటే పోడియం వద్దకు వచ్చి ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుపడటమనేది దురదృష్టకరం. మనంతకు మనకే **self discipline** అయినా ఉండాలి లేదా మనమన్నా సభ్యుల ప్రవర్తనకు సంబంధించిన **Rules frame** చేసుకుని ఆ ప్రకారం సభలో సభ్యులు నడుచుకుంటే ప్రయోజనం చేకూరుతుంది. కానీ, నిన్న ప్రతిపక్షపార్టీ సభ్యులు వారి నాయకుడు చెయ్యి చూపగానే పోడియం దగ్గరకు వచ్చేయడం, మళ్లీ వాళ్ల నాయకుడు వెనక్కురమ్మంటే వెనక్కు వెళ్లిపోవడమనేది సభలో నిత్యం జరుగుతోంది. సభలో ప్రతిపక్షపార్టీకి తప్పకుండా ఇవ్వవల్సిన గౌరవాన్ని ఇవ్వాల్సిందే కానీ, ఈ సభను వాళ్లు డిక్టేట్ చేసినట్టుగా నడపాలంటే అది మాకు గౌరవం కాదు, మీకు గౌరవం కాదు. కాబట్టి, తప్పకుండా మనం రూల్స్ ఫార్మ్ చేసుకుని సభ సజావుగా జరిగేట్టు చూడాలని నేను మిమ్మల్ని కోరుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:** డా. అప్పల నాయుడు గారు..........

**డా. కొండపల్లి అప్పలనాయుడు (గజపతినగరం)**: అధ్యక్షా, ధన్యవాదాలు. ముందుగా ఈరోజు అందరికి World Water Day శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, జలం యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత మరియు సంరక్షణ గురించి ఒకసారి అందరికి అవగాహన కల్పించాల్సిన అవసరముంది. ఎందుకంటే, పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని water conservation మీద అందరికి కూడా అవగాహన కల్పించాల్సిన అవసరముంది. ఈరోజున మన ప్రభుత్వం, మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒకటే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఈరాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, త్రాగునీరు, సాగునీరు మరియు పారిశ్రామిక అవసరాలకు కూడా సమృద్ధిగా నీరు అందించాలని, మొత్తం అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందనే విషయం అందరికి తెలిసిందే. అందు నిమిత్తం మన ప్రభుత్వం ఏడు మిషన్లను ప్రధానంగా తీసుకుని ప్రాధమిక రంగం విషయంలోనే ఈ జల సంరక్షణ అనే దాన్ని sub mission గా పెట్టి మనం ఈ water conservation వంటి అంశానికి ప్రాధాన్యతనిచ్చాం.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండిపోతే మన తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యతాక్రమంలో ఏడు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకుని త్వరతగతిన వాటి నిర్మాణాన్ని పూర్తిచేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని మీకు తెలియజేసుకుంటూ, మా జిల్లాలో ఉన్న తోటపల్లి ప్రాజెక్టు 2003వ సంవత్సరంలో ఆనాడు అధికారంలో ఉన్నటువంటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గార్హైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే ఆనాటి నుంచి నేటి వరకు అంటే, మరల ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేవరకు కూడా ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకుండా అనేక సమస్యలతో అక్కడ నిర్మాణం పనులు నిలిచిపోయాయి. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించిన ఎస్టిమేట్స్‌ను 11 సార్లు పెంచడం, ఎవరైతే కాంట్రాక్టర్లు ఉన్నారో అర్హతలేని కాంట్రాక్టర్లకు పనులను కట్టబెట్టడం వల్ల నిర్మాణ పనుల్లో జాప్యం రావడం జరిగింది. ఆ కాలంలో ముగ్గురు కాంట్రాక్టర్లను ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మార్చడం జరిగింది. అనేక అక్రమాలు చేసి, ఆ ప్రాజెక్టు నిర్మాణ పనులు జరగకుండా పది సంవత్సరాల పాటు నిలిపివేస్తే మళ్లీ మన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గార్హైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టిన వెంటనే వారు ఆ ప్రాజెక్టు దగ్గర సుమారు 36 గంటల పాటు ఉండి, రాత్రివేళల్లోకూడా ఆ ప్రాజెక్టు వద్దే ఉండి ఆ ప్రాజెక్టు నిర్మాణ తాలూకు ఎవరైతే నిర్వాసితులున్నారో వారికి పరిహారం క్రింద డబ్బులిచ్చి, వాళ్లల్లో ఎక్కడ కూడా displeasure లేకుండా వారికి నచ్చచెప్పి తద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది.

అధ్యక్షా, ఆరోజున ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మాకు తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనేది ఒక కలగా ఉంటే, ఆ కలను సార్ధకం చేసిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి గార్హైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారేనని మీకు నేను తెలియజేసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

అలాంటి తోటపల్లి ప్రాజెక్టుకు స్వాతంత్ర్య సమరయోదుడైన శ్రీ గౌతు లచ్చన్న గారి పేరు పెట్టి ఉత్తరాంధ్ర జిల్లాల్లోని వారందరి హృదయాల్లో చిరస్థాయిగా మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి గారైనా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

World Water Day అయినటువంటి ఈరోజున, ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈరోజున, ప్రతిపక్షపార్టీ అయినటువంటి, వై.ఎస్.ఆర్.సి.పి. పార్టీకి సంబంధించిన నాయకుడు మరియు సభ్యులు సభలో ప్రవర్తించిన తీరు చాలా దారుణంగా ఉంది. ఈరోజున ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నీటి వనరుల అభివృద్ధి శాఖ చేపడుతున్న చర్యలన్నింటి పైనా మనం చర్చించాల్సి ఉండగా ప్రతిపక్షపార్టీ నాయకుడికి కనీసం ఇంకిత జ్ఞానం కూడా లేకుండా వారి సభ్యుల ద్వారా నిర్ధిష్టమైన సూచనలు, సలహాలిచ్చి సభలో సజావుగా ఆ అంశానికి సంబంధించిన చర్చను చేపట్టి ప్రభుత్వానికి సహకరించాల్సి ఉండగా, ఆయన అవేమి పట్టించుకోకుండా మొట్ట మొదటి నుంచి కూడా తనదైన సహజ శైలిలో వారి పార్టీ సభ్యులను గౌరవ సభాపతి పోడియం దగ్గరకు పంపించడం తద్వారా ప్రశ్నోత్తరాల సమయం కూడా సజావుగా జరగకుండా చూడటం పరిపాటిగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో పయనించాలంటే, అందుకు తగ్గట్టుగానే మనం ఎన్నో ప్రణాళికలను రచించుకోవాలి. ఈ రోజున మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి గారు రోజుకు 18 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ, ఈ రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని సత్వరమే పూర్తిచేసి, రైతులకు అండగా ఉండి, రైతు కుటుంబాలను బాగుచేద్దామనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంటే వాటినన్నింటిని ప్రక్కన బెట్టి "నేనే మాట్లాడాలి, నేను చెప్పేదే హౌస్‌లో వినాలి" అని చెప్పి చాలా తప్పుడుగా, మూర్ఖంగా గౌరవ ప్రతిపక్షనాయకుడు ప్రవర్తిస్తున్నారు. మీద్వారా మేం ఒక్కటే కోరుకుంటున్నాం. ఇలాంటి ప్రతిపక్షపార్టీ సభలో ఉన్నప్పుడు మీరు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. కానీ, ఇక్కడ మేం చేసిన తప్పేమో గానీ, మేం కూడా ఈ హౌస్‌కు రావడమనేది నిజంగానే చాలా బాధేస్తుందనే విషయాన్ని మీకు తెలియజేసుకుంటున్నాను. ఏది ఏమైనా సరే, ఈరోజున సభలో ప్రతిపక్షపార్టీ సభ్యుల వల్ల జరిగిన చర్యలేవైతే ఉన్నాయో అవి మాత్రం చాలా బాధను మాకు కల్గిస్తున్నాయనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ World Water Day సందర్భంగా ప్రభుత్వం తరఫున మనం కూడా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరముంది. ఎందుకంటే, నేను మొన్నటి ఖరీఫ్ సీజన్‌లో నా నియోజకవర్గమైన గజపతి నగరంలో ప్రజలతో ఒక అవగాహన సదస్సును నిర్వహించాను. Water conservation during paddy season కు సంబంధించిన అవగాహన సదస్సును ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించగా మంచి ఫలితాలొచ్చాయి. తద్వారా ఆయకట్టు కూడా పెరిగింది. అలాగే ప్రొడక్షన్ కూడా పెరిగింది. ఆరోజున జరిగిన సదస్సుకు అందుబాటులో

ఉండే మొత్తం ప్యాడీ సైంటిస్ట్‌లను ఆహ్వానించి సలహాలు, సూచనలు స్వీకరించడం జరిగింది. తద్వారా మంచి ఫలితాలను సాధించగలిగాం. తద్వారా రైతాంగం సుఖంగా ఉంది. ప్రొడక్షన్ పెరిగింది. అలాగే, మిగిలిన జలాల నుంచి మరి కొన్ని ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు అందించడం జరిగింది. అట్లాంటి పనుల్లో ప్రభుత్వానికి ప్రతిపక్షపార్టీ సహకరించాల్సింది పోయి, వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులు సభలో చేస్తున్న పనులను చూస్తే బాధకల్గుతోంది. తీరా ఇక్కడ హౌస్‌లో మమ్మల్ని మాట్లాడనీయరు, బయట మీడియా పాయింట్ దగ్గర కూడా మమ్మల్ని మాట్లాడనీయకుండా, వాళ్లకు తోచిన దౌర్జన్యాలన్ని చేయడం జరుగుతోంది. కాబట్టి, మిమ్మల్ని మేం ఒకటే కోరుతున్నాం. దయచేసి, సభా సమయాన్ని వృథా కానివ్వకుండా విజ్ఞులైన మీరు చూస్తారని, ఇలాంటి సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటే వాళ్లను కట్టడి చేయగల్గుతారో ఒకసారి ఆలోచించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్:** విష్ణుకుమార్ రాజు గారు........

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్):** అధ్యక్షా, (తన చేతిలోని హియర్‌ఫోన్‌ను సభా స్థానం వైపు చూపిస్తూ) ఇట్లా నిశబ్ధ వాతావరణంలో సభ జరిగితే, ఈ హియర్ ఫోన్స్ అవసరం కూడా ఉండదు. ఎందుకంటే, సభ చాలా ప్రశాంతంగా ఉంది. ప్రతిపక్షం లేనప్పుడు సభ సజావుగా జరుగుతుంది.

అధ్యక్షా, ప్రపంచ జల దినోత్సవమైన ఈరోజు కూడా నీటి వినియోగంపైన సభలో జరిగే చర్చలో ప్రతిపక్షపార్టీ సభ్యులు పాలుపంచుకోకపోవడమనేది దురదృష్టకరం. జలం ప్రతి ఒక్కరికి కూడా అవసరం. జలం లేకుంటే అసలు ఈ మానవాళి అనేది ఈ భూప్రపంచంలోనే ఉండదు. అటువంటి మంచి సబ్జెక్ట్ మీద గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం తరఫున సభలో స్టేట్‌మెంట్ ఇస్తున్నప్పుడు దాన్ని కూడా కల్మషం చేసి, కలుషితం చేసే ఉద్దేశంతో ప్రతిపక్షపార్టీ చేస్తోన్న ప్రయత్నం చాలా దారుణం. ఇటువంటి పరిస్థితి సభలో ఏర్పడినప్పుడు తప్పనిసరిగా మీరు కూడా దయవుంచి వారిని అవసరమైతే సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడకూడదు.

(ఆ సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

ఐదు కోట్ల రాష్ట్ర ప్రజానీకానికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన రాష్ట్రానికి ఒక నాయకుడు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసి, అభివృద్ధిబాటలో రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి గానూ ప్రజలు ఎన్నుకున్న నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. అటువంటి సభా నాయకుడు సభలో చాలా ప్రాధాన్యతను సంతరించుకున్న అంశంపైన ప్రసంగిస్తున్నప్పుడు కూడా గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు సభలో కలుషితంతో కూడిన, కల్మషంతో కూడిన ప్రవర్తనతో వ్యవహారించేటప్పుడు

దాన్ని మీరు స్పేర్ చేస్తూ చర్యలు తీసుకోకుండా ఉండకూడదు. కొంత మంది ప్రతిపక్షపార్టీ సభ్యులకు మైక్‌ల అవసరం కూడా లేదు. కొంత మంది ప్రతిపక్షపార్టీ సభ్యులు సభలో వాయిస్ పెంచి పెద్దగా సౌండ్ పెంచి మాట్లాడుతూ సభకు అంతరాయం కల్గిస్తున్నారు. అటువంటి సభ్యులను కంట్రోల్ చేయకపోతే సమంజసంగా ఉండదు. నేను ఒక విషయాన్ని నిశితంగా అబ్జర్వ్ చేశాను. ఎప్పుడైతే World Water Day సందర్భంగా సభలో సభ్యులు ప్రతిజ్ఞ చేసేందుకు పూనుకున్నారో, అప్పుడు ప్రతిపక్షపార్టీ సభ్యులు గొడవ సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నారు. కారణమేమిటంటే, "మన రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్ర నిర్మాణం కోసం పాటుపడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" (ఆ సమయంలో తన చేతిలో ఉన్న ప్రతిజ్ఞ పాఠాన్ని గౌరవ సభా స్థానం వైపు చూపిస్తూ) అని దీంట్లో వ్రాసి ఉంది.

(ఆ సమయంలో గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడు మరియు గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు రాసాగారు)

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి "go back....... go back" అనే నినాదాలు వినిపించాయి)

ఆ ప్రతిజ్ఞకు సంబంధించిన ప్రతిని చూసిన గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడు మరియు వారి పార్టీ సభ్యులు సభలో ఆ ప్రతిజ్ఞను ఎక్కడ చేయాల్సివస్తుందోనని, ఒకవేళ ప్రతిజ్ఞ చేస్తే వారి ఆశయం ఎక్కడ పోతుందోననే ఉద్దేశంతో సభ నుంచి ప్రతిజ్ఞ చేసే కార్యక్రమాన్ని బహిష్కరించి బయటకు వెళ్లిపోవడమనేది చాలా దారుణం. ఇంకో విషయమేమిటంటే, ఎప్పుడైనా సరే, ప్రతిపక్షపార్టీ తరపున సభలో నిరసన తెలియజేయాలనుకుంటే సభ్యులు వారి సీట్లలో కూర్చొని తమ నిరసనను తెలియజేయవచ్చు. అంతేగానీ, మంచి అంశానికి సంబంధించిన చర్చ సభలో జరుగుతుండగా పెద్ద పెద్దగా అరుస్తూ, సౌండ్స్ చేస్తూ గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుంచి బయటకు వెళ్లడమనేది భావ్యం కాదు. తీరా ప్రతిజ్ఞకు సంబంధించిన కార్యక్రమం ముగిసిన వెంటనే గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులందరూ వారి నాయకుడితో సహా సభ లోపలికి రావడం జరిగింది. నమస్కారం అధ్యక్షా.

**1.10 pm**

**మిస్టర్ స్పీకర్ :** జి.వి. ఆంజనేయులు గారూ..

**శ్రీ జి.వి.ఆంజనేయులు :** సభలో ఈ రోజు నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు థ్యాంక్ యు.. అధ్యక్షా.. నీటి సంరక్షణా ప్రతిజ్ఞను, ఈ అసెంబ్లీలో ఒక సభ్యునిగా పాల్గొంటున్నందుకు నేను గర్వపడుతున్నాను అధ్యక్షా.. ఈ రోజు అభివృద్ధిని సాధించాలంటే నీటి లభ్యతను, వనరులను, ప్రతి నీటి బింధువును సద్వినియోగం చేసుకున్నప్పుడు అభివృద్ధి సాధించగలుగుతాం ఆ ఫలాలను పేదలకు అదించగలుగుతాము. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా నీటి కుంటల త్రవ్వకం, డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధిని

సద్వినియోగం చేసుకోవాలని చెప్పినప్పడు మాజిల్లాలో, మా నియోజకవర్గంలో మేము అమలు చేసి వాటి ఫలితాలను అనుభవించాము అధ్యక్షా.

డ్రిప్ ఇరిగేషన్ పెట్టిన దగ్గర రైతులు 35శాతం అధిక పంట దిగుబడులను సాధించారు. ఆ రైతుల కళ్లల్లో ఆనందం చూసినప్పుడు ప్రగతికి ఇదొక బాట అని, ముఖ్యమంత్రి గారి విజన్‌ను ప్రాక్టికల్‌గా చేసి చూసిన తరువాత మేము అర్థం చేసుకున్నాం. అలాగే నీరు–చెట్టు కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను పెంచడం వంటివి ఎంతో సత్ ఫలితాలను ఇస్తున్నాయి. రోజు ప్రభుత్వం ఇస్తున్నటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ఎవరి ప్రాంతాలను వారు అభివృద్ధి చేసుకుంటే అది రాష్ట్రాభివృద్ధికి పేదరిక నిర్మూలనకు ఎంతగానో ఉపయోగపడుతుంది అధ్యక్షా. ఈ రోజు ఇంత ముఖ్యమైనటువంటి టాపిక్ అసెంబ్లీలో జరుగుతుంటే, ప్రపంచ వ్యాప్తంగా నీటి యొక్క ప్రాధాన్యతను గురించి చర్చించుకుంటుంటే, దానిమీద చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నాయకులు దీనికి సహకరించకపోవడం, కనీసం అంటే మన బాధ్యతలు మరచిపోయి, ప్రతిజ్ఞచేసి మనం పది మందికి ఆదర్శం కావాలి, నీరు సద్వినియోగం కావాలి, నీరు ప్రగతికి ఉపయోగపడే విధంగా చేయాలనేటువంటి బాధ్యత ప్రతి పౌరునిమీద ఉంది. అలాంటి దానిని కూడా మర్చిపోయి.. ఒక మంచి విషయం మీద ప్రతిజ్ఞ చేయడాన్ని సంతోషించాలి అధ్యక్షా. గర్వపడాలి, అలాంటి దానిని కూడా బాయ్‌కట్ చేసి బయటకు వెళ్లడం అంటే సిగ్గు చేటుగా ఉంది అధ్యక్షా..

అలాగే అయిదు కోట్ల మంది ప్రజల యొక్క సమయాన్ని ప్రతిపక్ష పార్టీ సభ్యులు వృధా చేయడం, అలాగే స్పీకరు గారు ఉదారంగా సమయం ఇస్తామన్నా కాని దానిని ఖాతరు చేయకుండా.. సభా రూల్స్‌కి విరుద్ధంగా అడగటం.. సభా నాయకులు మాట్లాడిన తరువాత, స్టేట్‌మెంట్ చదివిన తరువాత మాట్లాడటానికి మీరు అవకాశం ఇస్తామన్నారు అధ్యక్షా.. అయినా కాని, ఒక దురుద్దేశ పూర్వకంగా సభా సమయాన్ని వృధా చేయాలనేది చాలా బాధాకరం అధ్యక్షా.. అలాగే సీనియర్ మంత్రి గారు అయిన శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు కూడా.. ఆయన గతంలో స్పీకర్‌గా పనిచేశారు, ఎంతో అనుభవం ఉన్నటువంటి వారు యనమల రామకృష్ణుడు గారు మాట్లాడుతున్నప్పుడు కూడా ప్రతిపక్ష నాయకులు, వారి సభ్యులు కూడా ఎవరు వినడం లేదు, కనీసం ఇయర్ ఫోన్స్ కూడా వారు వాడటం లేదు అధ్యక్షా.. కనీసం ఇది రికార్డుల్లోకి వెళతాయనే జ్ఞానం కూడా లేదు. వాళ్లు ఆలోచన చేయాలి, అర్థం చేసుకోవాలి. తోటి సభ్యులు ఏం మాట్లాడుతున్నారో అర్థం చేసుకొని దానినిబట్టి వాళ్లు నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. సభ్యులు మాట్లాడుతుంటే వినడం లేదు. ఇయర్ ఫోన్స్ కూడా వినియోగించడం లేదు, దానివలన సభా సమయం కూడ వృధా అవుతుంది.

సభా సమయాన్ని వృధా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని తమరిని కోరుతున్నాను. ఎంత మాట్లాడినా చెవిటి వాళ్ల ముందు శంఖం ఊదినట్లుంది. ప్రతిపక్ష సభ్యులు సభకు ఉపయోగపడే, ప్రజలకు ఉపయోగపడే

అంశాలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదు. జలయజ్ఞాన్ని అడ్డం పెట్టుకొని ధనయజ్ఞం చేసిన వాళ్లకు ఈ సభలో మాట్లాడే హక్కు కూడా లేదు. తప్పనిసరిగా ఈరోజు ఏదైతే ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞలో పాల్గొంటున్నామో మరింత బాధ్యతగా ప్రజలయెక్క ప్రగతికోసం ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతాం. మరిత బాధ్యతగా కష్టపడుతాం, ప్రతి నీటి బింధువును సద్వినియోగం చేస్తాం, రైతులు మంచి పంటలు పండించేందుకు, మంచి పంట ఫలాలను అందించేందుకు కృషి చేస్తాం. Thank you for the opportunity given to me.

**మిస్టర్ స్పీకర్ ః** అచ్చెన్నాయుడు గారూ..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఎంతమందికి ఇస్తారు సార్.. అన్నారు. )

**మిస్టర్ స్పీకర్ ః** మీరు లేరు కదా.. అందరికీ లిస్ట్ తయారు చేసుకునేటప్పుడు.. Member are given their names. Yes, Minister garu..

**శ్రీ కె.అచ్చెన్నాయుడు ః** అధ్యక్షా మన శాసన సభకు కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి అధ్యక్షా.. మీరు ఈవేళ మీ దృష్టికి వచ్చిన విషయాలపై మీరు కొంత రూలింగ్ ఇవ్వాలి, కొంత తెలియజేయాల్సిన అవసరం ఉంది అధ్యక్షా నేను మొట్టమొదటే జగన్మోహన్ రెడ్డి గారు మీరు కొత్తగా శాసనసభకు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు మీరు ఎక్కడో ట్యూషన్ తీసుకొని అసెంబ్లీ యెక్క ప్రోసీడింగ్స్‌ను తెలుసుకుంటే.. అసెంబ్లీ సమయం వృథా కాకుండా మంచి చర్చలు జరగడానికి అవకాశం ఉంటుందని మొట్టమొదటి సభలోనే హైదరాబాదులోనే చెప్పాను, అది అమలు చేయలేదు. నాకొక క్లారిటీ ఇవ్వాలి అధ్యక్షా ఈరోజు జలదినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, మనదంతా డిస్కషన్ అవుతుంది.

డిస్కషన్ అవుతున్నటువంటి సందర్భంలో ఈ జల సంరక్షణ, సబ్జెక్ట్ మీద వాళ్లకు ఇష్టం లేక... జలం లేక పోతే ఎవరమూ బ్రతకలేము. ఇటువంటి ఇంట్రస్ట్ అయినటువంటి సబ్జెక్ట్ మీద కూడా ఇష్టం లేకుండా వాక్ అవుట్ చేసి వెళ్లారు. ఏదైనా ఒక సబ్జెక్ట్‌పై వాక్ అవుట్ చేస్తే ఆ సబ్జెక్ట్‌పైచర్చ ఈ శాసనసభలో పూర్తయిన తరువాత బయట నుంచి శాసనభ లోపలికి వచ్చిన ఆనవాయితి ఈ శాసనసభకు ఉంది, ఇంత వరకు నాకు తెలిసి ఉంది. కాని వాకట్ చేసి బయటకు వెళ్లారు ఆ చర్చే కొనసాగుతుండగా ముఖ్యమంత్రి గారు స్టెట్ మెంట్ ఇచ్చిన తరువాత, మీరు అవ కాశం ఇచ్చిన సభ్యులు ఆ చర్చలో పాల్గొని చర్చిస్తున్నారు. మధ్యలో ఎందుకు వచ్చారో అర్థం కావడం లేదు. కాబట్టి దయ ఉంచి ఆ సబ్జెక్ట్ కొనసాగుతున్నప్పుడు వారు వచ్చారు దానిపై మీరు రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

రెండవ విషయం అధ్యక్షా, ఇంతకు మునుపు కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడినా, సభ్యులు మాట్లాడినా, ప్రతిపక్షం సభ్యులందరూ పోడియం దగ్గరకు వచ్చి మేమేమి మాట్లాడుతున్నామో మాకే అర్థం కాని పరిస్థితిని ప్రతిసారీ క్రియేట్ చేస్తున్నారు. నేను మాత్రం మంత్రిగా చేయకూడదు కాని.. ప్రతి పక్షనాయకుడు మాట్లాడటానికి వీలు లేదు అధ్యక్షా.. ముందు దానిలో ఒక కండిషన్ పెట్టాలి. ఆయన మాట్లాడినప్పుడు వారి సభ్యులందరూ, సభ అంతా కామ్‌గా ఉండాలి, మేము మాట్లాడినా, మా సభ్యులు మాట్లాడినా ప్రతిపక్ష సభ్యులందరూ పోడియం దగ్గరకు వెళ్లే విధానానికి కూడా స్వస్తి పలకాలి. అధ్యక్షా.. ఒక వేళ మీరు స్వస్తి పలకకుండా, కండిషన్ తీసుకోకుండా ప్రతిపక్ష నాయకునికి మైకు ఇస్తే, నేను మంత్రిగా పనిచేయడానికి నాకు అవకాశం లేదు కాని, మా సభ్యులందరినీ నేను కోరుతున్నాను, మీరు కూడా వెళ్లి ఆయనకు అబ్జెక్ట్ చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ శాసనసభ ఏ ఒక్కరి సొత్తు కాదు, అందరం కూడా ప్రజలచే ఎన్నుకోబడి ఈ శాసనసభకు వచ్చాం. అందరికీ ఒకే రూల్స్ ఉండాలి. అందరికీ ఒకే నిబంధన ఉండాలి. ప్రతిపక్ష నాయకులు మాట్లాడినప్పుడే మైకు ఇచ్చి సభ అంతా నిశ్శబ్ధంగా ఉండి, ముఖ్యమంత్రి మాట్లాడినా, మేము మాట్లాడినా బీజేపీ సభ్యులు మాట్లాడినా.. పోడియం వద్దకు.. ఏదైనా ఒక సందర్భంలో వచ్చారంటే... ప్రతిసారి ఒకసారి వచ్చారంటే దానికి అర్థం ఉంటుంది, ఆ పాత శాసన సభ హైదరాబాదులో అలాగే చేశారు ఈ కొత్త శాసనసభలో ఇలాగే చేస్తున్నారు. ఈ విధానానికి స్వస్తి పలకాలి. నేను అడిగినటువంటి విధానానికి రూలింగ్ ఇవ్వాలి, ఆ పద్ధతి ఉందా లేదా లేకపోతే మీరైనా సరే సాయంత్రం ఒక గంట అందరికీ కాకపోయినా. . అందరికీ కొంత సబ్జెక్ట్ ఉంది, చదువుకున్నారు. మీరు తప్పనిసరిగా రూలింగ్ ఇవ్వాలి. ప్రతిపక్ష నాయకుడు గారికి రూల్స్ లేవు, టైమ్స్ లేవు ఈ శాసనసభలో మీరేమనుకుంటే అది జరగాలని.. మీరేమనుకుంటే అది జరగడానికి హౌస్ అంటే మీ సొంత హౌస్ కాదు అందరి హౌస్ కాబట్టి దీనిపై మీరు స్పష్టంగా రూలింగ్ ఇవ్వాలని కోరుకుంటున్నాను అధ్యక్షా.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమ వద్ద ఉన్న పుసకాన్ని గౌరవ సభాపతి గారి వైపు, సభవైపుకు చూపించారు. )

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా మంత్రి వర్యులు మైకు ఇవ్వకూడదు అని చెప్పడం కరెక్ట్ కాదు అధ్యక్షా. ఎందుచేతంటే, వారు వచ్చింది ప్రతిజ్ఞ చేయడానికి. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ కూడా ప్రతిజ్ఞ చేయడానికి.. ప్రతిజ్ఞ చేయడానికి వారు వచ్చారేమో.. వారు ప్రతిజ్ఞ చేస్తారని నేను భావిస్తున్నాను అధ్యక్షా.

**1.20 PM.**

**శ్రీ నారా చంద్రబాబునాయుడు:** అధ్యక్ష్యా... విష్ణు కుమార్ రాజుగారూ చాలా సంతోషం. అపోజిషన్ వాళ్లు వచ్చారు కాబట్టి, మళ్లీ ఒకసారి లేచి రెండోసారి ప్రతిజ్ఞ చేద్దాం. (గౌరవ ముఖ్యమంత్రిగారు నవ్వుతూ) అందరూ లేవండి.

(ప్రతిజ్ఞ చేసేందుకు అధికార పార్టీ సభ్యులు మరియు బిజెపి సభ్యులు తమ స్థానాల్లో లేచి నిలబడ్డారు, ప్రతిపక్ష సభ్యులు మాత్రం తమ స్థానాల్లో కూర్చునే ఉన్నారు.)

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు ***అని, షేమ్ షేమ్ అని, బుద్ధి తెచ్చుకోండని, సభ్యత, సంస్కారం లేదని అని ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి అన్నారు)

ప్రతిజ్ఞ చేద్దాం.

అధ్యక్షా,

--------- అని నేను, అంటే నా పేరు చెప్పాలి అధ్యక్షా, చంద్రబాబునాయుడు అను నేను సకల జీవరాశుల మనుగడకు జలరాశులే ప్రాణాధారమని గుర్తించి, ప్రతి నీటి బిందువును నా ఆత్మబంధువుగా భావించి, నీటిని పొదుపుగా వాడతానని, భావితరాల వారికోసం జలసంరక్షణ చేస్తూ కరవు రహిత రాష్ట్ర నిర్మాణం కోసం పాటుపడతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లో ప్రతిజ్ఞ చేయకుండా కూర్చునే ఉన్నారు. )

**MR. SPEAKER :** The House stands adjourned to meet again tomorrow at 9 am.

(The House then adjourned at 1.21 pm to meet again at 9 am on Thursday, the 23rd March, 2017.)

***Expunged as ordered by the Chair

# అనుబంధం

**NOTICE DATED:17.03.2017**

## BATCH NO - I
## DEMANDS FOR GRANTS FOR THE YEAR 2017-2018.
## DEMAND NO.XI – ROADS, BUILDINGS.

1. Smt. P. Pushpa Sreevani : Sir, I beg to move:-

   To reduce the allotment of Rs.3994,92,02,000/- for Roads & Buildings by Rs.100/-

   నిధులు కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

2. Dr. A. Suresh : Sir, I beg to move:

   To reduce the allotment of Rs.3994,92,02,000/- for Roads & Buildings by Rs.100/-

   నగరాలలో సరిపడ ఫ్లై ఓవర్లు నిర్మించనందుకు నిరసనగా

3. Sri J. Venkat Reddy : Sir, I beg to move;

   To reduce the allotment of Rs.3994,92,02,000/- for Roads & Buildings by Rs.100/-

   టోల్ వసూలు అధికముగా ఉన్నందుకు నిరసనగా

4. Sri S. Raghu Rami Reddy : Sir, I beg to move;

   To reduce the allotment of Rs.3994,92,02,000/- for Roads & Buildings by Rs.100/-

   "రోడ్ల పనులలో" అవకతవకలు జరిగినందుకు నిరసనగా

5. Sri P. Ravindranadh Reddy : Sir, I beg to move;

   To reduce the allotment of Rs.3994,92,02,000/- for Roads & Buildings by Rs.100/-

   రాష్ట్రంలో సరిపడా "నాలుగు రోడ్లు" వేయనందుకు నిరసనగా

### DEMAND NO.XXXIII – MAJOR & MEDIUM IRRIGATION

6. Sri R.Pratap Kumar Reddy : Sir, I beg to move;

   To reduce the allotment of Rs.11868,67,64,000/- for Major & Medium Irrigation by Rs. 100/

   అడ్డగోలుగా "అంచనా వ్యయాలు" పెంచినందుకు నిరసనగా

7. Sri D. Ramalingeswara Rao : Sir, I beg to move;

   To reduce the allotment of Rs.11868,67,64,000/- for Major & Medium Irrigation by Rs. 100/-

   "పోలవరం కాంట్రాక్టు పనులలో అవినీతి" జరుగుతున్నందుకు నిరసనగా

8. Sri C.Jaggi Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.11868,67,64,000/- for Major & Medium Irrigation by — Rs. 100/-

[illegible] నిరసనగా

9. Dr. A. Suresh : Sir, I beg to move;

To reduce the allotment of Rs.11868,67,64,000/- for Major & Medium Irrigation by — Rs. 100/-

"వెలిగొండ ప్రాజెక్టుకు" తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా

10. Sri S. Raghurami Reddy ; Sir, I beg to move;

To reduce the allotment of Rs.11868,67,64,000/- for Major & Medium Irrigation by — Rs. 100/-

"గాలేరు నగరి" ప్రాజెక్టుకు తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా

11. Sri G. Srikanth Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.11868,67,64,000/- for Major & Medium Irrigation by — Rs. 100/-

" హంద్రీ-నీవా" ప్రాజెక్టుకు తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా

12. Sri K. Govardhan Reddy; Sir, I beg to move;

To reduce the allotment of Rs.11868,67,64,000/- for Major & Medium Irrigation by — Rs. 100/-

ప్రాజెక్ట్ పనులలో జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా

## DEMAND NO.XXXIV – MINOR IRRIGATION

13. Sri Y. Sai Prasad Reddy ; Sir, I beg to move;

To reduce the allotment of Rs.898,77,46,000/- for Minor Irrigation by — Rs. 100/-

"ప్రాజెక్ట్" లు నిర్ణీత కాలంలో పూర్తి చేయనందుకు నిరసనగా

14. Dr. D.Thippa Reddy ; Sir, I beg to move;

To reduce the allotment of Rs.898,77,46,000/- for Minor Irrigation by — Rs. 100/-

"ప్రాజెక్టులలో" అంచనా వ్యయాలు పెంచినందుకు నిరసనగా

15. Sri C. Ramachandra Reddy ; Sir, I beg to move;

To reduce the allotment of Rs.898,77,46,000/- for Minor Irrigation by — Rs. 100/-

"[illegible] బ్యారేజ్" ఆధునికీకరణలో జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా

16. [illegible]

To reduce the allotment of Rs.898,77,46,000/- for Minor Irrigation by Rs. 100/-

[illegible]

**DEMAND NO.XXXV – ENERGY, INFRASTRUCTURE AND INVESTMENTS**

17. Sri R. Siva Prasad Reddy ; [illegible]

To reduce the allotment of Rs.4318,19,03,000/- for Energy, Infrastructure and Investments by Rs. 100/-

[illegible]

18. Sri K. Sanjeevaiah ; [illegible]

To reduce the allotment of Rs.4318,19,03,000/- for Energy, Infrastructure and Investments by Rs. 100/-

[illegible]

19. Sri M. Sunil Kumar ; [illegible]

To reduce the allotment of Rs.4318,19,03,000/- for Energy, Infrastructure and Investments by Rs.100/-

[illegible]

**DEMAND NO. XXVII – AGRICULTURE**

20. Sri P. Rama Chandra Reddy ; [illegible]

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

[illegible]

21. Sri P. Rama Krishna Reddy ; [illegible]

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

"Input Subsidy" [illegible]

22. Sri J. Venkat Reddy ; [illegible]

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

[illegible]

23. Sri R. Siva Prasad Reddy ; [illegible]

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

[illegible]

24. Sri Y. Visweswara Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

నిధుల కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

25. Sri Y. Visweswara Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

గుంటూరు పల్నాటి ప్రాంతంలో పూర్తిస్థాయి "మిర్చి యార్డ్" నిర్మించనందుకు నిరసనగా

26. Sri Y. Issiah : Sir, I beg to move;

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

"రైతు రుణ" మాఫీలో మోసం చేసినందుకు నిరసనగా

27. Sri Y. Sai Prasad Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

"రైతు ఆత్మహత్యలను" నివారించడంలో విఫలమైనందుకు నిరసనగా

28. Sri Y. Bala Nagi Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

నిర్దేశించిన మేర రుణాలు మంజూరు చేయనందుకు నిరసనగా

29. Sri K. Sridhar Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైనందుకు నిరసనగా

30. Sri C. Rama Chandra Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.7216,03,74,000/- for Agriculture by Rs.100/-

రైతులకు "పంట భీమా" కల్పించనందుకు నిరసనగా

**DEMAND NO.XXVIII – ANIMAL HUSBANDRY AND FISHERIES**

31. Sri A.Rama Krishna Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.1394,47,91,000/- for Animal Husbandry and Fisheries by Rs. 100/-

నిధుల కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

Mr. Speaker :- Cut motions from 24 to 31 are moved.

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati."